www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక...
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 326 బుధవారం, ఆగస్టు 06, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400




## ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక
# వరదలు



- ధరాలి గ్రామంపై విరుచుకుపడ్డ వరద
- జలప్రవాహానికి నలుగురు మృతి
- వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు
- సిఎం పుష్కర్ సింగ్ ధామితో ప్రధాని, హోంమంత్రి ఆరా

వివరాలు 2లో

## తెలంగాణ స్థానికతపై
# సుప్రీంలో విచారణ




### రెండేళ్లు బయట ఉన్నంత మాత్రాన స్థానికేతరుడా?
### ప్రభుత్వ తీరును ప్రశ్నించిన చీఫ్ జస్టిస్ గవాయ్
### తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం

**న్యూఢిల్లీ, ఆగస్టు 05:**తెలంగాణ స్థానికత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసంది. దీనిపై తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. విద్యార్థుల పిటిషన్‌పై విచారించి.. తగిన నిబంధనలు రూపొందించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్థానికత అంటే ఏమిటి? ఎవరు దీని పరిధిలోకి వస్తారు? అందుకు ఉన్న పరిమితులపై మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. దీంతో హైకోర్టు తీర్పును విద్యార్థులు సుప్రీంలో సవాల్ చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు మిగతా2లో...

## రాజ్యసభలో సిఐఎస్ఎఫ్
# సిబ్బంది రాక

### అధికార పార్టీ తీరుపై మండిపడ్డ సభ్యులు
### గందరగోళం మధ్య తొలుత వాయిదా
### అమిత్ షా కనుసన్నల్లో నడుస్తోందన్న ఖర్గే



**న్యూఢిల్లీ, ఆగస్టు 05:** రాజ్యసభ జరుగుతున్న తీరుపై విపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆగ్ర హం వ్యక్తం చేశారు. కేవలం అమిత్ షా కనుసన్నల్లో సభను నడుపుతు న్నారని మండిపడ్డారు. మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు మిగతా2లో...



## కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

వివరాలు 2లో

## మరిన్ని సుంకాలు పెంచుతాం
**- భారత్‌కు ట్రంప్ హెచ్చరికలు**



వివరాలు 2లో

## కాళేశ్వరం కక్షసాధింపు
# కమిషన్

### కెసిఆర్‌ను ఇబ్బంది పెట్టే లక్ష్యంతో విచారణ
### అసెంబ్లీలో చర్చకు పెడితే ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం
### తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని కేంద్రమే చెప్పింది
### తెలంగాణ భవన్‌లో హరీష్ రావు ప్రజెంటేషన్
### ఇదంతా కుట్రల నివేదిక అని కొట్టి పారేసిన హరీష్ రావు



**హైదరాబాద్,ఆగస్టు5:** కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన తాజా నివేదికను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. గత 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి రాజకీయ కక్షలు సాధించేందుకే కమిషన్‌లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. డబ్బులు దంచుకోవడానికీ, ప్రతి పక్షాలపై కేసులు పెట్టడానికీ ఈ కమిషన్‌లు సాధ నంగా మారాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంగా హరీష్ రావు మిగతా2లో...

## ఇవిఎంలపై విశ్వసనీయత
# పోయింది


- బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు జరపండి
- బీహార్‌తో దీనిని ప్రారంభించండి
- కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీలో బిఆర్ఎస్ డిమాండ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 05:** భార తదేశంలో ఇకపైన జరిగే ప్రతి ఎన్నిక బ్యాలెట్ పేపర్ విధానంలోనే జరగా లని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు . బ్యాలెట్ విధానాన్ని బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ప్రవేశపె ట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కేటీఆర్ కోరారు. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు బిఆర్ ఎస్ నేతల బృందం కేటీఆర్ నేతృత్వంలో ఈసీ అధికారులతో మిగతా2లో...

## ఆరు లైన్ల రహదారిగా
# విజయవాడ హైవే

### కేంద్రమంత్రి గడ్కరిని కలిసి కోరిన మంత్రి
### తమ్ముడికి మంత్రిపదవి ఇప్పించే స్థాయి కాదన్న కోమటిరెడ్డి



**న్యూఢిల్లీ, ఆగస్టు 05:** మల్కాపూర్ నుంచి విజయ వాడ వరకు రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరించడంతో పాటు– సర్వీస్ రోడ్లను నిర్మించాలని కేంద్ర గడ్కరీని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికోరారు. కేంద్ర మంత్రి గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశ మయ్యారు. వచ్చే వారం ప్రధాన మంత్రితో సమావేశం అవనున్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారుల మంజూరీపై గడ్కరీతో సుదీర్ఘంగా చర్చించారు. మంత్రితోపాటు తెలంగాణ మిగతా2లో...

## ఆగస్టులో పెరగనున్న
# యూరియా వినియోగం

### మరో 3 లక్షల మెట్రిక్ టన్నులయూరియా అవసరం
### వెంటనే విడుదల చేయాలని కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ



**హైదరాబాద్,ఆగస్ట్5:** రాష్ట్రంలో ఆగస్టు నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందని, దానిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రానికి తగినంత యూరియా సరఫరా చేయా లని కేంద్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ నెలలో ధాన్యం, పత్తి, మక్క వంటి పంటలకు యూరియాను పైపాటు–గా వాడుతారని, ఇలాంటి పరిస్థితులలో యూరియా సరఫరాలో ఎలాంటి ఆలస్యం తలెత్తిన పంటల దిగుబడులపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశముందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయ న్నారు. అయితే, ఆగస్టు నెలలో పంటల అత్యధిక యూరియా వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతోందని అంచనా వేయడం జరిగిందని అన్నారు. గత ఏప్రిల్ 1వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు రాష్ట్రానికి 6.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 4.51 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా మిగతా2లో...

## బిఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం
# పెద్ద ఉదాహరణ

### అన్ని విషయాలు అసెంబ్లీలో పెట్టి చర్చిస్తాం
### బుకాయింపు రాజకీయాలు చేస్తే ప్రజలు ఊరుకోరు
### మంత్రి పొంగులేటి ఘాటు హెచ్చరిక



**ఖమ్మం,ఆగస్టు 5:** కాళేశ్వరం ప్రాజెక్టుకు గత కేబినెట్ అనుమతులు ఉన్నాయ నడం అవాస్తవం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అవినీతికి ఈ ప్రాజెక్ట్ పెద్ద ఉదాహరణ అని అన్నారు. బిఆర్ఎస్ నేతలు ఇంకెంతకాలం ప్రజలను మభ్య పెడతారని అన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడు తూ.. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఏం చేశారన్నది కమిషన్ నివేదికలో స్పష్టంగా ఉందని తెలియజేశారు. బిఆర్ఎస్ నేతలు కంగారుపడొద్దని అన్ని వివరాలు అసెంబ్లీ ముందు ఉంచుతామని చెప్పారు. కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ తర్వాత నిర్ణయం తీసుకుంటామని సూచించారు. కాళేశ్వరం పేరుతో కెసిఆర్ డబ్బు దోచుకున్నారని ముందే చెప్పామని అన్నారు. పిసి ఘోష్ మిగతా2లో...

బుధవారం, ఆగస్టు 06, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వినిపించారు. రెండేళ్లు బయట ప్రాంతంలో చదువుకోవడానికి వెళితే తప్పేంటని విచారణ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. పదేళ్లు స్థానికంగా ఉండి.. రెండేళ్లు బయటకు వెళితే స్థానికత ఎలా కోల్పోతారని ప్రశ్నించారు. 2014లో నిబంధనలు తీసుకొచ్చారు.. అప్పుడు ఈ రెండు, నాలుగేళ్ల సమయం గురించి అందులో ప్రస్తావించారా అని ధర్మాసనం ప్రశ్నించింది. 2024లో తీసుకొచ్చిన నిబంధనను 2028కి వర్తింపజేస్తే సరిపోతుందని సీజేఐ ధర్మాసనం అభిప్రాయపడింది. స్థానికత నిబంధనల కారణంగా తెలంగాణ విద్యార్థుల హక్కులకు అన్యాయం జరగకూడదని వాదనల సందర్భంగా సీజేఐ అభిప్రాయం వ్యక్తం చేశారు. కోటా, దుబాయ్ లాంటి ప్రాంతాలకు చదువుకోవడానికి వెళ్లిన విద్యార్థులకు స్థానికత వర్తించదంటే ఎలా? ఒక విద్యార్థి తెలంగాణలో పుట్టి పెరిగి.. రెండేళ్లు బయట చదువుకున్నంత మాత్రాన కోటా వర్తించదంటే ఎలా? ప్రతి విద్యార్థి 371డి అధికరణం గురించి తెలుసు కోవాలన్నట్టుగా మీ వాదనలు ఉన్నాయి. నిరక్ష రాస్యులైన తల్లిదండ్రులు ఉంటే.. 8వ తరగతిలోనే రాజ్యాంగం గురించి తెలుసుకోవాలన్న విధంగా మీ వాదనలు ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పలు రాష్ట్రాల్లోస్థానిక వ్యవహారం పలు విధాలుగా ఉందని రాష్ట్రప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ అన్నారు. పలు రాష్ట్రాల్లో స్థానికత వ్యవహారం పలు విధాలుగా ఉందన్న రాష్ట్ర ప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ. అస్సాంలో 7 సంవత్సరాల నిబంధన ఉందని గుర్తు చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో పేద, మధ్యతరగతి వాళ్లకు జరుగుతున్న ఉపయోగాన్ని విస్తృత కోణం నుంచి చూడాలని, అందుకు తగిన విధంగా నిర్ణయం తీసుకోవాలని సింఘ్వీ కోరారు. వాదనల అనంతరం తీర్పు రిజర్వు చేస్తున్నట్టు సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం తెలిపింది.

# కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

**న్యూఢిల్లీ, ఆగస్టు 05:**జమ్మూకశ్మీర్ (మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూశారు. అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం మృతి చెందినట్లు- సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల ఆయన నివాసాల్లో సోదాలు జరిపి, సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖ లు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అస్వస్థతకు గురైన సత్యపాల్ మాలిక్ ఆస్పత్రిలో చేరినట్లు తెలుస్తోంది. ఆగస్టు 23, 2018 నుంచి అక్టోబర్ 30, 2019 వరకు జమ్మూకశ్మీర్ గవర్న ర్‌గా సత్యపాల్ మాలిక్ పనిచేశారు. ఆ సమయంలో ఓ పవర్ ప్రాజెక్ట్ టెండర్ల ప్రక్రియలో అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ కేసులో మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌పై సీబీఐ ఛార్జిషీటు దాఖలు చేసింది. తాజాగా ఆయన నివాసాల్లో సోదాలు జరిపిన సీబీఐ.. మరో ఐదుగురి పేర్లను ఛార్జిషీటులో పేర్కొంది. దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆయన.. ప్రస్తుతం తాను ఆసుపత్రిలో ఉన్నానని, ఎవరితో మాట్లాడే పరిస్థితిలో లేనన్నారు. అనేకమంది శ్రేయోభిలాషుల నుంచి ఫోన్లు వస్తున్నాయని, వాళ్లతో మాట్లాడలేకపోతున్నానని పేర్కొన్నారు.

# మరిన్ని సుంకాలు పెంచుతాం:భారత్‌కు ట్రంప్ హెచ్చరికలు

**వాషింగ్టన్,ఆగస్టు 5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 1వ తేదీ నుంచి ట్రంప్ విధించిన 25 శాతం సుంకాల నిర్ణయం అమలులోకి వచ్చింది. 6వ తేదీ నుంచి భారతీయ సరుకులపై ఈ సుంకాల వసూళ్లు ఆరంభం అవుతాయి. అయితే మరోసారి ట్రంప్ సుంకాల పెంపు విషయంలో మరోసారి కఠిన నిర్ణయం తీసుకున్నారు. రానున్న 24 గంటల్లో భారత్‌పై సుంకాలను గణనీయంగా పెంచుతామని ఓ అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ తెలిపారు. ఆమెరికాకు భారత్ మంచి వాణిజ్య భాగస్వామి కాదని అన్నారు. అమెరికాతో భారత్ పెద్ద ఎత్తున వ్యాపారం నిర్వహిస్తుంది.. కానీ, అమెరికా మాత్రం భారత్‌తో వ్యాపారం చేయదని స్పష్టం చేశారు.

# ఇవిఎంలపై విశ్వసనీయత పోయింది

(మొదటి పేజీ తరువాయి)

సమావేశం అయింది. దేశంలో ఎన్నికల వ్యవస్థ, నూతన సంస్కరణలు, ఎన్నికల నియమావళి వంటి అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహి స్తుంది. అందులో భాగంగానే టిఆర్ఎస్ పార్టీని సమావేశానికి ఆహ్వానించింది. కేంద్ర ఎన్నికల సంఘంతో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ బృందం పలు కీలక అంశాలను ప్రస్తావిం చింది. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్నాయని గుర్తుచేసింది.. భారత్ లో ఈవీఎంల ద్వారా జరుగుతున్న ఎన్నికల పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితుల్లో, ఈవీఎంలను పక్కనపెట్టి బ్యాలెట్ విధానాన్ని తీసుకురావాలని కోరారు. నవంబర్ లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరినట్లు- కేటీ-ఆర్ తెలిపారు. అంతేకాదు ఎన్నికలు వస్తే చాలు రాజకీయ పార్టీలు అడ్డగోలు వాగ్దానాలు చేస్తున్నాయని, వాటిని అధికారంలోకి వచ్చాక అమలు చేయకపోతే చర్యలు కూడా తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని బిఆర్ఎస్ కోరింది. మరోపక్క బీహార్ లో జరిగిన ఓట్ల జాబితా సమగ్ర సర్వేపై కూడా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించినట్టు- తెలిపారు. ముఖ్య ంగా ఓట్లు-తొలగించేటటువంటి పక్రియను బూత్ స్థాయి నుంచి అన్ని రాజకీయ పార్టీలను అఖిల పక్షంగా ఏర్పాటు- చేసి పారదర్శకంగా నిర్వహించాలన్నారు.

# ఆరు లైన్ల రహదారిగా విజయవాడ హైవే

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం గురించి ప్రయత్నాలు చేస్తున్నాం.. ప్లాన్స్ జరుగుతున్నాయన్నారు. పటౌడీ హౌస్ లో రెండు నెలల్లో పనులు మొదలు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో అనుమతుల కోసం కొంత ఆలస్యం అవుతోందన్నారు. రాజగోపాల్ రెడ్డి ఎపిసోడ్ పై మంత్రి స్పందించారు. నేను మా సోదరుడికి మంత్రి పదవి ఇప్పించే స్టేజ్ లో లేను. కేంద్ర పెద్దలు మాటిచ్చిన విషయం నాకు తెలియదు. నా చేతుల్లో ఏం లేదు. అధిష్టానం, ముఖ్యమంత్రి మంత్రి పదవుల విషయంలో నిర్ణయాలు తీసుకుంటారు. నేను ఢిల్లీకి రాలేదు. మంత్రి పదవి అడగలేదు అని స్పష్టం చేశారు. తెలుగు సినీ పరిశ్రమలో కార్మికుల 30శాతం వేతన పెంపు డిమాండ్‌తో జరుగుతున్న సమ్మె వివాదంపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రముఖ నిర్మాత దిల్ రాజుకు బాధ్యతలు అప్పగించినట్లు- ఆయన తెలిపారు. కార్మికుల డిమాండ్లపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. కార్మికులకు జీతాలు పెంచాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌లో బతకాలంటే జీతాలు పెరగాలి. ఢిల్లీ పర్యటన తర్వాత నేను కార్మికులతో నేరుగా మాట్లాడతాను. ఈ అంశాలన్నిటినీ దిల్ రాజుకు అప్పగించాము. ఆయన ప్రొడ్యూసర్ కౌన్సిల్‌తో చర్చలు జరుపుతున్నారుని వెల్లడించారు. ఆయన మరింత మాట్లాడుతూ, 'పాన్ ఇండియా సినిమా లు తీస్తున్నారు. టికెట్ ధరలు పెంచేందుకు మేము అనుమతులు ఇస్తున్నాము. కాబట్టి, కార్మికులు అడుగుతున్న డిమాండ్లపై చర్చించి, నిర్మాతలు తగిన నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.

# ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు

- ధరాలి గ్రామంపై విరుచుకుపడ్డ వరద
- జలప్రవాహానికి నలుగురు మృతి
- వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు
- సీఎం పుష్కర్ సింగ్ ధామితో ప్రధాని, హోంమంత్రి ఆరా



**డెహ్రాడూన్, ఆగస్టు 05:** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. ఇక్కడి ధరాలీ గ్రామంపై జల ప్రవాహం విరుచుకుపడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు నలుగురు మృతి చెందినట్లు సమాచారం. దాదా పు 50 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకుని ఉంటా రని, 20-25 హోటళ్లు, నివాసాలు కొట్టుకుపోయి ఉండొచ్చని స్థానికులు పేర్కొంటు-న్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. కుంభవృష్టి కారణంగా ఎగువ ప్రాంతమైన ఖీర్‌గఢ్ నుంచి మెరుపు వరదలు సంభవించి నట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఎస్‌డీఆర్ఎఫ్ రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యల కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం భారత సైన్యాన్ని అప్రమత్తం చేసింది. ఎన్డీఆర్ఎఫ్, ఐటీబీపీ బృందాలు ఘటనా స్థలానికి బయల్దేరి రంగంలోకి దిగినట్లు-సమాచారం. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల విషయంలో సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు-వెల్లడించారు. ఉత్తరకాశీ ప్రాంతంలోని ధరాలీలో కుండపోత వర్షాల వల్ల భారీ నష్టం జరిగిందనే వార్త చాలా బాధాకరమన్నారు. ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికార బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యల్లో నిమగ్నమై పనిచేస్తున్నాయని తెలిపారు. ధరాలీ గ్రామం సమీపంలోని ఖీర్‌గఢ్ నదీ పరివాహక ప్రదేశంలో భారీ వర్షం కారణంగా నీరు నిలిచింది. ఇది ఒక్కసారిగా ధరాలీ మార్కెట్ ప్రదేశంపై విరుచుకుపడింది. ఆగస్టు 10వ తేదీ వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. తాజాగా చోటు-చేసుకున్న మెరుపు వరదల్లో 20 నుంచి 25 హోటళ్లు, హోమ్‌స్టేలు కొట్టు-కుపోయాయి. అతి తక్కువ సమయంలో అత్యంత తీవ్రమైన వర్షపాతం నమోదు కావడాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారు. ముఖ్యంగా గంటలోపు 20 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో 10 సెంటీ-మీటర్లకు పైగా వర్షం కురిస్తే దానిని క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటు-ంటారు. ఇక 5 సెంటీ-మీటర్ల కంటే తక్కువ ఉంటే వాటిని మినీ క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటాం. ఇటు-వంటి వర్షాలు సాధారణంగా పర్వతాలు, కొండ ప్రదేశాల్లో కురుస్తుంటాయి. ముఖ్యంగా హిమాలయాల్లో తరచూ వీటిని చూడొచ్చు. భారీ ప్రాణ, ఆస్తి నష్టాలకు దారితీసే ఈ క్లౌడ్‌బరస్ట్‌లు గతంలోనూ చోటు చేసుకొన్నాయి.

# రాజ్యసభలో సిఐఎస్ఎఫ్ సిబ్బంది రాక

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. పార్లమెంట్ ఉభయసభల్లోనూ ప్రభుత్వ కార్య కలాపాలను నిర్వహిస్తుండడం, ప్రతిపక్షాల గొంతులను అణచివేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంతకు ముందు ఛైర్మన్ స్థానంలో ఉన్నవారు ప్రతిపక్షాలు ప్రశ్నలు అడగడం కూడా సమావేశాల్లో భాగమే అని భావించేవారన్నారు. కానీ ప్రస్తుతం సభల్లో మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వకుండా తమ ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్నారంటూ మండిపడ్డారు. హోంమంత్రి అమిత్‌షా సూచనల ప్రకారం సభలో నడుచుకుంటు న్నారని.. అసలు సభను నడిపిస్తున్నది మీరా లేక అమిత్ షా నా? అని డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్‌ను ఖర్గే ప్రశ్నించారు. ఖర్గే వ్యాఖ్యలపై హరివంశ్ నారాయణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధ్యక్షుడు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు సీఐఎస్ఎఫ్ సిబ్బందిని సభలోకి తీసుకువచ్చారని.. వారు ప్రతిపక్ష నేతలను తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించు కోకుండా నిరోధిస్తున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్ష నేతలు రాజ్యసభలో గందరగోళం సృష్టించారు. వారి వాదనను హరివంశ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు తోసిపుచ్చారు. ప్రతిపక్ష నేతలు సభను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని రిజిజు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. రాజ్యసభలో సీఐఎస్ఎఫ్ సిబ్బందిని మోహరించారని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై కేంద్రమంత్రి జేపీ నడ్డా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్షాలు ఎలా వ్యవహరించాలనే విషయాన్ని తాను చాలాసార్లు ఈ వ్యక్తులకు చెప్పినప్పటికీ వారు తమ తీరు మార్చుకోవట్లేదని మండిపడ్డారు. తాను దాదాపు 40 ఏళ్లకు పైగా ప్రతిపక్షంలో ఉన్నానని.. ప్రతిపక్ష స్థానాల్లో ఉన్న నేతలు ఎలా ప్రవర్తించాలో నేర్చుకోవాల ంటే తన దగ్గర ట్యూషన్ చెప్పించుకోవాలని విపక్ష నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎందుకంటే వారు ఆ స్థానంలో కేవలం పదేళ్లు మాత్రమే ఉన్నారని మరో 40 ఏళ్లు అక్కడే ఉండాలి కాబట్టి ఇటువంటి విషయాలు నేర్చుకోవాలని చురకలు అంటించారు

# కాళేశ్వరం కక్షసాధింపు కమిషన్

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక రిపోర్ట్, బీఆర్ఎస్ రజతోత్సవ సభ ముందు ఒక రిపోర్ట్, స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇంకో రిపోర్ట్.. ఇవన్నీ కుట్రలో భాగం. మాకు నోటీసులు రాకముందే మీడియాకు లీకులు ఇచ్చారు. 60 పేజీల రిపోర్ట్ కుట్రతో బయట పెట్టారు. అసలు 650 పేజీల రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెట్టండి, చీల్చి చెండాడుతాం అని అన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికలో కేంద్ర ప్రభుత్వాన్నే తప్పు పట్టినట్లు ఉందని హరీష్ విమర్శించారు. కమిషన్ ఒకవైపే విని ఇచ్చిన రిపోర్ట్ ఇది. ఇది ట్రాష్, బేస్‌లెస్. గతంలో ఇందిరా గాంధీ, చంద్రబాబు మీద వచ్చిన రిపోర్టులు న్యాయస్థానాల్లో నిలబడలేదు. ఇవి కూడా నిలబడవని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయని అని హరీష్ స్పష్టం చేశారు. కేసీఆర్‌ను వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారు. కానీ నిజం ఏమిటంటే, సర్ ఆర్థర్ కాటన్‌ను ఎలా పూజిస్తారో, భవిష్యత్తులో కేసీఆర్‌ను కూడా అలాగే పూజిస్తారు. సీఎం రేవంత్‌కీ ఇది తెలుసు. అందుకే మొన్న గంధమల్ల ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టాడని అన్నారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు పెట్టడమే కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు అని హరీష్ ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు మూడు సార్లు దెబ్బతిన్నా అక్కడకు ఎన్డీఏఎస్ఏ వెళ్లలేదు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని కాళేశ్వరం కమిషన్ నివేదిక బయటపెట్టారు. కేసీఆర్, హరీశ్ రావును కమిషన్ పిలవదు అని మొదట అన్నారు..ఆ తర్వాత రాత్రికి రాత్రే కమిషన్ గడువు పెంచారు. పూర్తి నివేదిక బయటపెట్టి అసెంబ్లీలో చర్చ పెడితే... చీల్చి చెండాడుతాం. నచ్చిన పేరాలు లీకులు... నచ్చని నాయకుల్ని బాధ్యులు చేసినట్లు- ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు ఇచ్చింది, నివేదిక నిజమైతే కేంద్ర ప్రభుత్వాన్ని, అధికారుల్ని తప్పుపట్టిన ట్లే. ఒక వైపే చూసి, ఒక వైపే విని, ఒక వైపే నిల్చుని ఇచ్చిన నివేదికలా కనిపిస్తోంది. నివేదిక ఒక ట్రాష్.. ఆధారాలు లేని ఆరోపణలు. ప్రాజెక్టుపై ఒక సీఎం సమీక్ష చేయడం ఆయన బాధ్యత.. రాజకీయ జోక్యం ఎలా అవుతుంది? చరిత్రలో ఇలాంటి కమిషన్లు చాలా వచ్చాయి.. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చే నివేదికలు న్యాయస్థానాలు, ప్రజా క్షేత్రంలో నిలబడవు. రైతుల ప్రయోజనాలు ఫణంగా పెట్టి కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. తుమ్మిడి హట్టిని కాంగ్రెస్ ఏ ప్రాతిపదికన చేపట్టిందని ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్లకు ఒప్పందం చేసుకొని ఉంటే రాజీనామా చేస్తానని ఉత్తమ్ కుమార్ రెడ్డికి కేసీఆర్ సవాల్ చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది? ఒక్క ఎకరాకు అయినా నీళ్లు ఇచ్చారా? రెండేళ్లలో దిల్లీకి కమిషన్లు మోశారు.. ప్రతిపక్షాలపై కేసులు, కమిషన్లు తప్ప ఏమీ చేయలేదు. వచ్చే మూడేళ్లు కూడా ఈ ప్రభుత్వం చేసేది ఇదే. కాళేశ్వరంను పడావు పెట్టి బనకచర్లకు నీరు పోవాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన. ముమ్మాటికీ తెలంగాణకు వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టు...ఈ విషయం రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. కాళేశ్వరం కూలిందని ఓ వైపు అంటారు..మరోవైపు మూసీకి గోదావరి జలాలు తీసుకొస్తామని ఎలా చెబుతారని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ఆగస్టులో పెరగనున్న యూరియా వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

మాత్రమే జరిగిందన్నారు. ఇదే సమయంలో ఏప్రిల్ ప్రారంభం నాటి నిల్వలు కూడా వాడుకొని 5.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు విక్రయించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు నెలకు రాష్ట్రానికి 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించి, అందులో 1.31 లక్షల మెట్రిక్ టన్నులు దేశీయంగా, 0.39 లక్షల మెట్రిక్ టన్నులు దిగుమతి ద్వారా ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో దిగుమతిగా రావాల్సిన యూరియాకు సంబంధించి షిప్ మెంట్ వివరాలు ఇంకా రాలేదని మంత్రి అన్నారు. అంతేకాకుండా దేశీయ సంస్థల నుండి 11,000 మెట్రిక్ టన్నులు, ఇతరత్రా 7,000 మెట్రిక్ టన్నులు ఆగస్టులో ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, వారు సరఫరా చేయలేమని తెలియజేసినట్టు- పేర్కొన్నారు. ఎప్రిల్ నుండి జులై వరకు రాష్ట్రానికి రావాల్సిన యూరియాలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు కొరత ఏర్పడిందని, ఈ విషయంలో కేంద్ర రసాయనాలు, ఎరువులు శాఖ మంత్రి జెపి నడ్డా తక్షణ చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా కోరారు. అదేవిధంగా ఈ ఆగస్టులో సరఫరా చేయలేమని చెప్పినందువల్ల ఏర్పడిన 18,000 మెట్రిక్ టన్నుల కొరతను భర్తీ చేయాలని అన్నారు. ఆగస్టు నెలలో కేటాయించిన విధంగా రాష్ట్రానికి దిగుమతి ద్వారా అందాల్సిన 39,600 మెట్రిక్ టన్నుల యూరియాను ఈ నెల 20వ తేదీకి ముందు రాష్ట్రానికి చేరే నౌకల ద్వారా ఇవ్వాలని అన్నారు.

# బిఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం పెద్ద ఉదాహరణ

(మొదటి పేజీ తరువాయి)

నివేదికలో అన్నీ వివరంగా ఉన్నాయని, దోచుకున్న డబ్బుతో మళ్లీ బిఆర్ఎస్ నేతలు జనంలోకి వస్తారని పేర్కొన్నారు. డబ్బు తీసుకుని బిఆర్ఎస్ చెంపలు చెళ్లుమనిపించాలని పొంగులేటి స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గత ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిందో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ద్వారా తెలిసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.కాళేశ్వరం కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన నేపథ్యంలో మంత్రి స్పందించారు. మంగళవారం ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో మంత్రి పర్యటించారు. పలు అభివృద్ధి పనుల కు ఆయన శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ఇందిరమ్మ ప్రభుత్వా నికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఇందిరమ్మ ప్రభు త్వంలో పేదవాడి కోసం అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలానికి ఒక ఐటీఐ కళా శాల మంజూరు చేశామని, ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునీకీకరణ చేస్తున్నా మని వెల్లడిం చారు. మండల అభివృద్ధికి రూ.75 కోట్లు కేటాయించామన్నారు. పేదవా డి ఆకలి తీర్చే ఉద్దేశంతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుం దని పేర్కొన్నారు.

# వరంగల్ పాదయాత్రను జయప్రదం చేయండి






**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 05( పీపుల్స్ న్యూస్):**తెలంగాణా ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 11న వరంగల్ లో జరుపతలపెట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని టి యూ ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ నంధగిరి రజినీకాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డు ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు మురహరి భిక్షపతి అధ్యక్షత వహించగా .రజినీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్నా ఉద్యమ కారులను పట్టించు కొక పోవడం అన్యాయమని ఆయన దుయ్యబట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు ఒడపెల్లి శ్యాం. కందకట్ల మోహన్, జయ .జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఏడుకొండలు, కోశాధికారి ధర్షనాల సంజీవ,మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి, సంధ్యరెడ్డి,గుళ్ళగట్టు సంజీవ,గాదె శ్రీనివాస్, ముంజాల భిక్షపతి, సర్ధార్ పాషా,పాతిమ,పూలమ్మ, సుగుణ, సాధం గట్టయ్య, నర్ర భద్రయ్య, కామ కృష్ణమూర్తి, బొయిని సదయ్య నరేడ్ల వేణు నూనె శ్రీనివాస్, శెట్టి శ్రీధర్,సోమిడి రవి , తదితరులు పాల్గొన్నారు.

# ములుగు పోలీస్ ఆధ్వర్యంలో ములుగు పట్టణం సపాయ్ వాడ లో కార్డన్ అండ్ సర్చ్







**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 05 ( పీపుల్స్ న్యూస్):** ములుగు ఎస్పీ శభారీష్ పి. ఐపిఎస్ ఆదేశాల మేరకు ములుగు పట్టణం లో బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాములనుండి వలస వచ్చి పనులు చేస్తున్నారు, అందులో భాగంగా కొందరు దొంగతన ములకు పాల్పడే అవకాశం ఉంది కావున ఈరోజు తెల్లవారుజామున 5:00 గంటల సమయంలో ములుగు పట్టణం లోని సపాయివాడ కాలని ని కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించి వారి యొక్క ఆధార్ కార్డు వంటి గర్తింపు కార్డులను పరిలించడం జరిగింది, వాహనాల కు సంబంధించి పత్రాల ను పరిశీలించి, ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా వారి పై గల పాత కేస్ లు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ములుగు సీఐ డి.సురేష్ ములుగు ఎస్సై సి హెచ్ వెంకటేశ్వర రావు ములుగు పోలీస్ స్టేషన్ సిబ్బంది టి జి ఎస్ పి సిబ్బంది పాల్గొంన్నారుఇట్టి కార్యక్రమము లో సిఐ మాట్లాడుతూ ఎలాంటి సంఘ వ్యతిరేక కార్యక్రమలకు పాల్పడకుండా ఎవరి పని వారు చేసుకోవాలని వారికి చెప్పడం జరిగింది.అనంతరం వారి అందరికి సైబర్ నేరాల పైన డ్రైగ్స్ పైన అవగాహన కల్పించడం జరిగింది.

# పారదర్శకంగా త్వరితగతిన రీ సర్వే నిర్వహించాలి

**రీ సర్వే కు రైతులు సహకరించాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 05 (పీపుల్స్ న్యూస్ )**సర్వే లో ఎటువంటి పొరపాటు జరగకుండా, నిష్పక్ష పాతంగా పారదర్శకంగా త్వరితగతిన రీ సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం వెంకటాపురం మండలం రెవిన్యూ గ్రామం నూగురు(జి) పైలట్ ప్రాజెక్ట్ (రీ–సర్వే) కింద భూ సరిహద్దుల సమగ్ర సర్వేపై నిర్వహిస్తున్న సర్వేను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రీ సర్వే పై జరుగుతున్న సరిహద్దులు గుర్తింపు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయార్ రాజ నరసయ్య , సర్వేయర్ వీరస్వామి కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూగురు (జి)గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద (రీ–సర్వే)కు సంబంధించి తీసుకున్నామని తెలిపారు. సర్వే ఏజెన్సీ పహానీ లో వివరాలు, పట్టదారుల వివరాలు ఎంజాయ్ మెంట్ సర్వే చేసి ఫీల్డ్ రిజిస్టర్, నక్షా రూపొందించినున్నారని తెలిపారు. సర్వే లో ఎటువంటి పొరపాటు జరగకుండా, రీ సర్వే నిర్వహించాలని నిష్పక్ష పతంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు రీ సర్వే కు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్ వెంకటాపురం తహసిల్దార్ వేణు గోపాల్, సర్వే ఏజెన్సీ, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

**రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్.**
**విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ.**









**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 05 ( పీపుల్స్ న్యూస్):**విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ సూచించారు. మంగళవారం ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల ను స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ తో కలిసి సందర్శించి, వంటశాల, ఆహారం నాణ్యత, స్టోర్ రూము, కూరగాయలు నిల్వలు, హాజరు పట్టిక, ఆహారం నాణ్యతపై విద్యార్థులు వ్రాసిన ఫీడ్ బ్యాక్, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసిమధ్యాహ్నం భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని స్పష్టం చేశారు.తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని, నాణ్యత, లేని సరుకులు వాపసు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ రోజు ఉదయం ఏం టిఫిన్ చేశారు, మంచిగా ఉందా అంటూ విద్యార్థుల ను అడిగారు. బావుందని చెప్పడంతో ఇలానే నాణ్యత పాటించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రావొద్దని సూచించారు.అనంతరం స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ తో కలిసి వై టి సి లో భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న నీటి వరదలకు అత్యవసరంగా సహాయక చర్యలు అందించుటకు సిద్ధంగా ఉన్న 25 మంది ఏన్ డి ఆర్ ఎఫ్ బృందం ఉపయోగించు పరికరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఏ పి ఓ వసంతరావు, డి డి పోచం, మండల ప్రత్యేక అధికారి రాంపతి, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు, వరదల ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు సమయాత్తం కావాలి

**రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్.**
**ములుగు జిల్లా కలెక్టర్, ఐటి డి ఏ పి ఓ తో కలసి ములుగు జిల్లా లో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులతో స్పెషల్ సీఎస్ సమీక్ష..**
**అధికారులతో కలిసి సమ్మక్క సాగర్ బ్యారేజ్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన స్పెషల్ సీఎస్.**







**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 05 ( పీపుల్స్ న్యూస్):**వర్షాకాలంలో తలెత్తే ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా సమాయాత్తం కావాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఏటూర్ నాగారం ఐ టి డి ఏ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐ టి డి ఏ పి. ఓ చిత్ర మిశ్రా, ఏ ఎస్ పి ఓ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలిసి వర్షాకాలంలో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు ప్రణాళికల్లో భాగంగా, వరద ముంపు ప్రాంతాలను గుర్తించడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండటం వంటి అంశాలపై కూలంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ మాట్లాడుతూ గతంలో వరద ముంపు సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు తీసుకోవాలని, సకాలంలో స్పందించకపోతే చిన్న సమస్య కూడా పెద్ద విపత్తుగా మారే అవకాశం ఉంటుందని అరవింద్ కుమార్ అధికారులను హెచ్చరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్, జిల్లా అగ్నిమాపక శాఖ బృందాలు భారీ వర్షాల వల్ల నష్టం జరగకుండా ముంపు నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు జిలా ఆధికారులతో వాట్సఅప్ గ్రూప్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలే నేపథ్యంలో ముఖ్యంగా తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ మాట్లాడుతూ ముందస్తుగా వరద నివారణ ప్రణాళికలను చేసుకొన్నచో సునాయసంగా వరదనుండి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవచ్చునని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో తక్షణ చర్యలకు అవసరమైన సిబ్బంది వాహనాలు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందుగానే సమర్థవంతమైన ప్రణాళికతో ఉన్నట్లు తెలిపారు. సత్వర సహాయార్థం జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్, అగ్నిమాపక శాఖ బృందాలతో సేవలు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వహణతో పాటు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టుటకు అప్రమత్తంగా ఉంచడం జరిగిందన్నారు. వర్షాకాలంలో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో తాగునీటి కలిషితం కాకుండా ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు.భారీ వర్షాలు కురిసే క్రమం లో ప్రజలను సురక్షితం గా పునరావాస కేంద్రాలకు తరలించి వారికి బెడ్ షీట్లు ఆహారం అందించేలా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శిథిల భవనాలకు నోటీసులు జారీ,వారిని తక్షణమే ఖాళీ చేయించడం జరుగుతున్నదని అన్నారు.ఈ సందర్భంగా పి ఓ చిత్ర మిశ్రా మాట్లాడుతూ ఐ టి డి ఏ కార్యాలయం లో టోల్ ఫ్రీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ, వర్షానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న సత్వరమే సహాయం అందించనున్నట్లు తెలిపారు. అంతకముందు కన్నాయి గూడెం మండలం తుపాకులగూడెం సమ్మక్క సాగర్ బ్యారేజ్ ను రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా తో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఏ పి ఓ వసంతరావు, జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారి అప్పల నాయుడు, పంచాయితి రాజ్ , అగ్నిమాపక , ఆర్ డబ్లు ఎస్, అగ్రికల్చర్, సివిల్ సప్లై, విద్యుత్, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలలకు పౌష్టికరమైన ఆహారం అందించాలి

**తుల రవి, జిల్లా సంక్షేమ అధికారి ములుగు.**
**జిల్లా సంక్షేమ అధికారి ములుగు ఆధ్వర్యంలో బాలసదనం సందర్శించడం జరిగింది.**





**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 05 ( పీపుల్స్ న్యూస్):**ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి తుల రవి మాట్లాడుతూ బాలసదనంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి రక్షణ ఆదరణ కావలసిన బాలలు ఆశ్రయం పొందుతున్నారనీ వారికి ప్రభుత్వం నుండి అందాల్సినటువంటి అన్ని సౌకర్యాలు అందించాలని అధికారులకు సూచించారు.బాలల యొక్క నెలవారి పరిశీలన పత్రాలను సూచి తప్పకుండా పరిశీలించి తయారు చేయాలన్నారు. బాల సదనంలో ఆశ్రయం పొందుతున్న బాలికలతో సౌకర్యాలు, భోజన వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు, బాలికలు పరిశుభ్రంగా ఉండాలని, మంచి వృత్తి అని అభ్యసించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ములుగు ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష, సూపర్వైజర్ కావ్య & డి. సి. పి. ఓ. జె. ఓంకార్, ఐటి కోఆర్డినేటర్ మహేష్, సూపరిండెంట్ శ్యామల, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సంధ్య హోం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సమస్యలను పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ కి వినతి





**జిన్నారం, ఆగస్టు 05, (పీపుల్స్ న్యూస్) :** రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని పలు గ్రామాల రైతులు మంగళవారం సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురి ని కలిసి వినతి పత్రం అందజేశారు. జిన్నారంలోని సర్వే నంబర్ ఒకటి, జంగంపేటలోని 376 రైతుల భూములను హెచ్ఎండీఏ అధికారులు స్వా ధీనం చేసుకున్నారని, తమకు న్యాయం చేయాలన్నారు. జిన్నారం, జంగంపేట గ్రామాల రైతులు మాట్లాడుతూ జిన్నారంలోని సర్వేనంబర్ ఒకటితో పాటు జంగంపేటలోని 376 సర్వేనంబర్లోని రైతుల భూములను హెచ్ఎండీఏ అధికారులు లే అవుట్లను చేసేం దుకు తమ భూములను స్వాధీనం చేసుకు న్నారని తెలిపారు. నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా తమకు పొజిషన్ చూపటం లేదని తెలిపారు. తమకు ఆరువందల గజాల స్థలాన్ని కేటా యించని పక్షంలో తమ భూములను తమకుఅప్పజెప్పాలని ప్రభుత్వాన్ని రైతులు డిమాండ్ చేస్తున్నారు.జి న్నారం, జంగంపేట రైతులు ఆవేదన వ్యక్తం చేశారు అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించిందని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జంగం పేట్ మాజీ సొసైటీ చైర్మన్ శంకర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, మహేష్ , నర్సారెడ్డి, రమేష్ , దుర్గయ్య , మ్యాదరి విట్టల్, పోచయ్య, సామయ్య, యాదగిరి, మల్లేష్, రాఘవేందర్ రెడ్డి, బ్రహ్మేందర్ గౌడ్, నిఖిల్ గౌడ్, మోహన్, అనిల్, మల్లారెడ్డి ,ఈశ్వరయ్య ,నర్సింలు ,నాయకులు, రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ సంకల్పం

**రాష్ట్ర ఐటి శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**











**మేడ్చల్ ప్రతినిధి, ఆగస్టు 05, (పీపుల్స్ న్యూస్ ) :** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటి శాఖ, పరిశ్రమలు, శాసనసభ వ్యవరాలల శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మేడ్చల్ నియోజకవర్గం , మేడ్చల్ మండలంలోని అత్వెల్లిలో గల జీఎన్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరిల తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డులు పంపిణీ చేయడం శుభ సూచకమని అన్నారు. తదనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కార్డులు ఇస్తున్నామని తెలిపారు. అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో రేషన్ కార్డులు పొందుతున్న లబ్ధిదారులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. గొప్ప వాళ్ళే సన్న బియ్యం తినేవారు, ప్రస్తుత పేదలు కూడా సన్న బియ్యం తీనాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రేషన్ కార్డుల పై ఒక్కొక్కరికి సుమారు 6 కేజీల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. గత పాలకులు గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులకై అనేక మంది ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు ఆ పరిస్థితులు లేవన్నారు. ఇప్పటి వరకు రేషన్ కార్డులు రాని వారు నిరుత్సాహపడవద్దని, నేరుగా మీ-సేవా కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డులు పంపిణీ రాష్ట్రంలో నిరంతర ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 40,082 వేల కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని, పాత రేషన్ కార్డులలో కొత్తగా సభ్యులను చేర్చడం, పేర్లు తొలగించడం వంటి మార్పులతో దాదాపు 82 వేల రేషన్ కార్డులను , మొత్తం 1 లక్ష 22 వేల కార్డులు పంపిణీ చేశారని, అతి త్వరలో ఇంకో 60 రేషన్ కార్డులను సిద్ధం చేసి, పంపిణీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సుమారు 2 లక్షల రేషన్ కార్డులను మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. పంపిణీ చేసిన రేషన్ కార్డుతో పాటు ఆరోగ్య శ్రీ కార్డు కూడా అమలు అవుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం ఇచ్చే సమయంలో ఎలాంటి పొరపాట్ల తావులేకుండా చూడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన 6 గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని, ఇందులో భాగంగా ఒక్కొక్కటిగా నిరంతరంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే ఇచ్చిన వాగ్దానంతో అర్హులైన అందరికీ పథకాలు అందిస్తూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ కార్యక్రమాలు చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను మెరుపరుస్తూన్నామన్నారు. అర్హులైన 3 లక్షల 75 వేల మంది లబ్ధిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఇందుకు గాను ఇప్పటి వరకు దాదాపుగా రూ. 200 కోట్ల మేరకు ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచితంగా ప్రయాణం కల్పిస్తున్నామని, తద్వారా మహిళలు రాష్ట్రంలో ఎక్కడి కైన ఉచితంగా ప్రయాణం చేయవచ్చని అన్నారు. ఉచిత బస్సు వల్ల మహిళలకు డబ్బులు ఆదాఅవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రతి జిల్లాకు రూ. 200 కోట్లు ఖర్చుచేసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ హాస్టల్స్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ మహానగరం అయినందున ఇతర రాష్ట్రాల నుండి అనేక ప్రజలు వచ్చి నివసిస్తున్నారని, అందరికి వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జనాభాకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి జలాలను హైదరాబాద్ తరలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నామని తెలిపారు. డ్రైనేజీ తో పాటు అన్ని మౌళిక వసతులు కల్పిపించుటకు కృషి చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి నీరుపేదకు ప్రతి నియోజకవర్గంలో పారదర్శకంగా 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం మహిళల ఆర్థిక స్వాలంబనకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నామని అన్నారు.రైతులకు రైతు భరోసా,రుణమాఫీ చేశామని తెలిపారు. గృహజ్యోతి పథకం, గ్యాస్ పథకం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎ క్కడ కూడా రాజీ పడకుండా అర్హులను గుర్తించి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. పేదలు సంతోషంగా ఉండాలనే రాష్ట్ర ప్రభుత్వము ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, అర్హత కలిగిన ఎవరికైనా రేషన్ కార్డు రాకపోతే తిరిగి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చేందాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి మాట్లాడుతూ నూతన ఆహార భద్రతా కార్డులు కోసం జిల్లాలో అధిక మొత్తం దరఖాస్తులు వచ్చాయని, పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని తెలిపారు. పాత రేషన్ కార్డుల్లో నూతనంగా లబ్ధిదారులను చేర్చామని అన్నారు. రేషన్ కార్డులు కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారునికి సన్న బియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా సుమారు 618 రేషన్ షాపులు ద్వారా దాదాపు 15 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ప్రతి నెల అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు, మన దగ్గర పండిచే బియ్యాన్ని విదేశాలకు సరఫరా చేయడం అభినందనియమని, దాన్యం కొనుగోలు కు ఐకెపి మహిళా సంఘాలకు అప్పగించడం ద్వారా వారికి ఆర్థికంగా లబ్ది చేకూరుతుందని అన్నారు. ప్రభుత్వం మహిళ అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందని, వాటిని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని కలెక్టర్ అన్నారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా లబ్ధిదారులకు దాదాపు కోటి రూపాయల కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గంధ్రాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహులు యాదవ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర ఆర్‌డిఓ ఉపేందర్ రెడ్డి, సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస రెడ్డి, శామీర్ పేట్ తహాశీల్దార్ యాదగిరి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రేషన్ కార్డుల లబ్దిదారులు, తదితరలు పాల్గొన్నారు.

# జీడిమెట్ల ఎస్సై ప్రేమ్ సాగర్ కు అభినందనలు









**కుత్బుల్లాపూర్, ఆగస్టు 05, (పీపుల్స్ న్యూస్ ) :** ఇటీవల జరిగిన తెలంగాణ సెకండ్ స్టేట్ పోల్ పోలీస్ డ్యూటీ మీటిలో క్రిమినల్ లాస్ లో గోల్డ్ మెడల్ లిఫ్టింగ్ ప్యాకింగ్ ఫార్వార్డింగ్ లో జీడిమెట్ల ఎస్సై ప్రేమ్ సాగర్ అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా సిల్వర్ మెడల్ ,మెడికల్ లో సిల్వర్ మెడల్ సాధించారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో సైబరాబాద్ శాంక్షన్ షిప్ గా నిలవడంలో ప్రముఖ భూమిక పోషిస్తున్నటు వంటి ఎస్ఐ ప్రేమ్ సాగర్ ని సైబరాబాద్ సిపి అవినాష్ మాంతి , బాలానగర్ జోన్ డిసిపి కే సురేష్ కుమార్, బాలానగర్ ఎసిపి నరేష్ రెడ్డి , జీడిమెట్ల ఎస్ హెచ్ఓ ,. జీడిమెట్ల సిబ్బంది అభినందించారు. ఈ సంవత్సరం పూణేలో జరిగే జాతీయ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొని ఇలాగే మెడల్ సాధించాలన్నారు. అనంతరం పోలీస్ సిబ్బంది , జీడిమెట్ల ప్రాంత ప్రముఖులు ఎస్ఐ ప్రేమ్ సాగర్ ని అభినందించారు.

# స్వాతంత్ర దినోత్సవ సంబరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి**








**మేడ్చల్, ఆగస్టు 05, (పీపుల్స్ న్యూస్ ) :** ఈ నెల 15న స్వాతంత్ర దినోత్సవ సంబరాలను శామీర్ పేట కలెక్టరేట్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో ఈ నెల 15వ తేదిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుగనున్నందున, జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తిలకించేందుకు వచ్చే వారితో పాటు ముఖ్య అతిథి, అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వచ్చే అతిధికి పోలీస్ గౌరవ వందనంతో పాటు బందోబస్తు ఏర్పాట్లను చూడాలని పోలీస్ శాఖ కి సూచించారు. పెరేడ్ మైదానంలో షామియానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని, అతిధి ప్రసంగించే చోటుతో పాటు వేదిక వద్ద రంగురంగుల పూలతో అలంకరించాలని ఉద్యానవన శాఖ అధికారులకు తెలిపారు. దీంతో పాటు ఆరోజున విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ట్రాన్స్కో అధికారులకు తెలిపారు. మైక్, సౌండ్ బాక్సులను ఏర్పాటు చేయాలని ఐ పి ఆర్ అధికారులకు వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులచే దేశభక్తిని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందచేసేందుకు అన్ని శాఖల అధికారుల వివరాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు .స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు జరగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, కలెక్టరేట్ పరిపాలన అధికారి రామ్ మోహన్ , పోలీస్ అధికారులు సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు శ్రద్ధగా చదువుకోని అనుకున్న లక్ష్యాలను సాధించాలి







**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**

**మేడ్చల్, ఆగస్టు 05, (పీపుల్స్ న్యూస్ ) :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని సింగరాయిపల్లి, తూముకుంట పర్యటించి ప్రాథమిక పాఠశాలను, అంగన్ వాడీ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ ఆహార పదార్థలు సమయానికి పెడుతున్నారా, రుచికంగా ఉన్నాయా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, పాఠశాలకు ఎంత మంది విద్యార్థులు రోజువారిగా హాజరు అవుతున్నారు, మెను ప్రకారం ఆహార పదార్థలు అందిస్తున్నార, వంట గదులు నిరంతరంగా శుభ్రంగా ఉంచాలని తెలిపారు. తరగతి రూములను కలియ తిరిగి పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న పౌష్టిక ఆహారాన్ని, గుడ్లు అందించాలని, పరిసర ప్రాంతాలలో ఎప్పటి కప్పుడు పారిశుద్ధ్యం కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు.. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఎలాంటి వత్తిడి లేకుండా చదవాలి











**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**మేడ్చల్ ప్రతినిధి, ఆగస్టు 05, (పీపుల్స్ న్యూస్ ) :** విద్యార్థులు ఎలాంటి వత్తిడి లేకుండా చదవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు , ..కుషాయిగూడ లో నిర్వహిస్తున్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ గర్ల్స్ కుత్బుల్లాపూర్ వసతి గృహాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహం లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులు పరిశీలించారు స్టోర్ రూమ్ ను వంటగదిని ఆహారాన్ని పరిశీలించారు. విద్యార్థుల స్టడీ అవర్ ను పరిశీలించారు. ఏ ఏ సబ్జెక్ట్ లు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు విద్యార్థులకు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలన్నారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. హై స్కూల్ విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని, భవిష్యత్ లక్ష్య సాధనకు దిక్సూచి అని తెలిపారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తున్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి కాంతమ్మ కాప్రా ఎమ్మార్వో సుచరిత ప్రిన్సిపల్ సునీత రాణి తదితరులు పాల్గొన్నారు

# శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు ప్రారంభం



**తిరుమల :** తిరుమలలోని శ్రీవారి ఆలయంలో మంగళవారం పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఆగస్టు 5 నుంచి 9వ తేదీ వరకు జరిగే పవిత్రోత్సవాల తొలిరోజు పవిత్రాల ప్రతిష్టను నిర్వహించారు. ఆగస్టు 6న పవిత్ర సమర్పణ, ఆగస్టు 7న పూర్ణాహుతి ఉంటు ఒదన్నారు. 5న అష్టదళ పాద పద్మారాధన సేవ, ఆగస్టు 7న తిరుప్పావడ సేవతో పాటు ఆగస్టు 5 నుంచి 7వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను రద్దు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. 20 కంపార్ట్‌మెంట్లలో భక్తులు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 20 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం అవుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 69,928 మంది భక్తులు దర్శించుకోగా 29,297 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 4.21 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# వివేకా హత్య కేసులో దర్యాప్తు ముగిసింది సీబీఐ స్పష్టం




**ఢిల్లీ:** వివేకా హత్యకేసుపై(మంగళవారం) సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సీబీఐ అధికారులు కోర్టు ముందు తమ వాదనలు వినిపించారు. ఈ కేసులో దర్యాప్తు ముగిసిందని సీబీఐ అధికారులు సుప్రీంకోర్టుకు స్పష్టం చేశారు. వివేకా హత్య కేసులో ఇంకా విచారించాల్సిందేమీ లేదని తేల్చిచెప్పారు. తమ తరఫు నుంచి దర్యాప్తు ముగిసిందని తెలిపారు సీబీఐ అధికారులు. న్యాయస్థానం దర్యాప్తుపై ఏమైనా ఆదేశాలిస్తే వాటిని అమలు చేస్తామని పేర్కొన్నారు. జస్టిస్ ఎంఎం సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు వివేకా హత్య కేసు విచారణ జరిగింది. వివేకా కుమార్తె సునీత తరఫు సీనియర్ కౌన్సిల్ వేరే కోర్టులో ఉన్నందున జూనియర్ లాయర్ విచారణ పాస్ ఓవర్ కోరారు. ఒకవేళ సుప్రీంకోర్టు ఆదేశిస్తే వివేకా హత్య కేసును తదుపరి కొనసాగిస్తామని సీబీఐ అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు సుప్రీంకోర్టు ధర్మాసనానికి సీబీఐ అధికారులు వివరించారు. వివేకాకేసుపై(మంగళవారం)మరోసారి జస్టిస్ ఎంఎం సుందరేశ్ ధర్మాసనం విచారణ చేపట్టనుంది.

# వెలంకనికి ప్రత్యేక రైలు గుంతకల్లు మీదుగా వెలంకనికి ప్రత్యేక రైలు



**గుంతకల్లు(అనంతపురం):** తమిళనాడులోని నాగపట్టణంలో వెలసిన వెలంకని ఆరోగ్యమాత ఉత్సవాలను పురస్కరించుకుని గుంతకల్లు మీదుగా ప్రత్యేక రైలును నడపనున్నట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. బాంద్రా టెర్మిన్‌స-వెలంకని ప్రత్యేక రైలు (09093) ఈ నెల 27, సెప్టెంబరు ఆరో తేదీల్లో రాత్రి 9-40 గంటలకు బాంద్రా టెర్మిన్‌సలో బయలుదేరి రెండో రోజు ఉదయం 7-40 గంటలకు వెలంకనికి చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (09094) వెలంకనిలో ఈ నెల 30, సెప్టెంబరు 9 తేదీల్లో అర్ధరాత్రి 12-30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం పదిన్నరకు బాంద్రా టెర్మిన్‌సకు చేరుకుటుందన్నారు. ఈ ప్రత్యేక రైలు బోరివాలి, వసాయ్ రోడ్, పన్వేల్, లోనావాలా, పూనా, డౌండ్, షోలాపూర్, కలబురగి, వాడి, యాద్గిర్, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం రోడ్, ఆ దోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, యర్రగుంట్ల, కడప, రాజంపేట రేణిగుంట, కాట్పాడి, వెల్లూర్ కంటోన్మెంటు, తిరువన్నమలై, విల్లుపురం, మయిలదుతురై స్టేషన్ల మీదుగా నాగపట్నం చేరుకుంటుందన్నారు.

# ఫ్రీ బస్ ఎక్కి పుట్టింటికి వెళ్లిపోండి.



**ఏలూరు జిల్లా :** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై టీడీపీ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హాస్యాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇదివరకటిలా ఇంట్లో భర్త విసుక్కున్నా, కసురుకున్నా పడాల్సిన అవసరం లేదని.. ఫ్రీ బస్సు ఎక్కేసి ఇంటికి వెళ్లిపోవాలని సూచించారు ఏలూరు జిల్లా తిరుమల మండలం తిరుమలంపాలెం గ్రామంలో కూటమి ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్పౌస్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చంద్రబాబు ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తుందని తెలిపారు. 15వ తేదీ నుంచి ఆడపిల్లలు ఇంట్లో భర్త విసుక్కున్నా.. కసురుకున్నా .. పడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఎంచక్కా ఫ్రీ బస్సు ఎక్కి పుట్టింటికి వెళ్లిపోండి అని సూచించారు. అప్పుడు భర్తలే డబ్బులు ఛార్జీలు పెట్టుకుని పరిగెత్తుకుంటూ వచ్చి మరీ ఇంటికి తీసుకెళ్తారని వ్యాఖ్యానించారు. రెండు రోజుల క్రితం మద్దిపాటి వెంకటరాజు చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో తాజాగా వైరల్‌గా మారింది.

# తొలి రాత్రికి కొన్ని నిమిషాల ముందు నవ వధువు ఆత్మహత్య

**శ్రీసత్యసాయి జిల్లా :** కాళ్ల పారాణి ఆరకముందే ఓ నవ వధువు ఆత్మహత్య చేసుకుంది. తొలిరాత్రికి ఏర్పాట్లు కొనసాగుతుండగానే.. మరో వైపు ఆమె ఉరేసుకుని ప్రాణాలు తీసుకుంది. ఈ విషాద ఘటన ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లాలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. శ్రీసత్యసాయి జిల్లాలోని సోమందేపల్లి మండల కేంద్రానికి చెందిన కృష్ణమూర్తి, వరలక్ష్మి దంపతుల కుమార్తె హర్షిత(22)కు కర్ణాటకలోని దిబ్బూరిపల్లికి చెందిన నాగేంద్రతో సోమవారం ఉదయం ఘనంగా పెళ్లి జరిగింది. ఇక సోమవారం రాత్రికే ఆ నవ దంపతులకు ఫస్ట్ నైట్ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. రాత్రి 10 గంటల సమయంలో హర్షిత తన గదిలోకి వెళ్లి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తొలిరాత్రికి సమయం సమీపిస్తుండడం.. చేయలేదు. నవ వధువు ఆత్మహత్యతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# నాపై సాక్షి మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు మంత్రి నిమ్మల ధ్వజం

**పశ్చిమగోదావరి ఆగస్టు 5:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ పాలనలోనే రెడ్ బుక్ రాజ్యాంగం నడిచిందని విమర్శించారు. (మంగళవారం) పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. దాడులు, కక్షలు, అక్రమ కేసులు విధ్వంస పాలనే తప్ప ప్రజా సంక్షేమాన్ని జగన్ పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. టిడ్కో గృహాల ప్రారంభోత్సవ సభలో కత్తిలాంటి బటన్ స్టిక్‌లు పట్టుకుని తమను స్టేజిపై నుంచి గెంటివేసినప్పుడు ఈ సాక్షి దినపత్రిక ఏమైందని ప్రశ్నించారు. తమపై దాడులు చేసి తమపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టిన వారిపై తాము రక్షణ కోసం పోలీసులను ఆశ్రయించడం తప్పా అని నిలదీశారు. తాము మంజూరు చేసి నిర్మించిన టిడ్కో సముదాయంలో ఒక్కొక్క



ఇంటిపై రూ. 3.65 లక్షలు రుణం తీసుకొని కోట్లాది రూపాయలను జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని ధ్వజమెత్తారు మంత్రి నిమ్మల రామానాయుడు. పాలకొల్లుకు చెందిన వైసీపీ నాయకులు క్రికెట్ బెట్టింగ్‌లో దొరికినా, అక్రమ సంపాదనలు వెలుగు చూసినా అరాచకాలను సాక్షి దినపత్రిక ఎందుకు ప్రచురించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తాను బాధ్యతా యుతంగా పనిచేస్తుంటే సాక్షి దినపత్రికలో కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో వివిధ శాఖల నుంచి రూ. 430 కోట్ల పనులు నియోజకవర్గంలో జరుగు తున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# ఏం డౌట్ వద్దు అక్రమార్కులు తప్పించుకోలేరు

## – ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి

**ఎమ్మిగనూరు(కర్నూలు):** అక్రమార్కులెవరూ తప్పించుకోలేరని ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడి అన్నారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎమ్మిగనూరు పట్టణంలో 2008లో మంజూరై 2009లో అప్పటి ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి హయాంలో రూ. 44కోట్లతో ప్రారంభమై నేటికి అసంపూర్తిగా ఉన్న యూజీడీ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ)లో జరిగిన అక్రమాలపై విచారణ కమిటీ వేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డిపై విచారణకు వైసీపీ నాయకులే పరోక్షంగా కోరుతున్నారన్నారు .వైసీపీకి చెందిన నాయకులు పట్టణంలో యుజీడీ పూర్తి చేశామని, ఇందులో అవినీతి అక్రమాలు జరిగా యని, ప్రజాప్రతినిధి మేల్కోవాలని, విచారణచేయాలని ఓ వీడి యోలో చెప్పారన్నారు. వారు కోరిన విధంగా త్వరలో విచారణ చేయిస్తామన్నారు. 2014లో తాను ఎమ్మెల్యేగా వచ్చిననాటికి 75శాతం పూర్తి అయిందని రూ. 44 కోట్లలో రూ. 36.60 కోట్లు ఖర్చు చేసినట్లు నిధులు మంజూరు చేశారన్నారు. నిధులు ఖర్చు



అయినా పనులు మాత్రం పూర్తికాలేదన్నారు. పనులు ఎందుకు అసంపూర్తిగా ఉన్నాయోనని పరిశీలించి కాంట్రాక్టర్‌తో మట్లాడి 2019నాటికి 95శాతం పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. ఆ తరువాత ఎమ్మెల్యేగా వచ్చిన చెన్నకేవరెడ్డి ఎమ్మిగనూరు పర్యటనకు వచ్చిన అప్పటి ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి యూజీడీ పూర్తి చేసేందుకు రూ. 26కోట్లు ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చారన్నారు. మరి పథకం పూర్తి అయివుంటే ఎందుకు నిధులు ఇవ్వాలని కోరారో వైసీపీ నాయ కులు చెప్పాల న్నారు. వాస్తవంగా రూ. 16 కోట్లు అవసరమని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయన్నారు. తన తండ్రి బీవీ మోహన్ రెడ్డి కల కర్నూలు, మంత్రాలయం రైల్వేలైన్‌కు కేంద్రం చేత డీపీఆర్ ఆమోదింపజేశానన్నారు. అలాగే ఎమ్మిగనూరు పట్ట ణానికి రూ. 200కోట్లతో బైపాస్ రోడ్డు కూడా మంజూరు చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీని కోరానన్నారు. ఇది త్వరలో వస్తుందని, ఆదోని, కోడుమూడు రహదారిని జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరానన్నారు. ఇందుకు సానుకూల ంగా స్పందించారని తెలిపారు. అవి త్వరలో మం జూరు కానున్నాయన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లయ్య, నాయకులు మాజీ సర్పంచ్ కాశీం వలి, తిమ్మారెడ్డి, రామాంజనేయులు, తిరుపతయ్య నాయుడు, ముల్లా కలీముల్లా, రంగస్వామి గౌడ్, కౌన్సిలర్ రామదాసు గౌడ్ పాల్గొన్నారు.

# నీ గురించి మా ఇంట్లో కుక్కలు కూడా మాట్లాడుకోవు గౌతు శిరీషపై మాజీ మంత్రి ఫైర్

**పలాస:** పలాస టీడీపీ ఎమ్మెల్యే గౌతు శిరీషపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత సీదిరి అప్పలరాజు మండిపడ్డారు. గత కొద్దిరోజులుగా గౌతు శిరీష ఎమ్మెల్యే స్థాయిని మరిచి దిగజారి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. కాశీబుగ్గలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. నీచ రాజకీయాలు చేస్తూ నీతులు చెబుతున్నారని మండిపడ్డారు. అభివృద్ధి గురించి మాట్లాడటం, తాత తండ్రుల గురించి చెప్పుకోవడం కాదని.. గతంలో నే మంత్రిగా చేసిన అభివృద్ధి ఏంటో.. 60 ఏండ్లలో మీ గౌతు కుటుంబం చేసిన అభివృద్ధి ఏంటో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని సీదిరి అప్పలరాజు అన్నారు. నీకు, నాకు అసలు పోలిక ఏంటి అని గౌతు శిరీషను సీదిరి అప్పలరాజు ప్రశ్నించారు. నీ గురించి మా ఇంట్లో కుక్కలు కూడా మాట్లాడుకోవని అన్నారు. నువ్వు ఎమ్మెల్యే కాబట్టి ప్రజలు మాట్లాడుతున్నారని విమర్శించారు. అది నీ స్థాయి.. నువ్వు నా గురించి



మాట్లాడతావా అని మండిపడ్డారు. గౌతు శిరీష నోటికి అడ్డూ అదుపు లేకుండా పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నే మంత్రిగా చేసిన అభివృది నోటికి వచ్చినట్లు అవినీతి ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యేగా ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీదిరి అప్పలరాజు సూచించారు. తనను మాటిమాటికీ పశువని, భాషా సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. తాను ఆ స్థాయికి దిగజారి మాట్లాడలేనని వ్యాఖ్యానించారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యవస్థలన్నీ పాడైపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పలాస నియోజకవర్గంలో అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు.

# కాకినాడ టీడీఆర్ బాండ్ల కుంభకోణం బాధ్యులపై చర్యలెక్కడ



**కాకినాడ,:** కాకినాడ కార్పొరేషన్లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జారీచేసిన రూ. 411కోట్ల విలువైన టీడీఆర్ బాండ్ల జారీ కుంభకోణంపై బాధ్యులపై భర్యలకు తీవ్ర జాప్యం జరుగుతోంది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఇప్పటికే కుంభకోణంపై విజిలెన్స్ విచారణ జరిగి ప్రభుత్వానికి నివేదిక వెళ్లింది. ఇది జరిగి నెలలు గడుస్తున్నా అక్రమార్కులపై కనీసం చర్యలు ఉండడంలేదు. నివేదికలో అప్పటి వైసీపీ కీలకనేత, ఆయనకు సహకరించిన కొందరు అధికారులు ఏ స్థాయిలో అడ్డగోలుగా వ్యవహరించారో తేలింది. బాధ్యులు టీడీఆర్ బాండ్ల జారీతో కార్పొరేషన్ ఆదాయానికి కోట్లలో గండికొట్టారని తేల్చింది. ఎన్నో స్థలాలున్నా కేవలం కొందరికి లబ్ధి చేకూర్చడం కోసమే టీడీఆర్ నాటకం ఆడారని తేలిపోయింది. ఇవన్నీ కూలంకషంగా ప్రభుత్వానికి అందిన నివేదికలో ఉన్నాయి. అయినా ఇప్పటి వరకు నివేదిక ఆధారంగా చర్యలకు ఉపక్రమించే చిన్న పురోగతి కూడా లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. వాడంతా అడ్డగోలే. గత ప్రభుత్వ హయాంలో కాకినాడ కార్పొరేషన్‌ను వైసీపీ నేతలు పూర్తిగా దోచేశారు. తాము కోట్లలో సంపాదించుకోవడానికి స్కెచ్ వేసుకుని టీడీఆర్ బాండ్లను అడ్డం పెట్టుకున్నారు. చేతిలో అధికారం ఉండటంతో అప్పటి వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి తనకు నచ్చినట్లు బాండ్ల విలువ కట్టించుకున్నారు. ఇందులో భాగంగా ఎన్నికలకు రెండేళ్ల ముందు కాకినాడ కార్పొరేషన్ అధికారులు నిబంధనలను తుంగలో తొక్కి ద్వారంపూడి ఆదేశాలతో ఏకంగా రూ. 411 కోట్లు విలువైన టీడీఆర్ బాండ్లు జారీ చేసేశారు. ముఖ్యంగా కాకినాడ సురేశ్ నగర్ పార్కు వ్యవహారంలో రూ. 100కోట్ల వరకు అడ్డగోలుగా టీడీఆర్ బాండ్లు జారీ చేసేశారు. వాస్తవానికి ఈ పార్కు పూర్తిగా ప్రభుత్వ స్థలం, దీనిలో పార్కు అభివృద్ధికి కార్పొరేషన్ నిధులు కూడా వచ్చింది. కానీ పార్కు స్థలం తనది అంటూ ఓ వ్యక్తి దొంగ డాక్యుమెంట్లు సృష్టించాడు. తన స్థలంలో పార్కు ఎలా నిర్మిస్తారంటూ అధికారులను బెదిరించాడు. ఇంతలో ద్వారంపూడి జోక్యం చేసుకున్నారు. తతంగం నడిపి భారీగా డబ్బులు కొట్టేశారు. ఇందులో భాగంగా పార్కు స్థలం తనది అని నకిలీ పత్రాలు సృష్టించిన వ్యక్తికి అండగా నిలబడ్డారు. ఈ స్థలాన్ని తిరిగి కార్పొరేషన్ పార్కు కోసం తీసుకోవడానికి నమ్మతించేలా చేసి ఆ స్థలానికి ధర కట్టించారు. ఆ మొత్తాన్ని నగదుకు బదులు టీడీఆర్ బాండ్ల రూపంలో జారీ చేశారు. అంటే ప్రభుత్వ భూమిని ప్రభుత్వమే ప్రైవేటు వ్యక్తికి డబ్బులిచ్చి కొనుగోలు చేసినట్లయింది. రెండో కుంభకోణం...రెండో కుంభకోణం కాకినాడ నగరానికి సమీపంలో దుమ్ములపేటలో చోటుచేసుకుంది. ఇక్కడ పరిశ్రమల అవసరాల కోసం ఓ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించాలని ట్రాన్స్ కో నిర్ణయించింది. దీనికి అవసరమయ్యే స్థలం చాలా తక్కువ. పైగా ఈ స్థలాన్ని ట్రాన్స్ కో స్వయంగా సమకూర్చుకోవాలి. లేదంటే పక్కనే ఉన్న పోర్టు భూములు కావాలని కలెక్టర్‌ని కోరాలి. కానీ దుమ్ములపేటలో ఓప్రైవేటు వ్యక్తికి ఉన్న భూమిణి కోట్లలో లాభం వచ్చేలా చేయడానికి అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి రంగంలోకి దిగారు. విద్యుత్ సిటీ స్టేషన్ నిర్మాణానికి సంబంధం లేని కార్పొరేషన్‌ను రంగులోకి దించారు. దీని ద్వారా ప్రభుత్వ స్థలానికి బదులు తనకు కావాల్సిన వ్యక్తి ప్రైవేటు భూమి సేకరించేలా అధికారులపై ఒత్తిడి తెచ్చాడు. దుమ్ముల పేటలో 487 ఎకరాల ప్రైవేటు భూమిని సేకరించారు. గజం రూ. 28 వేల మార్కెట్ ధర చొప్పున 1:4నిష్పత్తిలో రూ. 251కోట్ల విలువైన టీడీఆర్ బాండ్లను సదరు ప్రైవేటు వ్యక్తికి జారీ చేసేశారు. ఓ ప్రైవేటు వ్యక్తి భూమికి మేలు చేకూర్చి బారీగా సదరు నేత తెర వెనుక డబ్బులు గుంజేశారు. ఈ అడ్డగోలు అక్రమాలపై అప్పట్లో ప్రతిపక్ష టీడీపీ పోరాటం చేసింది కొండబాబు ఆధ్వర్యంలో ఆందోళనబాట పట్టింది. కానీ అప్పటి వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. విజిలెన్స్ వివేదిక వచ్చినా..గతేడాది ప్రభుత్వం మారడంతో టీడీఆర్ కుంబకోణం గుట్టు వీడుతుందని భావించారు. కానీ ఉన్నతాదికారులు కనీసం దృష్టిపెట్టలేదు. అదేసమయంలో పశ్చిమగోదావరి జిల్లాలోని తలుకుబోరూ 1100కోట్ల విలువైన టీడీఆర్ బాం డ్రను గత ప్రభుత్వ హయాంలో అధికారులు జారీ చేశారు. దీనివెనుక కుంభకోణం జరిగింద ని నిర్ధారించిన ప్రభుత్వం వీటి విలువను బా రీగా బదించాలని గతేడాది నిర్ణయించింది. డీ ని వెనుక ఎవరెవరున్నారనే విరా రణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలో కాకినాడ టీడీఆర్ బాండ్లపైనా విచారణకు జడుగులు ప న్నాయి. కార్పొరేషన్ పరిధిలో రూ. 11కోట్లు విలు వైన టీవీఆర్ బాండ్లను అధికారులు ఎలా అడ్డ గోలుగా జారీచేశారు. దీనివెనుక అప్పట్వీసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి ఎలా చక్రం తిప్పారు? అనేదానిపై గతేడాది ఇంరులో సీఎం చంద్ర బాబును కలిసి కాకినాడసిటీ టీడీపీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు వివరించారు. పక్కా ఆధారాలతో వివరాలు అందించారు. దీనిపై విచారణ చేపట్టి బాండ్ల కుంభకోణం నిగ్గుతేల్చాలని కోరారు. దీంతో సీఎం ప్రధాన కార్యదర్శి అయిన ముద్దాడ రవిచంద్రను పిలిపించి ఈ కుంభకోణం సంగతి తేల్చాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగగా టీపీఆర్ స్కాంపై విచారణ జరిపారు. వీటిని జారీ చేయడం వెనుక జరిగిన తంతంగాన్ని మొత్తం కూలంకషంగా వెలికితీశారు సురేషన్ నగర్ పార్కుస్థలం ప్రభత్వానిది అయినా ఒత్తిళ్లకు లొంగి అధికారులు ఎవరెవరు ఎలా సహకరించారనేది విశ్లేషించారు. నివేదిక ప్రభుత్వానికి వెళ్లి నెలలు గడుస్తున్నా అక్రమార్కులపై చర్యలు లేవు. అదే వైసీపీ హయాంలో కరప మండలం ఆరట్లకట్టు చెరువు పూడికతీత, మడ అడవుల పదును, ఈట్ స్ట్రీట్ వ్యవహారంలో కొందరు అధికారులపై విచారణకు ఆదేశించింది. అంతకంటే కీలకమైన టీడీఆర్ బాండ్ల దృష్టిపెట్టకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

బుధవారం, ఆగస్టు 06, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 6

# జమ్మూకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్ మాజీ గవర్నర్, రాజ్యసభ సభ్యుడు సత్యపాల్ మాలిక్ మంగళవారంనాడు కన్నుమూశారు. ఆయన వయస్సు 79 సంవత్సరాలు. సుదీర్ఘ అస్వస్థతతో ఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మధ్యాహ్నం 1.12 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. ఉత్తరప్రదేశ్‌లోని బాఘ్‌పట్‌కు చెందిన ప్రముఖ జాట్ నేత అయిన సత్యపాల్ మాలిక్ విద్యార్థి నేతగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1974లో చౌదరి చరణ్ సింగ్ 'భారతీయ క్రాంతి దళ్' నుంచి పోటీచేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత జనతాదళ్ నుంచి రాజ్యసభకు, ఆ తర్వాత లోక్‌సభ ఎంపీగా అలీగఢ్‌కు ప్రాతినిధ్యం వహించారు. కాంగ్రెస్, లోక్‌దళ్, సమాజ్‌వాదీ పార్టీలతోనూ ఆయన రాజకీయ ప్రయాణం సాగింది. బీహార్ గవర్నర్‌గా 2017లో సత్యపాల్ మాలిక్



నియమితులయ్యారు. స్వల్పకాలం ఒడిశా గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించారు. ఏడాది తర్వాత 2018లో జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా నియమితులయ్యారు. ఆయన హయాంలోనే 370 అధికరణను కేంద్రం రద్దు చేసి రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయిన పుల్వామా ఉగ్రదాడి జరిగిన సమయంలో ఆయన గవర్నర్‌గా ఉన్నారు. జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా పూర్తికాలం పనిచేసిన అనంతరం ఆయన గోవా, ఆ తర్వాత మేఘాలయ గవర్నర్‌గా సేవలందించారు

# బీజేపీ నేతపై దాడి ఉద్రిక్తత

**పశ్చిమబెంగాల్:** పశ్చిమబెంగాల్‌లో మరో సారి ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. బీజేపీ నేత సువేందు అధికారి కాన్వాయ్‌పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. మంగళవారం) కూచ్ బిహార్‌లో కార్యకర్తలతో కలిసి ర్యాలీ వెళ్తున్న సమయంలో ఆయనపై దాడి జరిగింది.ర్యాలీ జరుగుతున్న సమ యంలో.. కొందరు దుండగులు సువేందు అధికారి కాన్వాయ్‌పై రాళ్లు విసిరారు. గత కొంత కాలంగా బీజేపీనా యకులపై జరుగు



తున్న దాడులకు సంబంధించిన నివేదికలను పోలీసులుకు అందజేయడానికి వెళ్తున్న సమయంలో ఈ దాడి జరగటం గమనార్హం.అయితే.. దాడి సమయంలో అధికార ప్రభుత్వానికి చెందిన నేతలు ఇక్కడ నిరసనలు వ్యక్తం చేస్తుండటంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.

# మణిపూర్‌లో మరో ఆరు నెలలు రాష్ట్రపతి పాలన, రాజ్యసభ ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 5 :** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించేందుకు మార్గం సుగమం అయింది. (మంగళవారం) రాజ్యసభ ఈ తీర్మానాన్ని ఆమోదిం చింది. ఈ ఉదయం, ప్రతిపక్షాల తీవ్ర నినాదాల మధ్య కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తీర్మానాన్ని ఎగువ సభ(రాజ్యసభ)లో ప్రవేశపెట్టారు. '2025 ఫిబ్రవరి 13న రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద జారీ చేసిన మణిపూర్‌కు సంబంధించి ప్రకటన అమలులో కొనసాగింపు' అనే చట్టబద్ధమైన తీర్మానాన్ని సభ ఆమోదించింది.ఇప్పటికే జూలై 30న, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు లోక్ సభ తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్ బిరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొన్ని రోజుల తర్వాత, ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. దాదాపు రెండు నెలలుగా రాష్ట్రాన్ని పీడిస్తున్న హింస, రాజకీయ అస్థిరత మధ్య సింగ్ రాజీనామా చేశారు. దీంతో



రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద అమలులోకి వచ్చే ఈ నిర్ణయం ప్రకారం.. రాష్ట్రపతి ఇప్పుడు గవర్నర్ ద్వారా మణిపూర్ రాష్ట్ర పరిపాలనా విధులను నేరుగా నియంత్రిస్తారని అర్థం.కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన భారత గెజిట్‌లో ప్రచురించబడిన ఈ ప్రకటన, మణిపూర్ శాసనసభ అధికారాలను పార్లమెంటుకు బదిలీ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని సమర్థవంతంగా నిలిపివేస్తుందని పేర్కొంది. ఈ ఉత్తర్వు ప్రకారం, గవర్నర్ అధికారాలను ఇప్పుడు రాష్ట్రపతి ఉపయోగిస్తారు. రాష్ట్ర శాసనసభ అధికారాన్ని పార్లమెంటు స్వీకరిస్తుంది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయలేనప్పుడు సాధారణంగా రాష్ట్రపతి పాలన విధిస్తారు.రాష్ట్రపతి పాలన విధించడం పార్లమెంటరీ ఆమోదానికి లోబడి ఆరు నెలల వరకు ఉంటుంది. ఈ కాలంలో, కేంద్ర ప్రభుత్వం పాలనను పర్యవేక్షిస్తుంది. కొత్త అసెంబ్లీని ఎన్నుకోవడానికి కొత్తగా ఎన్నికలు జరగవచ్చు. మణిపూర్‌లో జరిగిన అశాంతిలో ప్రధానంగా మెజారిటీ మెయిటీ కమ్యూనిటీ, మైనారిటీ కుకి-జోమి తెగల మధ్య ఘర్షణలు జరిగాయి. ఆర్థిక ప్రయోజనాలు, ఉద్యోగ కోటాలు ఇంకా భూమి హక్కులకు సంబంధించిన వివాదాలపై ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ హింస వందలాది మంది మరణానికి దారితీసింది. సుమారు 60,000 మంది నిరాశ్రయులయ్యారు.


# మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

**జమ్ముకశ్మీర్ :** జమ్ముకశ్మీర్ మాజీ గవర్నం, బీజేపీ సీనియర్ నాయకుడు సత్యపాల్ మాలిక్ కన్నుమూశారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన న్యూఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రి లో చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.2018 ఆగస్టు 23 నుంచి 2019 అక్టోబర్ 30 వరకు జమ్ముకశ్మీర్



గవర్నర్‌గా ఆయన పనిచేశారు. ఆయన జమ్ము కశ్మీర్ గవర్నర్‌గా ఉన్న సమయంలోనే ఆర్టికల్ 370 రద్దు జరిగింది. ఆ తర్వాత ఆయన గోవా గవర్నర్‌గా నియమితులయ్యారు. తర్వాత అక్టోబర్ 2022 వరకూ మేఘాలయ గవర్నర్‌గా పని చేశారు. సత్యపాల్ మాలిక్‌పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. కిష్టార్‌లోని కిరు జలవిద్యుత్తు ఉత్పత్తి కేంద్రం టెండర్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, ప్రాజెక్టు సివిల్ వర్క్స్ కోసం పటేల్ ఇంజినీరింగ్ సంస్థకు చెందిన ఫైల్‌ను ఆమోదించేందుకు రూ.300 కోట్లు లంచం తీసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో సత్యపాల్ మాలిక్‌పై సీబీఐ చార్జ్‌షీట్ కూడా దాఖలు చేసింది.

# ఎర్రకోటలోకి ప్రవేశించేందుకు యత్నించిన బంగ్లాదేశీయులు ఐదుగురు అరెస్ట్



**న్యూఢిల్లీ:** ఎర్రకోటలోడమ్మీ బాంబ్‌ను గుర్తించలేకపోయిన భద్రతా సిబ్బందిపై అధికారులు వేటు వేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో ఎర్రకోటలో గత శనివారం సెక్యూరిటీ డ్రిల్ నిర్వహించారు. ఇందులో భాగంగా సాధారణ వ్యక్తులు ఎర్రకోటలోకి ప్రవేశించిన స్పెషల్ సెల్ సిబ్బంది డమ్మీ బాంబును తమ వెంట తీసుకెళ్లారు. అయితే విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది ఆ బాంబును గుర్తించలేక పోయారు.దీంతో ఆ సమయంలో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు పోలీసులను అధికారులు సస్పెండ్ చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహించినందుకు వేటు వేస్తున్నట్లు చెప్పారు. వారిలో కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు ఉన్నారు. ప్రతి ఏడాది నిర్వహించే స్వాంతంత్ర్య దినోత్సవ వేడులను ఎర్రకోటలో నిర్వహించే విషయం తెలిసిందే. ప్రధాని మోదీ జాతీయ జెండాను ఎగురవేస్తారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు, వివిధ పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు, ఉన్నతాధికారులు ఈ వేడుకలకు హాజరవుతారు. ఈ నేపథ్యంలో వేడుకల సన్నద్ధతలో భాగంగా భద్రతా చర్యల్లో భాగంగా మాక్ డ్రిల్స్ నిర్వహిస్తూ ఉంటారు.ఎర్రకోటలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన ఐదుగురు బంగ్లాదేశీయులను పోలీసులు అరెస్టు చేశారు. వారందరిని అక్రమ వలసదారులుగా గుర్తించామని పోలీ సులు వెల్లడించారు. నిందితులంతా 20 నుంచి 25 ఏండ్ల వయస్సులోపువారేనని చెప్పారు. ఢిల్లీలో రోజువారీ కూలీలుగా పనిచేస్తున్నారని తెలిపారు. వారివద్ద బంగ్లాదేశ్‌కు సంబంధించిన పలు పత్రాలను స్వాదీనం చేసుకున్నామన్నారు.

# కశ్మీర్‌లో ఆపరేషన్ నాగ్ని భారీగా ఆయుధాల పట్టివేత

**శ్రీనగర్:** ఉగ్రవాద స్థావరంలో ఒక పిస్తోలు, రెండు మ్యాగ్జిన్‌లు, 12 గ్రనేడ్లు, ఇతర పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. 370వ అధికరణ రద్దయి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తూ జరిపిన ఆపరేషన్‌లో ఈ భారీ డంప్ దొరికినట్టు చెప్పారు.జమ్మూకశ్మీర్ లోని కుప్వారాలో భద్రతా దళాలు కీలకమైన కౌంటర్




టెర్రర్ ఆపరేషన్ నిర్వహించారు. 'ఆపరేషన్ నాగ్ని' పేరుతో సైన్యం, జమ్మూకశ్మీర్ పోలీసులు, బీఎస్‌ఎఫ్ సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్‌లో ఉగ్రస్థావరాన్ని గుర్తించారు. పెద్దఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. కలరూస్ ప్రాంతంలో మూడురోజులుగా ఈ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్టు చినార్ కోర్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపింది.ఉగ్రవాద స్థావరంలో ఒక పిస్తోలు, రెండు మ్యాగ్జిన్‌లు, 12 గ్రనేడ్లు, ఇతర పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. 370వ అధికరణ రద్దయి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తూ జరిపిన ఆపరేషన్‌లో ఈ భారీ డంప్ దొరికినట్టు చెప్పారు.దక్షిణ కశ్మీర్‌లో కుల్గాం జిల్లాలో ఐదురోజులుగా అఖల్ దేవసర్‌లో బలగాలు ప్రత్యేకమైన ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఈ ఆపరేషన్‌లో ఇంతవరకూ ఒక ఉగ్రవాదిని బలగాలు మట్టుబెట్టారు. ఇటీవల 'ఆపరేషన్ మహదేవ్'లో పహల్గాం ఉగ్రవాదులు ముగ్గురిని భద్రతా బలగాలు మట్టుబెట్టగా, జూలై 30న ఆపరేషన్ శివశక్తిలో ఇద్దరు చొరబాటుదారులను భద్రతా బలగాలు హతమార్చాయి.

# అధికారంలోకి వచ్చాక రైతులకు 24 గంటలూ ఉచిత విద్యుత్

## – తిరునల్వేలి సభలో ఈపీఎస్ హామీ

**చెన్నై:** రాష్ట్రంలో అన్నాడీఎంకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని తిరునల్వేలి సభలో మాజీముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల జరుగనున్న నేపథ్యంలో, రాజకీయ పార్టీలు ఎన్నికలకు సిద్ధపడుతున్నాయి. అన్నాడీఎంకే ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలుపరిచిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేలా ఎడప్పాడి పళనిస్వామి కోవై జిల్లా మేట్టుపాళయంలో గత నెల 7వ తేదీ 'మక్కలై కాప్పోం-తమిళగతై మీడ్పోం' పేరిట తొలివిడత ప్రచారం ప్రారంభించారు.అక్కడినుంచి డెల్టా జిల్లాల్లోని అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా జూలై 7వ తేదీ వరకు పర్యటించి తన తొలివిడత ప్రచారయాత్ర పూర్తి చేశారు. ఆ తర్వాత 24 నుంచి ప్రారంభించిన రెండో విడత ప్రచారయాత్రను శివగంగ జిల్లాలో పూర్తిచేశారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ ఆహ్వానం మేరకు విందులో పాల్గొన్న ఈపీఎస్ సోమవారం ఉదయం 10 గంటలకు తన పర్యటన



ప్రారంభించారు.తిరునల్వేలి జంక్షన్‌లో ఉన్న ఓ హోటల్‌లో రైతులు, వ్యాపారులు, బీడీ కార్మికులు, నేత కార్మికులు, కుల వృత్తుల సంఘాల ప్రతినిధులతో ఈపీఎస్, నయనార్ నాగేంద్రన్ సమావేశమయ్యారు. ఈ సభలో ఈపీఎస్ మాట్లాడుతూ, అన్నాడీఎంకే విజ్ఞప్తి చేయడంవల్లే ప్రధాని నరేంద్ర మోదీ బ్యాంకుల్లో రైతులు రుణాలు పొందేందుకు సిబిల్ స్కోర్ విధానాన్ని రద్దుచేశారని, రైతుల సంక్షేమం కోసమే అన్నాడీఎంకే అధికారంలో ఉన్నా, లేకున్నా.. పనిచేస్తుందన్నారు.తాము మళ్ళీ అధికారంలోకి వచ్చాక సాగు పనులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత ఉదయం 11 గంటలకు తాళయూత్తు మెయిన్ రోడ్డులో ఉన్న ఓ ఫంక్షన్ హాల్‌లో అన్నాడీఎంకే ఐటీ వింగ్‌తో సమావేశమైన ఈపీఎస్ పార్టీ తరుపున ఓటర్లకు పంపించాల్సిన అంశాలు, ప్రచారం తదితర అంశాలపై సూచనలిచ్చారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు తిరునల్వేలి టౌన్ వాగైఅడి గ్రౌండులో, 6 గంటలకు పాళయంకోట మార్కెట్ జంక్షన్‌లో రోడ్‌షోలో పాల్గొన్నారు.రాత్రి 8 గంటలకు మాంగనేరి నియోజకవర్గం కళ్లకాడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. రాత్రి తెన్‌కాశి జిల్లా కుట్రాలంలో బస చేశారు. మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు కుట్రాలం నుంచి బయలుదేరనున్న ఈపీఎస్ 5 గంటలకు తెన్‌కాశిలో, సాయంత్రం 6.30 గంటలకు అంబాసముద్రం ఫ్లవర్‌బజార్‌లో, రాత్రి 8 గంటలకు ఆలంగర్‌లోని కామరాజర్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలనుద్దేశించి ఈపీఎస్ మాట్లాడనున్నారు.

# రాష్ట్రంలో పెరుగుతున్న పరువు హత్యలు




**చెన్నై:** రాష్ట్రంలో పరువు హత్యలు పెరుగుతన్నాయని మద్రాస్ హైకోర్టు పేర్కొంది. కడలూరులో మృతిచెందిన కళాశాల విద్యార్థి జయసూర్య తండ్రి ఎం.మురుగన్ హైకోర్టు దాఖలు చేసిన పిటిషన్‌లో తన కుమారుడి మృతిపట్ల అనుమానం వ్యక్తం చేశారు. తన కుమారుడు ప్రమాదంలో మరణించినట్లు చిత్రీకరించారని, తాము దీనిని పరువు హత్యగా అనుమానిస్తున్నామని, అందువల్ల ఈ కేసు విచారణ మరో దర్యాప్తు సంస్థకు బదిలీ చేయాలని న్యాయస్థానాన్ని కోరారు.తమ కుమారుడు ఇతర వర్గానికి చెందిన విద్యార్థినిని ప్రేమించినందువల్ల ఆమె బంధువులు తరచూ మమ్మల్ని బెదిరిస్తున్నారని, తమకు పోలీసుల భద్రత కల్పించేలా ఉత్తర్వులు జారీచేయాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్ సోమవారం హైకోర్టు ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. అప్పుడు రాష్ట్రంలో పరువు హత్యలు పెరుగుతుండడంపై ఆవేదన వ్యక్తంచేసిన హైకోర్టు ధర్మాసనం ఈ పరువు హత్యలకు సంబంధించిన వాస్తవాలు వెలుగులోకి రావడం లేదని, న్యాయమూర్తి వేల్‌మురుగన్ ఆవేదన వ్యక్తంచేశారు. పిటిషనర్ కోరిక మేరకు జయసూర్య మృతి కేసు విచారణను సీబీసీఐడీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

# జల ప్రళయం కొట్టుకుపోయిన గ్రామం

**ఉత్తరాఖండ్ ఆగస్ట్ 05:** ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలతో ఉత్తరాఖండ్ రాష్ట్రం చిగురుటాకులా వణుకుతోంది. పలు ప్రాంతాల్లో భారీగా కొండ చరియలు విరిగిపడుతున్నాయి. మంగళవారం ఉత్తర కాశీ సమీపంలోని దరాలి గ్రామంలో కొండ చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో నలుగురు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. దాదాపు 50 మంది వరకు గల్లంతయినట్లు తెలుస్తుంది. దీనిపై సమాచారం అందుకోగానే జిల్లా అధికారులు, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితోపాటు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు చేపటారు.మరోవైపు గంగోత్రికి వెళ్లే మార్గం భారీ వరదల కారణంగా కొట్టుపోయింది. దీంతో ఆ ప్రాంతంతో రవాణా సంబంధాలు తెగిపోయాయి. అదీకాక పర్వత ప్రాంతాలపై కురిసిన భారీ వర్షం వరదగా మారి.. జనవాసాలను ముంచెత్తాయి. దీంతో పలు ఇళ్లు.. ఆ ప్రవాహా దాటికి కొట్టుకుని పోగా.. భారీ వృక్షాలు సైతం నెలకూలాయి. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామీ.. ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ.. తగిన సూచనలు చేస్తున్నారు.భారీ వర్షాల



కారణంగా ఉత్తర కాశీలో చోటు చేసుకున్న ఘటన తనను కలచి వేసిందని సీఎం పుష్కర్ సింగ్ తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు, ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు..యుద్ధ ప్రాతిపదిక సహాయక చర్యలు చేపట్టాయని వివరించారు. ప్రతి ఒక్కరు క్షేమంగా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తన ఎక్స్ ఖాతా వేదికగా సీఎం సింగ్ పేర్కొన్నారు. ఇక ఈ ఘటన వివరాల కోసం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తనకు ఫోన్ చేసి మాట్లాడారన్నారు.అనంతరం ఈ సంఘటన జరిగిన ప్రాంతానికి 16 మంది ఇండో - టిబెటన్ బోర్డర్ పోలీసుల బృందానికి తరలించామని చెప్పారని వివరించారు. రహదారులు కొట్టుకు పోవడం వల్ల ఛార్‌ధామ్ యాత్రలో భాగమైన గంగోత్రితో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయన్నారు. ఇంకోవైపు ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. స్కూళ్లతోపాటు కాలేజీలకు సెలవు ప్రకటించినట్లు చెప్పారు. ఇక హరిద్వార్‌లోని గంగా, కాళీ నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయన్నారుపొరుగునున్న హిమాచల్‌ప్రదేశ్‌లో..అలాగే పొరుగునున్న హిమాచల్ ప్రదేశ్‌లో సైతం భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో 310 రహదారులతోపాటు పలు జాతీయ రహదారులను మూసివేశారు. దీంతో రహదారులపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. భారీ నుంచి అతి భారీ వర్షాల నేపథ్యంలో హిమాచల్‌ప్రదేశ్‌లో భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ వర్షకాలంలో హిమాచల్ ప్రదేశ్‌లో 103 మంది మరణించారు. అలాగే 36 మంది గల్లంతయ్యారని అధికారికంగా ప్రభుత్వం గణాంకాలను వెల్లడించింది.

# కన్నడనాట అత్యాచార కాండ !

ధర్మస్థలి....ప్రజ్వల్ రేవణ్ణ ఈ రెండు పేర్లు దేశానికి ఇప్పుడు బాగా తెలిసి పోయాయి. ముఖ్యంగా కర్నాటక ప్రజల నోళ్లల్లో నిత్యం నానుతున్న పేర్లుగా చెప్పుకోవాలి. రెండూ ఒకే తరహా కేసులుగా చూడొచ్చు. ధృమ్మస్థలిలో అమ్మాయిలపై అత్యాచారం చేసి చంపేస్తున్నారని, అదృశ్యం అయిన కేసుల్లో ఇప్పటికీ ఆచూకీ దక్కలేదని గుర్తించారు. అనేకమంది అమ్మాయిల మరణాలు ఇప్పటికీ మిస్టరీగానే ఉన్నాయి. ఒకరిద్దరు మాత్రమే ఫిర్యాదు చేశారు. వాటిపై చర్యలు తీసుకోలేదు. ఈ విషయంలో నాటి బిజెపి ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా సీరియస్‌గా లేవు. అందుకే ప్రజల్లో ఉన్న సీరియస్ నెస్ ఇక్కడ కానరావడం లేదు. అందుకే దర్యాప్తు నత్తనడకన సాగిస్తున్నారు. సిట్‌ను వేసినా పెద్దగా ఉపయోగం లేదన్న చర్చ కూడా మొదలయ్యింది. ధర్మస్థలి వ్యవహారంలో పెద్ద తలకాయలు ఉన్నాయని, మాఫియా ఉందని అంటున్నారు. బాగా పలుకుబడి ఉన్న వ్యక్తుల ప్రమేయం ఉండడంతోనే అసలు నిజాలు బయటకు రావడం లేదని తెలుస్తోంది. అయితే ఈ కుంభస్థలం ఎప్పుడో బద్దలు కాక తప్పదు. మాజీ సానిటేషన్ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదుతో కొంత కదలిక వచ్చినా, పాలకుల్లో ఏ మాత్రం చిత్తశుద్ధి లోపించినా దర్యాప్తు ముందుకు సాగదు. ఇకపోతే ప్రజ్వల్ రేవణ్ణ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఓ మాజీ ప్రధాని దేవగౌడ కుమారుడిగా, ఎంపిగా సాగించినా అత్యాచారకాండ అంతాఇంతా కాదు. దీనిపై చర్చించడం కూడా అవసరం. ఇలాంటి దగుల్బాజీల పాపం పండి జైలు శిక్ష పడింది. లేకపోతే మరింతగా విర్రవీగేవారు. ఎన్‌డిఎ కూటమి పార్టీ జెడిఎస్ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక దాడి కేసులు నమోదైనప్పుడు కనీసమాత్రంగా కూడా నేతలు స్పందించలేదు. ప్రజల్వల్ తీర్పును



స్వాగతించలేదు. న్యాయస్థానం శిక్ష విధించాక కూడా మోడీ నుంచి కాని, బిజెపి నుంచికాని ఎలాంటి స్పందన లేదంటే మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారికి మద్దతిచ్చినట్లుగా భావించాలి. ప్రజ్వల్‌పై ఒక కేసులోనే శిక్ష పడింది. మరిన్ని కేసులు విచారణలో ఉన్నాయి. వాటిలోనూ బాధితులకు న్యాయం జరిగేలా, నిందితునికి శిక్ష పడేలా అన్ని వ్యవస్థలూ పని చేయాలి. రాజకీయ పలుకుబడి, డబ్బు ఉన్న ప్రజ్వల్ పైకోర్టులను ఆశ్రయించే అవకాశం లేకపోలేదు. తప్పించుకోకుండా పోలీసులు, బాధితులు అప్రమత్తంగా ఉండాలి. ఇకపోతే కేసు వివరాల్లోకి వెళితే..ప్రజ్వల్ రేవణ్ణ నిజంగానే ఓ దుర్మార్గుడు. ఎందరో మహిళల మానాలను దోచుకున్న దుండగుడు. అతనికి జీవితఖైదు విధించడం సరైనదే. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ జరాలి. ఇకపోతే రేవణ్ణ కేసులు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారం జరిపిన కేసులో అభియోగాలు రుజువు కావడంతో మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు ప్రజాప్రతినిధుల న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ప్రజ్వల్‌ను దోషిగా నిర్ధారించిన కోర్టు, యావజ్జీవంతోపాటు 11.35 లక్షల రూపాయలు జరిమానా విధించి, దానిలో 11 లక్షలు బాధితురాలికి చెల్లించాలని కోర్టు ఆదేశించింది. మహిళలను కట్టుబానిసలుగా, వారిని సెక్స్ వర్కర్లుగా చూస్తున్న ప్రస్తుత సమయంలో న్యాయస్థానం వెలువరించిన ఈ తీర్పు మహిళలకు ఆశాకిరణం. రోజురోజుకు స్త్రీలపై అఘాయిత్యాల పరంపర కొనసాగుతున్న వేళ మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపిందనే చెప్పాలి. ప్రజ్వల్‌పై మూడు లైంగిక దాడి కేసులు, ఒక లైంగిక వేధింపుల కేసు నమోదుకాగా మొదటి కేసులోనే శిక్ష పడింది. మిగతా కేసులు విచారణలో ఉన్నాయి. మైసూర్ ఆర్‌కె నగర్‌కు చెందిన ఒక మహిళ తనపై ఫాంహౌస్‌లో ప్రజ్వల్ పలుమార్లు అత్యాచారం చేశాడని ఫిర్యాదు చేయడంతో తొలికేసు నమోదైంది. గత సార్వత్రిక ఎన్నికల్లో రెండవ తడవ హసన్ నియోజకవర్గం నుంచి ప్రజ్వల్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేశారు. పోలింగ్ ముగిశాక కేసు నమోదు కావడంతో జర్మనీకి పారిపోయాడు. ప్రత్యేక దర్యాప్తు బృందం అతన్ని స్వదేశానికి రప్పించి గతేడాది మే 31న అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి రిమాండ్ ఖైదీగా ప్రజ్వల్ జైలు ఊచలు లెక్కిస్తున్నాడు. కేసు దర్యాప్తు సమయంలో సిట్ కనుగొన్న విషయాలు విస్తుగొల్పేలా ఉన్నాయి. ప్రజ్వల్ రేవణ్ణ ప్రజాప్రతినిధిగా సమస్యలపై తన దగ్గరకొచ్చే మహిళలపై లైంగికదాడికి ఒడిగట్టాడు. బెదిరించో బలవంతంగానో లోబరుచుకునో లైంగిక దాడులకు బరితెగించాడు. అత్యాచారం చేసిన ప్రతిసారీ తన ఐ-ఫోన్‌లో ఆ దృశ్యాలను తానే రికార్డు చేసుకున్నాడు. అటువంటి రెండు వేలకు పైచిలుకు వీడియోల ను దర్యాప్తు సందర్భంగా ప్రజ్వల్ ఫోన్‌లో కనుగొన్నారు. అవి మార్ఫింగ్ వీడియోలుగా, రాజకీయ కుట్రగా ప్రజ్వల్ బుకాయించి,తప్పించుకోచూశాడు. అయితే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వీడియోలను విదేశాలకు పంపి, ఫోరెన్సిక్ పరీక్షలు చేయించి నిజమైనవేనని నిర్ధారించారు. కేవలం 14 మాసాల్లోనే కేసు ఛేదించడం వెనుక దర్యాప్తు అధికారుల కృషి, కోర్టులో వాదనల సందర్భంగా ప్రాసిక్యూషన్ కనబరిచిన చాకచక్యం అభినందించాల్సిందే. ఇవన్నీ కలిసి ప్రజ్వల్‌ను బోనులో దోషిగా నిలబెట్టాయి. అన్నింటికీ మించినది న్యాయం కోసం, దోషికి శిక్ష పడాలని బాధితురాలు కనబర్చిన పట్టుదల మహిళాలోకానికి స్ఫూర్తినిస్తుంది. ప్రజ్వల్ రేవణ్ణ సాదాసీదా యువకుడు కాదు. కర్ణాటక రాజకీయాలను శాసిస్తున్న కుటుంబానికి చెందిన మాజీ ఎంపి. ఆయన తాత దేవెగౌడ మాజీ ప్రధాని, పినతండ్రి కుమార స్వామి కేంద్ర మంత్రి, తండ్రి మాజీ రాష్ట్ర మంత్రి, ప్రస్తుత ఎంఎల్ఎ హెచ్‌డి రేవణ్ణ, తల్లి భవానీ గతంలో కార్పొరేటర్, సోదరుడు సూరజ్ ఎంఎల్‌ఎ. ఇంతమంది రాజకీయ కుటుంబంలో ఉన్న ప్రజల్వల్ తనకు తిరుగులేదని భావించాడు. అత్యాచార బాధితురాలిని అపహరించిన ప్రజ్వల్ తల్లి భవానీపైనా కేసు , ప్రజ్వల్ తండ్రి హెచ్‌డి రేవణ్ణపై కూడా లైంగిక వేధింపుల ఆరోపణల కేసు నమోదయ్యాయంటే బాధితులను ప్రజ్వల్ కుటుంబం తమ రాజకీయ పలుకుబడితో ఏ స్థాయిలో భయభ్రాంతులకు గురి చేసిందో తెలుస్తుంది. అయితే పాపం పండింది. ప్రజ్వలు ఎంతగా మొత్తుకున్నా సాక్ష్యాలు బలంగా ఉన్నాయి. అత్యాచారాలు చేసి పైశాచికానందం పొంది, వాటిని సెల్ ఫోన్లలో వీడియోలు తీసి మురిసి పోయిన ప్రజ్వల్ లాంటి వారికి జీవిత ఖైదు సరిపోదు. అలాగే ధర్మస్థలిపైనా నిజాయితీగా విచారణ జరగాలి. అప్పుడే ప్రజల్లో భరోసా వస్తుంది. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధని చాటుకోవడానికి ఇదో మంచి అవకాశం. రాజ్యాంగం పుస్తకాన్నిపట్టుకు తిరుగుతున్న రాహుల్ ఈ విషయంలో తమ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ధర్మస్థలి విషయంలోనూ నిగ్గు తేలేలా చేస్తే మంచిది.

---

# ఢిల్లీలో టెస్లా రెండో అడుగు

## ముంబై తరవాత ప్రారంభానికి సిద్ధం

## 11న షోరూమ్ ప్రారంభానికి నిర్ణయం

న్యూఢిల్లీ,ఆగస్టు5: ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా అధికారికంగా భారత విపణిలోకి ఇప్పటికే అడుగుపెట్టింది. గత నెల 15న ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఇప్పుడు రెండో షోరూం ప్రారంభించేందుకు టెస్లా సిద్ధమైంది. దేశ రాజధాని ఢిల్లీలో తన సెకెండ్ షోరూంను తెరవబోతోంది. ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో గల ఏరోసిటీలో టెస్లా సెకెండ్ షోరూంను ఆగస్టు 11న ఓపెన్ చేయనుంది.ఇందుకోసం వరల్డ్‌మార్క్ కాంప్లెక్స్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ లీజుకు తీసుకున్నట్లు- తెలిసింది. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను నెలకు రూ.25 లక్షలు అద్దె చెల్లించేలా కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ డీల్ కుదుర్చుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది . రియర్‌వీల్ డ్రైవ్, లాంగ్-రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ.




59.89 లక్షలు, లాంగ్-రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే ఆన్-రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్-రేంజ్ వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది. ఈ వాహనాలు చైనాలోని టెస్లా షాంఘై గిగాఫ్యాక్టరీ నుంచి దిగుమతయ్యాయి. ఈ వై మోడల్ వేరియంట్ ధరలు అమెరికాలో 44,990 డాలర్లు (భారత కరెన్సీలో రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్ (రూ.31.57 లక్షలు), జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09 లక్షలు)గా ఉన్నాయి. వీటితో పోలిస్తే భారత్‌లోనే ఈ వై మోడల్ ధరలు అధికం కావడం గమనార్హం. దిగుమతి సుంకం, లాజిస్టిక్స్ ఖర్చులే ధర పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది. అయితే టెస్లాపై మోజుతో ఇండియాలో మార్కెట్ పెరుగుతందని భావిస్తున్నారు.

---

# అద్వానీ రికార్డు బ్రేక్

## • అత్యధిక కాలం హోంమంత్రిగా అమిత్ షా



**న్యూఢిల్లీ,ఆగస్టు5:** ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించినట్లుగానే హోంమంత్రి అమిత్ షా కూడా అత్యధిక కాలం హోంమంత్రిగా రికార్డు సృష్టించారు. ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా ఇందిరాగాంధీ పేరుతో ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. మోదీ తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఓ సరికొత్త రికార్డు నెలకొల్పారు. దేశ చరిత్రలో ఎవరూ అందుకోలేని అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం కేంద్ర హోంశాఖమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా అమిత్ షా రికార్డు సృష్టించారు. ఇప్పటి వరకూ బీజేపీ అగ్ర నేత ఎల్‌కే అద్వానీ పేరుతో ఉన్న రికార్డును షా బద్దలు కొట్టారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక అమిత్‌షా 2019లో కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేశారు. ఆ తర్వాత జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చింది. దీంతో షా వరుసగా రెండోసారి కూడా హోంశాఖ బాధ్యతలనే స్వీకరించారు. దీంతో షా హోంశాఖ బాధ్యతలు స్వీకరించి నేటికి ఆరు సంవత్సరాల 64 రోజులు పూర్తైంది. దాదాపు 2,194 రోజులు అమిత్ షా హోం మంత్రిగా పనిచేశారు. ఫలితంగా బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ రికార్డును షా బద్దలుకొట్టారు. 1998-1999, 1999-2004 వరకూ ఎల్‌కే అద్వానీకేంద్ర హోం మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. దాదాపు 2,193 రోజులు అద్వానీ ఈ పదవిలో కొనసాగారు. ఇప్పుడు ఆ రికార్డును అమిత్ షా అధిగమించారు. ఇక కేంద్ర హోం శాఖ బాధ్యతలు చేపట్టిన అమిత్ షా తన హయాంలో ఆర్టికల్ 370 రద్దు సహా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా దేశంలో నక్సలిజంపై ఉక్కుపాదం మోపుతు న్నారు. మొత్తంగా అమిత్‌షా అత్యధికకాలం హోంమంత్రిగాపనిచేసిన వ్యక్తిగారికార్డు నెలకొల్పాలరు.

---

# గువ్వలా ఎగిరిపోతున్న బాలరాజు

## కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తున్నట్లు చర్చ

**మహబూబ్‌నగర్,ఆగస్టు5:** ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజీనామా చేయడం వెనక ఏమై ఉంటుందా అని అంతా చర్చిస్తున్నారు. ఇప్పుడే బిఆర్‌ఎస్‌కు రాజీనామా చేయడంలో ఆంతర్యమేమిటో తెలియడం లేదు. అయితే ఆయన అధికార కాంగ్రెస్‌లోకి వెళతారన్న ప్రచారం కూడా ఉంది. ఇకపోతే బీఆర్‌ఎస్ పార్టీపై అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు షాకింగ్ కామెంట్స్ చేశారు. భవిష్యత్తులో బీజేపీతో బీఆర్‌ఎస్ పొత్తు ఉంటుందని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత చెప్పినట్లుగానే పరిణామాలు ఉంటున్నాయని అన్నారు. బీఆర్‌ఎస్‌లో పరిణామాలు చూస్తుంటే పొత్తు పెట్టు-కున్నా ఆశ్చర్యం లేదని ఆక్షేపించారు. బీఆర్‌ఎస్, బీజేపీ వ్యవహారంపై ఎమ్మెల్సీ కవిత లాంటి నేతలు కూడా చెప్పారని గుర్తుచేశారు. బీఆర్‌ఎస్‌లో తనకు భవిష్యత్తు లేదనే అసంతృప్తితోనే రాజీనామా చేశానని చెప్పుకొచ్చారు.



మంగళవారం గువ్వల బాలరాజు మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ నేతలు తనకు టచ్‌లోకి వచ్చిన మాట వాస్తవమని గువ్వల బాలరాజు స్పష్టం చేశారు. అచ్చంపేట నియోజకవర్గం ప్రజల అభిప్రాయం మేరకు ఏ పార్టీలో చేరాలో నిర్ణయం తీసుకుంటా నని తెలిపారు. బీఎల్ సంతోష్‌ను తాను ఎప్పుడూ విమర్శించలేదని చెప్పుకొచ్చారు. అప్పట్లో బీఎల్ సంతోష్ ఎవరో కూడా తనకు తెలియదని గువ్వల బాలరాజు అన్నారు. కేసీఆర్ ఇచ్చిన టాస్క్‌ను మాత్రమే తాను పూర్తి చేశానని క్లారిటీ- ఇచ్చారు. బీఆర్‌ఎస్ నాయకత్వం.. ప్రజల్లో బలం లేని రెడీమేడ్ లీడర్స్‌ను నమ్ముకుంటుందని వ్యాఖ్యానించారు. జనరల్ నియోజకవర్గాల్లో దళితులకు సీట్లు ఇచ్చే దమ్ము బీఆర్‌ఎస్‌కు ఉందా అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఏడాదిన్నర కాలంగా బీఆర్‌ఎస్‌లో తనకు ప్రాధాన్యం తగ్గించారని గువ్వల బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. గువ్వల బాలరాజు బీఆర్‌ఎస్ కార్యకర్తతో మాట్లాడినట్లుగా ఓ ఫోన్ కాల్ వైరల్ అవుతోంది. ఈ ఫోన్ కాల్‌లో ఏం మాట్లాడరంటే.. 'బీజేపీతో బీఆర్‌ఎస్ పొత్తు పెట్టుకుంటుందని లేదా విలీనం అవుతుందనే వార్తలు వస్తున్నాయి. అలాంటప్పుడు మన అభ్యర్థిత్వం ఎగిరిపోతుంది. గతంలో బీజేపీతో నేను పోరాటం చేశా. బీఆర్‌ఎస్ కంటే ముందే నా దారి నేను చూసుకుని.. బీజేపీలో కలవడం మంచిదని నిర్ణయం తీసుకున్నా.

---

# చిన్నారులకూ స్మార్ట్ కాటు

స్మార్ట్‌ఫోన్లు రోజురోజుకూ కొత్తపుంతలు తొక్కే కొద్దీ వాటిని వాడే వారి సంఖ్య కూడా పెరుగుతోంది. ఒక్క 2025 సంవత్సరంలోనే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 730 కోట్ల మంది స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు ఉన్నట్లు ఓ అంచనా. అందులో 69 కోట్ల మంది మన భారతదేశంలో ఉన్నారు. అంటే దేశ జనాభాలో దాదాపు సగం మంది స్మార్ట్‌ఫోన్లుఉపయోగిస్తున్నారన్న మాట. అయితే వీరిలో చెప్పుకోదగ్గ శాతం మంది టీనేజర్లు, చిన్నపిల్లలు ఉండడం గమనార్హం. రాంచీ ఎయిమ్స్ నిర్వహించిన తాజా సర్వే ప్రకారం అయిదేళ్లకన్నా తక్కువ వయసు ఉన్న పిల్లలు ఇప్పుడు సగటున ప్రతిరోజూ 2 గంటల పాటు మొబైల్ ఫోన్లలో మునిగి తేలుతున్నారు. ఇదే ఇప్పుడు అందరినీ ఆందోళనలో పడవేస్తోంది. చిన్నపిల్లలు రోజంతా నిత్యం మొబైల్ స్క్రీన్లు చూస్తూ గడిపేయడాన్ని అనుమతించడం వల్ల తీవ్ర దుష్పరిణామాలు ఎదురవుతాయని చిన్న పిల్లల వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.మానసిక ఆరోగ్యం దెబ్బతినడం, ఎదుగుదల సరిగా లేకపోవడం, అన్నిటికీ మించి మొబైల్ ఫోన్లకు బానిసలుగా మారడం వంటి దుష్పరిణామాలు ఎదురవుతాయని వారు హెచ్చరిస్తున్నారు. 21వ శతాబ్దంలో స్మార్ట్‌ఫోన్లు చిన్నపిల్లల జీవితాల్లో తప్పనిసరి భాగమయ్యాయని కొంతమంది వాదించవచ్చు. తల్లిదండ్రులు బిజీ లైఫ్‌ల కారణంగా చిన్నపిల్లలు తమను చికాకు పెట్టకుండా ఉండేందుకు వారికి స్మార్ట్‌ఫోన్లు ఇచ్చి ఒక విధంగా వారిని వాటికి అడిక్ట్ అయేలా చేస్తున్నారని చెప్పవచ్చు. వాస్తవానికి కరోనా మహమ్మారి సైతం చిన్నపిల్లలు స్మార్ట్‌ఫోన్లలో మునిగి తేలేలా చేసిందని చెప్పవచ్చు. అప్పట్లో స్కూళ్లు మూతపడ్డం, ఆన్‌లైన్ తరగతులు జరుగుతూ ఉండడంతో పిల్లలకు స్మార్ట్‌ఫోన్లు తప్పనిసరిగా మారాయి. అయితే అప్పుడు మొదలైన ఈ అలవాటు ఇప్పుడు వారిపట్ల శాపంగా మారుతోంది.కరోనా ముప్పు తొలగిపోయినప్పటికీ అప్పుడు మొదలైన స్మార్ట్‌ఫోన్ వాడకం అనే జబ్బు ఇప్పుడు కూడా మరింత ప్రమాదకరంగా మారింది.ఓ విధంగా తల్లిదండ్రులు సైతం పిల్లలు తమ జోలికి రావడం లేదు కదా అని వారు ఫోన్లలో మునిగిపోతున్నా చూసీచూడనట్లు ఉండిపోతున్నారు. అయితే ఇప్పుడిప్పుడే దీనివల్ల ఎదురవుతున్న ముప్పును వారు గ్రహిస్తున్నారు.కానీ ఈ జాడ్యాన్ని ఎలా పోగొట్టాలో తెలియక ఆందోళన చెందుతున్నారు.

# అసెంబ్లీలో రేవంత్ ప్రభుత్వాన్ని ఆధారాలతో సహా కడిగేస్తాం : హరీష్‌రావు స్ట్రాంగ్ వార్నింగ్

హైదరాబాద్ ఆగస్టు 5: కాళేశ్వరం కమిషన్ నివేదికపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు మంగళవారం తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై పూర్తి ఆధారాలతో హరీష్‌రావు బ్రీఫింగ్ చేశారు. హరీష్‌రావు ప్రెజెంటేషన్ చూసేలా బీఆర్ఎస్ నేతలు జిల్లాల్లో ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక పూర్తిగా ట్రాష్ అని విమర్శించారు. ముఖ్యమంత్రి బాధ్యతను మాత్రమే కేసీఆర్ నిర్వర్తించారని... రాజకీయ జోక్యం ఎలా అవుతోందని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్‌ను హింసించాలనే ధోరణి తప్పా.. సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజా సమస్యలు పట్టడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీ మంత్రి హరీష్‌రావు.దేశంలో చాలా కమిషన్లు న్యాయస్థానాల ముందు నిలబడలేదని చెప్పుకొచ్చారు. గతంలో చంద్రబాబుపై కూడా కమిషన్లు వేశారని.. అవి నిలబడలేదని గుర్తుచేశారు. సర్ ఆర్థర్ కాటన్ మాదిరిగా.. కేసీఆర్ కూడా తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోతారని ఉద్ఘాటించారు. తెలంగాణలో కమీషన్ల ప్రభుత్వం నడుస్తోందని ఆక్షేపించారు. 650పేజీల రిపోర్ట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్



ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతామని హెచ్చరించారు. కాళేశ్వరం నివేదికలో నచ్చిన పేరాలను లీక్ చేశారని... నచ్చని నాయకులను బద్నాం చేస్తున్నారని ధ్వజమెత్తారు మాజీ మంత్రి హరీష్‌రావు.పీసీ ఘోష్ కమిషన్ నివేదిక కేంద్రాన్ని తప్పుపట్టినట్లుందని విమర్శించారు. కాళేశ్వరానికి అనుమతులు ఇచ్చిందే కేంద్ర ప్రభుత్వమని గుర్తుచేశారు. కాళేశ్వరం పూర్తి రిపోర్ట్ బయటకు వచ్చాక కాంగ్రెస్ సంగతి చూస్తామని వార్నింగ్ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే సీఎం రేవంత్‌రెడ్డి హడావుడి చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక కుట్రతో జరిగిన వ్యవహారమని ఆరోపించారు. పోలవరం మూడుసార్లు కూలినా ఎన్డీఎస్ఏ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. మేడిగడ్డకు మాత్రం ఎన్డీఎస్ఏ మూడు సార్లు వచ్చిందని ఫైర్ అయ్యారు. ఇది కాంగ్రెస్, బీజేపీ కుటిల రాజకీయమని మండపడ్డారు. తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ డిజైన్ చేసిన కాంగ్రెస్‌పైనే మెదట చర్యలు తీసుకోవాలని కోరారు మాజీ మంత్రి హరీష్‌రావు.కాళేశ్వానికి కేంద్రం ఇచ్చిన అనుమతులు చూపిస్తే.. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తల ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆధారాలతో సహా కడిగేస్తామని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే.. మైక్ కట్ చేసి పారిపోకూడదని సవాల్ విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయడం కోసం ముఖ్యమంత్రి రివ్యూ చేయకుండా ఎలా ఉంటారని.. కేసీఆర్ కూడా అదే చేశారని చెప్పుకొచ్చారు. ఈ విషయాన్ని కూడా కేసీఆర్ సొంత నిర్ణయంగా రేవంత్ ప్రభుత్వం ఎలా చెబుతోందని నిలదీశారు. సీడబ్ల్యూసీ అనుమతి, కేబినెట్ నిర్ణయంతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని స్పష్టం చేశారు. కేంద్రప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ సంస్థ కూడా మేడిగడ్డ వద్ద ప్రాజెక్ట్ కట్టవచ్చని చెప్పిందని మాజీ మంత్రి హరీష్‌రావు గుర్తుచేశారు.

# తెలంగాణ స్థానిక కోటాపై సుప్రీంకోర్టులో కీలక విచారణ

ఢిల్లీ, ఆగస్టు 5: తెలంగాణ స్థానిక కోటాపై సుప్రీంకోర్టులో (మంగళవారం) కీలక విచారణ కొనసాగుతోంది. స్థానికులు నాలుగేళ్లు వరుసగా తెలంగాణలో చదవకపోయిన స్థానిక కోటా వర్తిస్తుందన్న తెలంగాణ హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ



చేపట్టింది. 10వ, 11వ తరగతులకే బయటకు వెళ్లిన విద్యార్థులకు అన్యాయం చేయరాదని సుప్రీంకోర్టు సీజేఐ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారుదుబాయ్ లాంటిప్రాంతాలకు ఇంటర్ చదువుకోడానికి వెళ్లిన విద్యార్థులకు కోటా వర్తించదంటే ఎలా అని సీజేఐ ప్రశ్నించారు. విద్యార్థి తెలంగాణలో పుట్టి, చదివితే .. 2 సంవత్సరాలు బయట చదివినంత మాత్రాన తెలంగాణ కోటా వర్తించదంటే ఎలా అని నిలదీశారు. ఇతర రాష్ట్రాల విద్యార్థులు ఎటూ స్థానిక కోటా కిందకు రారని స్పష్టం చేశారు. నాలుగు సంవత్సరాల చదువు లేదా నివాసం ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం స్థానికత ఖరారు చేసిందని తెలంగాణ ప్రభుత్వం తరఫున న్యాయవాది సింఘ్వీ న్యాయస్థానానికి వివరించారు. 2024లో తీసుకువచ్చిన నిబంధనను 2028కి వర్తింపజేస్తే సరిపోతుందని సీజేఐ పేర్కొన్నారు. స్థానికత నిబంధనల కారణంగా తెలంగాణ విద్యార్థుల హక్కులకు అన్యాయం జరగకూడదని సీజేఐ బీఆర్ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కేసీఆర్ ఇచ్చిన టాస్క్‌ను పూర్తి చేశా : గువ్వాల బాలరాజు



హైదరాబాద్, ఆగస్టు5 : బీఆర్ఎస్ పార్టీపై అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు షాకింగ్ కామెంట్స్ చేశారు. భవిష్యత్తులో బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు ఉంటుందని ఆరోపించారు. బీఆర్ఎస్‌లో పరిణామాలు చూస్తుంటే పొత్తు పెట్టుకున్నా ఆశ్చర్యం లేదని ఆక్షేపించారు. బీఆర్ఎస్, బీజేపీ వ్యవహారంపై ఎమ్మెల్సీ కవిత లాంటి నేతలు కూడా చెప్పారని గుర్తుచేశారు. బీఆర్ఎస్‌లో తనకు భవిష్యత్తు లేదనే అసంతృప్తితోనే రాజీనామా చేశానని చెప్పుకొచ్చారు. (మంగళవారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో గువ్వల బాలరాజు మాట్లాడారు.ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ నేతలు తనకు టచ్‌లోకి వచ్చిన మాట వాస్తవమని గువ్వల బాలరాజు స్పష్టం చేశారు. అచ్చంపేట నియోజకవర్గం ప్రజల అభిప్రాయం మేరకు ఏ పార్టీలో చేరాలో నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. బీఎల్ సంతోష్‌ను తాను ఎప్పుడూ విమర్శించలేదని చెప్పుకొచ్చారు. అప్పట్లో బీఎల్ సంతోష్ ఎవరో కూడా తనకు తెలియదని అన్నారు గువ్వల బాలరాజు.కేసీఆర్ ఇచ్చిన టాస్క్‌ను మాత్రమే తాను పూర్తి చేశానని క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకత్వం.. ప్రజల్లో బలం లేని రెడీమేడ్ లీడర్స్‌ను నమ్ముకుంటుందని వ్యాఖ్యానిం చారు. గువ్వల బాలరాజు బీఆర్ ఎస్ కార్యకర్తతో జనరల్ నియోజకవర్గాల్లో దళితులకు సీట్లు ఇచ్చే దమ్ము బీఆర్ఎస్‌కు ఉందా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఏడాదిన్నర కాలంగా బీఆర్ఎస్‌లో తనకు ప్రాధాన్యం తగ్గించారని గువ్వల బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. గువ్వల బాలరాజు ఫోన్ కాల్ వైరల్..!గువ్వల బాలరాజు బీఆర్ ఎస్ కార్యకర్తతో మాట్లాడినట్లుగా ఓ ఫోన్ కాల్ వైరల్ అవుతోంది. ఈ ఫోన్ కాల్‌లో ఏం మాట్లాడరంటే.. 'బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటుందని లేదా విలీనం అవుతుందనే వార్తలు వస్తున్నాయి. అలాంటప్పుడు మన అభ్యర్థిత్వం ఎగిరిపోతుంది. గతంలో బీజేపీతో నేను పోరాటం చేశా. బీఆర్ఎస్ కంటే ముందే నా దారి నేను చూసుకుని.. బీజేపీలో కలవడం మంచిదని నిర్ణయం తీసుకున్నా. పార్టీలో నన్ను కాదని నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఇచ్చారు. ఆ విషయం ఎంతో బాధించింది' అని గువ్వల బాలరాజు మాట్లాడుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.

# వివాదాస్పదంగా ఇద్దరు కానిస్టేబుళ్ల వ్యవహారం

నల్లగొండ జిల్లా : తిప్పర్తిలో ఇద్దరు కానిస్టేబుళ్ల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. సరైన పత్రాలు లేని, గంజాయి కేసుల్లో వదిలి వెళ్లిన బైకును వారిద్దరూ అమ్మినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా డబ్బు కోసం బైక్ కొనుగోలు చేసిన వ్యక్తిని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.ఒక వ్యక్తి ఇటీవల పోలీసుల వద్ద నుండి ఒక బైక్‌ను కొనుగోలు చేశాడు. అయితే, అతడు మొత్తం డబ్బు చెల్లించకముందే



కానిస్టేబుళ్లు బైక్‌ను అప్పగించినట్లు తెలుస్తోంది. కానీ, తర్వాత.. ఇవాల్సిన సగం డబ్బు కోసం ఇద్దరు కానిస్టేబుళ్లు తీవ్ర ఒత్తిడి తెచ్చారని బాధితుడు ఆరోపిస్తున్నాడు. పైగా, బైక్‌కు సంబంధించి ఎటువంటి అధికారిక పత్రాలు అందించలేదని అతను పేర్కొన్నాడు.ఈ విషయమై బాధితుడు తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేయగా, అసలు విషయం బయటపడింది. ఫిర్యాదులో, బైక్‌కు సంబంధించి పత్రాలు లేకపోవడమే కాకుండా, ఒత్తిడితో వేదింపులకు గురయ్యానని బాధితుడు తెలిపాడు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి, ఇద్దరు కానిస్టేబుళ్ల తీరుపై అంతర్గత విచారణ ప్రారంభించినట్టు తెలుస్తోంది. అయితే, విచారణ పూర్తయ్యే వరకు, సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి.

# కాళేశ్వరంపై కుట్రలను, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి : బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు

నాగర్ కర్నూల్ : కాళేశ్వరంపై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను, వాస్తవాలను ప్రజల్లో తీసుకు వెళ్లవల్సిన బాధ్యత ప్రతి నాయకులు, కార్యకర్తలపై ఉందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి , జైపాల్ యాదవ్,హర్షవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం పై వీడియో ప్రజెంటేషన్ అనంతరం నాగర్ కర్నూల్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ గోదావరి నదిపై అడ్డగోలుగా ప్రాజెక్టులు కట్టి తెలంగాణకు నీళు రాని పరిస్థితుల్లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ముందు చూపుతో కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టి పూర్తి చేయడం వల్ల తెలంగాణ సస్యశ్యామలం అయిందని అన్నారు. అలాంటి కాళేశ్వరం పై తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలు ఊరుకోరని పేర్కొన్నారు.అబద్ధపు మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను పక్కకు పెట్టి రాజకీయ కక్ష్య సాధింపులే లక్ష్యంగా పనిచేస్తుందని విమర్శించారు. ఏపీలో పోలవరం 3 సార్లు



కూలితే ఒక్కసారి కూడా ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్ లేదని, కాళేశ్వరంలో భాగమైన మేడి గడ్డ బ్యారేజీలో పిల్లర్లు కుంగితే రిపేర్ చేసే వెసులుబాటు ఉన్న దాన్ని వారి రాజకీయ లబ్ధి కోసం స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాద్దాంతం చేస్తుందని రేవంత్ ప్రభుత్వాని దుయ్యబట్టారు.రేవంత్ పాలన అంత ఒక టీవీ సీరియల్ లా నడుస్తోందని, మొన్నటివరకు ఫార్ములా వన్ కేసు , నిన్న ఫోన్ ట్యాపింగ్, నేడు కాళేశ్వరం పై తప్పుడు ప్రచారాలు చేస్తుందని విమర్శించారు. తమ్మిడి హెట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని ఎందుకు మార్చిన విషయాన్ని హరీష్ రావు చక్కగా వివరించారని కొనియడారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రేషన్ కార్డుల పంపిణీ

యాదగిరిగుట్ట, ఆగస్టు 05 : ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన అధికారులకు బదులు కాంగ్రెస్ పార్టీ నేతలే అధికారులుగా మారి పంపిణీ చేయడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు మంగ సత్యనారాయణ తీరును ఆయా గ్రామాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ కార్డులను



ఆయనే ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా అందజేస్తున్నారు. ప్రభుత్వం అందజేసే ఏ పథకమైన ఆ శాఖలకు సంబంధించిన అధికారులే లబ్ధిదారులకు అందజేయాల్సి ఉంటుంది. రేషన్ కార్డుల వ్యవహారంలో మండల తాసీల్దార్ అధికారి నుంచి రేషన్ డీలర్లకు ద్వారా అందజేయాల్సి ఉంటుంది.ఇటీవల కాలంలో ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ కార్డులను పంచాయితీ కార్యదర్శులు పంపిణీ చేయాలని రాష్ట్ర స్థాయి అధికారుల నుంచి మౌఖిక ఆదేశాలు ఉన్నాయి. కానీ పంచాయతీ అధికారులతో సంబంధం లేకుండా ఆయనే స్వయంగా ఇంటింటికి వెళ్లి రేషన్ కార్డు అందజేస్తున్నాడు. స్థానిక సంస్థలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్‌గా మలిచేందుకు రేషన్ కార్డు ప్రచారానికి తీశారన్న చర్చ సర్వత్రా సాగుతున్నది. దీనిపై జిల్లా స్థాయి అధికారులు స్పందించి వెంటనే రేషన్ కార్డు పంపిన ప్రక్రియను అధికారుల చేతుల మీదుగా చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకత్వం డిమాండ్ చేస్తున్నది.కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం : వంటేరు సురేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడుప్రజల డబ్బులతో ప్రభుత్వం చేతుల మీదుగా మంజూరు అవుతున్న పథకాలను కేవలం అధికారులే పంపిణీ చేయాలి. దీంట్లో ఏ పార్టీకి చెందిన నాయకులకు భాగస్వామ్యం ఉండొద్దు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంగ సత్యనారాయణ తీరుపై తీవ్రమైన వ్యతిరేకత నెలకొన్నది. ఈ విషయంపై త్వరలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం.

# మంత్రి పదవి కోసం ఎవరి కాళ్లు పట్టుకోను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి ఇస్తారా ఇవ్వారా.. అది మీ ఇష్టం.. నేను మాత్రం దిగజారి బతకలేనని తెలిపారు. పార్టీలు మారిన వాళ్లకు పదవులు, నాలాంటి సీనియర్లకు అవమానమా అని మండిపడ్డారు. ఎవరి కాళ్లు పట్టుకుని మంత్రి పదవి తెచ్చుకోవాల్సిన అవసరం తనకు లేదని అన్నారు.నల్గొండలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినప్పుడు మంత్రి పదవి ఇస్తానని అన్నారని గుర్తుచేశారు. భువనగిరి ఎంపీ స్థానం గెలిచినప్పుడూ కూడా అదే మాట చెప్పారని అన్నారు. కానీ ఇప్పుడు పార్టీలు మారిన వాళ్లకు, తనకంటే చిన్నవారికి పదవులు ఇచ్చారని తెలిపారు. . మంత్రి పదవి ఇస్తారా ఇవ్వరా.. మీ ఇష్టం అని అన్నారు. ఎవరి కాళ్లు మొక్కి నేను పదవులు



తెచ్చుకోగదల చుకోలేదని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. భువనగిరి ఎంపీ స్థానం గెలిచినప్పుడూదిగజారి బతకడం నాకు తెలియదని అన్నారు. మనసు దిగజార్చుకుని బతకడం ఇక నావల్ల కాదంటూ అసహనం వ్యక్తం చేశారు.తన స్వార్థం కోసం పదవి అడగడం లేదని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయాల్లో పదవులు అడ్డం పెట్టుకుని సంపాదించుకోవాలని లేదని అన్నారు. మునుగోడు ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తానని అన్నారు. రాజగోపాల్ రెడ్డికి మునుగోడు ప్రజలు, వాళ్ల సంక్షేమం కోసం కావాలన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పై కాంగ్రెస్ ధర్నా బూటకం

ధర్మారం : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై ఢిల్లీలో ఈనెల 6న జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ చేపట్టదలచిన ధర్నా అంతా బూటకం.. నాటకమనిబీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాం చందర్ రావు విమర్శించారు. పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో మంగళవారం పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.బీసీలకు



రిజర్వే షన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీకి , రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టాలని సాకు చూపి దానిని బీజేపీ ప్రభుత్వంపై నెట్టాలని కాంగ్రెస్ చూస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ని బీసీలు నమ్మే ప్రసక్తేలేదన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని ఎన్నికల వాగ్దానం చేసిన కాంగ్రెస్ అందులో నుంచి 10 శాతం ముస్లింలకు కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

# మాల్నాడు రెస్టారెంట్ కేసులో మరో ఇద్దరు అరెస్ట్

హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మాల్నాడు రెస్టారెంట్ కేసులో మరో కీలక మలుపు చోటుచేసుకుంది. మల్నాడు రెస్టారెంట్ డ్రగ్ పార్టీ కేసులో ఈగల్ టీం దూకుడు ప్రదర్శిస్తూ.. సంచలన విషయా లను బయటపెడుతుంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా మరో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఈగల్ టీమ్ ఎస్పీ రూపేష్ తెలిపారు. ఈగల్ టీం ఎస్పీ రూపేష్ మంగళవారం మీడియాతో మాట్లాడారు.. సందీప్, లోచన్ అనే డ్రగ్ పెడ్లర్ లను అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించినట్లు చెప్పారు. కేసులో భాగంగా 7 మంది పబ్ ఓనర్లకి నోటీసులు జారీ చేసినట్లు వివరించారు. పబ్‌లో లేట్‌నైట్ పార్టీల మీద ప్రశ్నించినట్లు పేర్కొన్నారు. ఎవరెవరు వీఐపీ లాంజ్‌లను బుక్ చేసుకున్నారు అనే విషయంపై ఆరా తీసినట్లు చెప్పారు.ఇప్పటివరకు కేసులో పదిమందిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ రూపేష్తెలిపారు. మల్నాడు రెస్టారెంట్ కేసులో మొత్తం 25 మంది నిందితులు ఉన్నారని స్పష్టం చేశారు. నింది తుల్లో నలుగురు



నైజీరియన్స్ పరారీలో ఉన్నారని అన్నారు. లోచన్ పూణే నుంచి డ్రగ్స్‌ను తీసుకొని వచ్చి ఇక్కడి వారికి సప్లై చేసినట్లు గుర్తించామని ఎస్పీ రూపేష్ వెల్లడించారు.ఈ కేసులో మల్నాడు రెస్టారెంట్స్ యజమాని సూర్య, అతని మిత్రుడు హర్షలను 'ఈగల్ టీం' అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. రెస్టారెంట్ నిర్వాహకులు నైజీరియా యువతి ద్వారా డ్రగ్స్ దందా నిర్వహిస్తున్నట్లు బయటపడింది. డ్రగ్స్ సప్లై చేసేందుకు మల్నాడ్ కిచెన్ యజమాని సూర్య నైజీరియా యువతులకు వెయ్యి నుంచి రూ.3వేలు కమిషన్ ఇస్తున్నట్లు ఒప్పుకున్నాడు. మల్నాడు కిచెన్ నుంచి సిటీలోని పలు పబ్స్, హెటల్స్ కు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు బయటపడింది.

## తెలంగాణ భవన్ లో ప్రత్యేకంగా నిర్వహించిన పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ప్రత్యక్ష ప్రసారాం





**పటాన్ చేరు** :తెలంగాణ భవన్ లో రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు గారు కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టేందుకు ప్రత్యేకంగా నిర్వహించిన పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ప్రత్యక్ష ప్రసారాన్ని ఈరోజు సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే శ్రీ చింత ప్రభాకర్ గారు, జహీరాబాద్ ఎమ్మెల్యే శ్రీ మాణిక్ రావు గారు, మాజీ ఎమ్మెల్యే శ్రీ క్రాంతి కిరణ్ గారు, శాసన మండలి మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి గారు పాల్గొన్నారు. అదేవిధంగా, పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పటాన్చెరు మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ రెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, సి.జి.ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, జిన్నారం మండల అధ్యక్షులు రాజేష్, బీఆర్ఎస్.వి యూత్ నాయకులు చిన్న, మేరాజ్ ఖాన్, మాణిక్ యాదవ్, తెల్లాపూర్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ దేవేందర్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి,శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ౹ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రాణ నాడిగా నిలిచిందని, దీనిపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఖండించారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలనే లక్ష్యంతో హరీష్ రావు గారి ప్రజెంటేషన్ చక్కటి అవగాహన కలిగించిందని అభిప్రాయపడ్డారు.

## త్వరలో చింతలపూడికి ఆర్టీసీ డిపో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి విజయ రత్నంను కలిసిన చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్



**ఏలూరు జిల్లా** :డిపోకి సరిపడా నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయిస్తామంటున్న శాసనసభ్యులు. ప్రయాణికులకు కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయడమే తన కర్తవ్యం అంటున్న శాసనసభ్యులు. ఈ విషయం తెలుసుకున్న చింతలపూడి చుట్టుపక్కల గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ డిపో గురించి ఇంత కాలంలో ఏ శాసనసభ్యులు పట్టించుకోని విషయాన్ని గౌరవ స్థానిక శాసనసభ్యులు ఆర్టీసీ డిపో పై ప్రత్యేకమైన దృష్టి పెట్టడంతో హర్షం వ్యక్తం చేస్తున్న చింతలపూడి నియోజకవర్గ ప్రయాణికులు.

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో కృష్ణవేణి స్కూల్ విద్యార్థి ప్రతిభ

### తలారి సత్య బ్రూస్లీ కి గోల్డ్ మేడల్..





**గార్లదిన్నె** :విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడి యంలో ప్రారంభమైన తైక్వాండో ఛాంపియన్‌షిప్‌కు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీషా, రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. సబ్ జూనియర్ విభాగంలోని 16 కేజీల కేటగిరీలో అనంతపురం జిల్లా కనుంపల్లి గ్రామానికి చెందిన తలారి సత్య బ్రూస్లీ పామిడి నందుగల కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో మూడవ తరగతి చదువుతున్నాడు. పాఠశాల కరస్పాండెంట్ అనురాధ రెడ్డి చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు కూడా ముఖ్యమని పాఠశాలలో తైక్వాండో కోచింగ్ లు కూడా స్కూల్లో పిల్లలకు ఏర్పాటు చేశారు. ఇంత అద్భుతమైన ప్రదర్శనతో గోల్డ్ మెడల్ సాధించి అందరి ప్రశంసలు పొందాడు .కృష్ణా జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీల్లో దేశం నలుమూలల నుం చి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ విజయంతో తలారి సత్య బ్రూస్లీ పేరు మరో మెట్టు ఎక్కింది జాతీయ స్థాయిలో అనంతపురం ప్రతిభ మెరిసింది తలారి సత్య బ్రూస్లీకి మా అభినందనలు!

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

### సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు అనంతరం ఏవో శ్రీధర్ కు వినతి పత్రాన్ని అందజేసిన పాత్రికేయులు




**రాజంపేట** :జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం తోడ్పాటు ఇవ్వాలని ఏపీయూ డబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు బచ్చేటి భాస్కర్, తాలూకా అధ్యక్షు లు ఇండ్లూరి చిన్న వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏపీయూ డబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జర్నలిస్టుల డిమాండ్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం తక్షణమే అక్రిడేషన్లు రెన్యువల్ చేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన అక్రిడేషన్లు మంజూరు చేయాలన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతున్నప్పటికీ నేటికీ జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్లు మంజూరు చేయలేదన్నారు. అంతేకాకుండా పాత్రికేయుల సంక్షేమానికి పెద్దపీట వెయ్యడంతో పాటు దాడులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగానే సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న అడ్మినిస్ట్రేషన్ అధికారి శ్రీధర్ కు వినతి పత్రాన్ని అందజేసి జర్నలిస్టుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఏవో సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మలిశెట్టి సుబ్బ నరసయ్య, ఎస్ కళాంజలి, సీనియర్ జర్నలిస్టు త్రివిక్రమ్, ఉపాధ్యక్షులు శివయ్య నాయుడు,తేజం రవిచంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, కోశాధికారి సునీల్, కార్యనిర్వహ కార్యదర్శి శ్రీహరి,కార్యనిర్వహకులు ఉదయగిరి కళ్యాణ్,, చామంచి వెంకట సుబ్బయ్య, చౌడవరం నరసింహులు, నాగేంద్ర ప్రసాద్, కొమ్మినేని మధుసూదన్, శివ, అనిల్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# అణ్వాయుధాలు విశ్వ శాంతికే తీవ్ర విఘాతాలు

**(06 ఆగష్టు "హిరోషిమా దినం" సందర్భంగా)**

రెండవ ప్రపంచ యుద్ధం తుది ఘట్టంలో జపాన్‌కు చెందిన పారిశ్రామిక హిరోషిమా నగరంపై 06 ఆగష్టు 1945 ఉదయం వేళల్లో అమెరికా ప్రయోగించిన "లిటిల్ బాయ్" అనబడే అణు బాంబుతో ఒక్క క్షణంలో ఆ నగరం స్మశానాల దిబ్బగా మారి పోయింది. ఈ విస్ఫోటన విధ్వంసంలో దాదాపు 1,40,000 మంది మరణించగా, అనేకులు గాయపడడం లేదా రేడియో ధార్మిక రేడియేషన్ ప్రభావంతో కొన్ని దశాబ్దాల పాటు నరకం అనుభవించారు. ఇదే క్రమంలో 09 ఆగష్టు 1945 రోజున నాగసాకి నగరంపై "ఫ్యాట్ మ్యాన్" అనబడే మరో అణ్వాయుధం విసరడంతో కూడా వేల మంది మరణించడం లేదా గాయపడడం జరిగింది. ఈ రెండు అణ్వాయుధాల ప్రయోగంతో బేషరతుగా జపాన్ ఓటమిని అంగీకరించి 2వ ప్రపంచ యుద్ధం ముగింపు అయ్యింది. ఈ రెండు అణు బాంబుల ధాటికి 2.26 లక్షల వరకు జపనీయులు మరణించగా, 90,000 భవనాలు నేల మట్టం కావడం, అపార ఆస్తి నష్టం నమోదు అయ్యింది. ప్రపంచ మానవాళి చరిత్రలో అత్యంత విచారక సంఘటనలకు గుర్తుగా ప్రతి ఏట 06 ఆగష్టు రోజున "హిరోషిమా దినం" పాటించడం జరుగుతున్నది. విశ్వ మానవాళి పౌర యుద్ధాల చరిత్రలో తొలిసారి అణ్వాయుధాలు ప్రయోగించడం, దాని తీవ్ర ప్రభావం ప్రపంచ ప్రజలకు అవగతం కావడం జరిగింది.

**అణు బాంబు విస్ఫోటనంతో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు:**

"మాన్‌హట్టన్ ప్రాజెక్టు"లో భాగంగా వాడిన 'లిటిల్ బాయ్' అనబడే యురేనియం గన్–టైప్ అణుబాంబును 06 ఆగష్టు 1945న హిరోషిమాపై వేయడంతో 20,000లకు పైగా సైనికులు, 1,26,000లకు పైగా సాధారణ పౌరులు మరణించారు. బాంబు పేలిన పలు మాసాల తర్వాత అనేక జపనీయులు మరణించడం, లేదా రేడియోధార్మిక విస్ఫోటన వికిరణాలు సోకడంతో పాటు కాలిన బొబ్బలతో అసంఖ్యాకులు దీర్ఘకాలిక సమస్యలతో బాధ పడడం లేదా తుది శ్వాస విడవడం జరిగింది. 09 ఆగష్టు 1945న నాగసాకిపై వేసిన 'ఫ్యాట్ మ్యాన్' అనబడే మరో బాంబుతో 80,000 లకు పైగా ప్రజలు మరణించడం, అనేకులు దీర్ఘకాలిక రోగాలతో సతమతం కావడం కొనసాగింది. హిరోషిమా అణు బాంబు విస్ఫోటనంతో 90 శాతం వరకు నగరం తుడిచిపెట్టుకుపోవడం, మాసాల పాటు రేడియేషన్ ప్రభావం లేదా గాయాలతో అనేకులు మరణించడం/రోగాల బారిన పడడం ఒక చీకటి ఘట్టంగా నిలిచి పోయింది.

**అణు బాంబు విస్ఫోటన ప్రభావం:**

అణు బాంబు విస్ఫోటనంతో థైరాయిడ్, రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ లాంటి పలు రకాల ఇతర క్యాన్సర్‌లు సోకడం, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావడం ఓ చీకటి అధ్యాయంగా నిలుస్తున్నది. గర్భిణి స్త్రీలకు, కడుపులో బిడ్డకు ప్రాణాపాయం కూడా జరుగుతుంది. రేడియేషన్ ప్రభావంతో పిల్లలకు అంగవైకల్యం వంటివి జరగడం కడు విచారకరం. బాంబు పడిన ప్రదేశానికి వందల కిమీ దూరం వరకు గాలి ద్వారా వ్యాపించే విషపూరిత పదార్థాలు చేరడం, నీరు కలుషితం కావడం, ఆహారం విషతుల్యా కావడం, జలచరాలు, పంటలు, భూచరాల శరీరంలోకి కలుషిత పదార్థాలు చేరడం జరిగింది. ప్రపంచ మానవాళి వినాశనానికి కారణంగా నిలుస్తున్న అణ్వాయుధాలు, రసాయన ఆయుధాల వినియోగాన్ని విధిగా నిషేధించడం జరగాలి. అణు శక్తి అపారం. అణుశక్తిని మానవాళి సంక్షేమానికి లేదా విధ్వంసానికి సులభంగా వాడవచ్చు. అణు శక్తిని విద్యుత్తుగా వినియోగించుకోవడం ఓ మంచి మార్గం అని, ఇలాంటి అణు శక్తి మార్పు మానవాళికి వరంగా మారుతుందని మరువరాదు. అణు శక్తిని వినాశనానికి వాడడం వల్ల మానవాళి ఉనికి ప్రమాదంలో పడుతుందని, ఇలాంటి విధ్వంసకర అణు శక్తి శాపంగా మారుతుందని తెలుసుకోవాలి. నేటి ఆధునిక ప్రపంచంలో దాదాపు 12,000 అణ్వాయుధాలు ఉన్నాయని, ఇవి మానవాళి మనుగడకు ప్రశ్నార్థకంగా మారవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అణు నిరాయుధీకరణ, రసాయన ఆయుధాల నిషేధం నేడు తక్షణమే జరగాలి. అణ్వాయుధాలు లేని శాంతియుత ప్రపంచమే మానవాళికి శ్రేయస్సు అని తెలుసుకోవాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

## వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పుట్లూరు మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగిపు వద్దు పెంచిన విద్యుత్ అందుబాటు చార్జీలు రద్దు చేయాలని కోరుతూ నిరసన కరెంట్ అధికారులకు రిప్రెటేషన్ ఇవ్వడం జరిగినది



**పుట్లూరు** : పుట్లూరు మండల సిపిఐ, సిపిఎం పార్టీల మండల కార్యదర్శి D, పెద్దయ్య, S, సూరి మాట్లాడుతూ! రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ద్వారాలు తగ్గిస్తామని ఎన్నికల్లో మీరు హామీ ఇచ్చారు. కానీ సంవత్సరంలోనే 15,485 కోట్ల రూపాయలు సర్దుబాటు చార్జీలను అదనంగా మోపారు. ఇప్పుడు మరో 12,700 కోట్లు భారాన్ని వేయడానికి సిద్ధం చేసింది. మొత్తం నువ్వు నాలుగు రకాల సర్దుబాటు చార్జీలు( F, P, P, C,A). వసూలు చేస్తున్నారు. దీనితో బిల్లులు అధికంగా వస్తున్నాయి. స్మార్ట్ మీటర్లు బిగించి అనంతరం షాపులు, చిన్న పరిశ్రమలు రెండు, మూడు రెట్లు, కొందరికి పదిరెట్లు చార్జీలు పెరిగాయి. మరో మరో 842 కోట్ల భారాన్ని మోపడానికి ERC అనుమతి కోరింది. మీటర్లకు అయ్యే ఖర్చు పదివేల- 17 వేల వరకు 93 నెలల పాటు (ప్రతి నెల బిల్లులో కలిపి ) మనపై మావడం మరింత దారుణం. అధిక విద్యుత్ వినియోగించే సమయాలలో అధిక రేట్లు నిర్ణయించి వసూలు చేయడం అన్యాయం. ప్రీ పెయిడ్ మీటర్ల వల్ల అందరిపై అధిక భారం పడుతుంది. కరెంట్ బిల్లు ఆన్లైన్లో పంపడం వల్ల బిల్లులకు జవాబుదారీతనం ఉండదని మనవి చేస్తున్నాం. అందుకే ఆదరణ స్పాట్ మెటల్ విద్యుత్ వినియోగదారులకి నష్టం, సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని కోరుతున్నాం. ఇండ్లకు స్మార్ట్ మెటల్ బిగించడానికి ఆపాలి, పాత మీటర్లను కొనసాగిస్తూ, పాత రీడింగ్ పద్ధతిని అమలు చేయాలి, గృహాలకు స్పాట్ మీటర్లు పెట్టవద్దని, షాపులకు సంస్థలకు పెట్టిన మీటర్లు తొలగించాలని, చార్జీలు పూర్తి రద్దు చేసి బిల్లులు తగ్గించాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. పాల్గొన్నవారు :- మండల సహాయ కార్యదర్శి, రాజు, బాలు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టీ పెద్దయ్య, పెద్దన్న, భూషణం, సురేంద్ర, నడిపి నారాయణ, కే చిన్నారెడ్డి,j పెద్దయ్య, వి కులయప్ప, బాల ఓబులేసు, దేవరాజు, బి, భాస్కర్ రెడ్డి, నారాయణ, తదితరులు

## జర్నలిస్టులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి..చింతలపూడి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టులు





**ఏలూరు జిల్లా** : ఎన్నికల్లో జర్నలిస్ట్ ల సంక్షేమానికి పాటు పడతాం అన్న కూటమి ప్రభుత్వం హామీ లను నెరవేర్చాలని జిల్లా ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె అజాద్ ప్రభుత్వాన్ని కోరారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ ,ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ల పిలుపు మేరకు ఆగస్ట్ ఐదవ తేదీ జర్నలిస్ట్ ల కోర్కెల దినోత్సవం సందర్భం గా మంగళవారం చింతలపూడి లో ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సభ్యులు నిరసన తెలిపారు. జర్నలిస్ట్ ల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె అజాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని,పాత అక్రిడేషన్ ల పొడిగింపు కాకుండా కొత్త వాటిని జర్నలిస్ట్ లందరికీ మంజూరు చేయాలని ,హెల్త్ స్కీమ్ అమలు లో పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని,ప్రమాద బీమా పునరుద్ధరణ, జర్నలిస్టు అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా చింతలపూడి ఇంచార్జి తహసిల్దార్ నజీముల్లా షా కు వినతి పత్రం జర్నలిస్ట్ లు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సతీష్, సీనియర్ పాత్రికేయులు కె ఎస్ ఎస్ వీరయ్య,షేక్ అమీర్ పాషా,పాత్రికేయులు యం.కృపావరం, ఎస్ డి.లతీఫ్,శ్రీనివాసరావు, నాగేంద్ర,సంజయ్, బాలు,సురేష్, పవన్,వెంకట్ ,రాంబాబు ,సుధాకర్, ప్రసాద్ ,సునీల్, జి.సత్య నారాయణ, రాజా,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సింగనమల ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశాల్లో జిల్లా నూతన కమిటీ ఎన్నిక

### ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్, జిల్లా అధ్యక్షునిగా తరిమెల గిరి







**తరిమెల** :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 33వ ప్లీనరీ సమావేశాలు శింగనమల మండల కేంద్రంలో నిర్వహించారు. మొదటిరోజు విద్యారంగ సమస్యలపై చర్చించారు. ఉద్యమ కార్యచరణ సమీక్ష అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఓతూరు పరమేష్ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా జిల్లా అధ్యక్షునిగా తరిమెల గిరిని నూతనంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు జిల్లా ఉపాధ్యక్షులుగా వై టి సి రమేష్, బంగి శివ, వంశి, సహాయ కార్యదర్శిగా రాచేపల్లి సూర్య ప్రకాష్, వెంకీ, భీమేష్, వంశి, శివ, నవీన్, అరుణ్ రషీద్, ను ప్రతినిధులు ఎన్నుకున్నారు. వీరితోపాటు 12 మందిని జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊతూరు పరమేష్, తరిమెల గిరి మాట్లాడుతూ! విద్యారంగ సమస్యల మీద భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఈ ప్లీనరీ సమావేశాల వేదికగా ఉద్యమ కార్యాచరణను ఆమోదం తెలుపుతుందని ఇందులో భాగంగా మొదట కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి విద్యా సమస్యలు బయట ప్రపంచానికి తెలియకుండా నొక్కిపెట్టే జీవోను తక్షణమే రద్దు చేసేంతవరకు ఉద్యమిస్తామన్నారు. అలాగే విద్యా రంగంలో నెలకొన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పూర్తిగా చెల్లించేంతవరకు తమ ఉద్యమాలు ఆపమన్నారు. విద్యార్థి ఉద్యమ విస్తరణలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మరియు జిల్లా కమిటీ సభ్యులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు సాయి, వీరు, విజయ్, నవీన్, ప్రవీణ్, వినీల్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి సిపిఐ రంగయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిరసన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలి సిపిఐ డిమాండ్





**తాడిపత్రి** : తాడిపత్రి పట్టణంలో ఉన్న సబ్ స్టేషన్ దగ్గర ధర్నా ర్యాలీ శ్రీనివాసపురం మెయిన్ రోడ్డు రాస్తారోక ర్యాలీ ప్రదర్శన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి టి రంగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు సిపిఐ తాడిపత్రి మండలం కార్యదర్శి నాగ రంగయ్య అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు ఏపీ చేనేత కార్మిక సంఘం చింతా పురుషోత్తం వారు మాట్లాడుతూ తాడిపత్రివిద్యుత్తు ఏ డికి స్మార్ట్ మీటర్లను ప్రజలకు రైతులకు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వామపక్ష పార్టీల పిలుపులో మేరకుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ప్రజలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ పార్టీ హెచ్చరిం చడమైనది గత వైసీపీ ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తామంటే పగలగొడతామని గొప్పలు చెప్పిన కూటమి నాయకులు ఇప్పుడు అదే స్మార్ట్ మీటర్లను బిగిస్తామనడం ఎంతవరకు సమంజసం. స్మార్ట్ మీటర్లు బిగించడం వలన రైతులు ప్రజలపై అధిక పెనుభారం పడుతుంది రాష్ట్రంలో రైతులు కార్మికులు ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు కావున కూటమి ప్రభుత్వం రైతులు ప్రజల సమస్యల పరిష్కారం పై దృష్టి సారించి వారిని కాపాడాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం నిర్లక్ష్యంగా ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్లు రైతులకు ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా బిగించాలని చూస్తే వాటిని తొలగిస్తామని భారత కమ్యూనిస్టు డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ తాడిపత్రి మండల సహాయ కార్యదర్శి నారాయణరెడ్డి బాల నాయుడు వ్యవసాయ కార్మిక సంఘం మహేష్ ప్రతాపు శ్రీనివాసులు భాష నరసింహులు రామకృష్ణ నారాయణస్వామి

## జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట్రీ సెల్వి సెల్వికి మృత పత్రం అందజేస్తున్న జర్నలిస్ట్ లు.



**ఏలూరు జిల్లా :** పురస్కరిం చుకొని అనేకసార్లు పొడిగిస్తూ వస్తున్న మీడియా అక్రిడిటేషన్ లను ఇక పొడిగించవద్దని,, వెంటనే కొత్త అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిని తెలియజేస్తూ ఏపీయూడబ్ల్యూజే ఏలూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వీ గారికి వినతి పత్రాన్ని అందించడం జరిగింది...

## తల్లిపాలుతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది



**అల్లూరి జిల్లా :** తల్లిపాల ద్వారా బిడ్డకు నిరోధక శక్తి పెరుగుతుంది. ఐటిడిఏ. పిఓ సింహాచలం సబ్ కలెక్టర్ కల్పసరి అన్నారు. రొంపచోడవరంలో తల్లి పాలు వారోత్సవాలను సోమ వారం ఘనంగా నిర్వహించారు. బిడ్డ పుట్టినప్పటికీ నుంచి ఆరు నెలల పాటు బిడ్డకు వీటిని అందించాలన్నారు. ప్రభుత్వం గర్భిణీల తల్లి బిడ్డల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తడికలపూడిలో జలవనరుల కేంద్రం ప్రధానమంత్రి రాష్ట్రీయ శిక్షణ కృషి వికాస్ యోజన రైతులతో శిక్షణ కార్యక్రమం




**ఏలూరు జిల్లా** : రైతుల తో తడికలపూడి గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద రైతులకు జిల్లా జలవనరుల కేంద్రం ప్రధానమంత్రి రాష్ట్రీయ శిక్షణ కృషి వికాస్ యోజన కార్యక్రమం మంగళవారం జరిగింది ఏవో ముత్యాలరావు. గ్రామ పంచాయతీ సెక్రటరీ మరియు ప్రకృతి వ్యవసాయ స్టాఫ్ పాల్గొనడం జరిగినది.

## అల్లూరి: వైద్యాధికారులు అందుబాటులో ఉండాలి



**అల్లూరి జిల్లా :** రంపచోడ వరం డివిజన్లో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వైశాధికారు లు సిబ్బంది రోగులకు అందుబాటు లో ఉండాలని ఐటీడీఏ పీవో సింహాచలం ఆదేశించారు. రంపచోడవరం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. అత్యవసర మందులు ముందుగానే ఆసుపత్రిలో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. రోగులకు సకాలంలో అన్ని వైద్య పరీక్షలు చేసే మందులు అందజేయాలన్నారు. ADMHO డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## రంపచోడవరం : సభ కలెక్టరుగా శుభం నోక్వాల్



**అల్లూరు జిల్లా :** 2023 బ్యాచ్ కి చెందిన శుభం నాక్వెల్ నియమితుల య్యారు. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న ఐఏఎస్ లకు పోస్టింగులు ఇస్తూ సోమవారం సి ఎస్, ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు రొంపచోడవరం సభ కలెక్టరుగా ఉన్న కల్పశ్రీ బదిలీ అయినట్టు ఉత్తర్వులు పేర్కొన్నారు. నూతన సబ్ కలెక్టర్లు ఆగస్టు 11వ తేదీన విధుల్లో చేర నున్నారు.

## ఆకస్మిక తనిఖీ జిల్లా వృత్తి విద్యాధికారి వెంకటరమణ నాయక్

**శింగనమల మండల కేంద్రం జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వృత్తి విద్యాధికారి వెంకటరమణ నాయక్**






**శింగనమల :** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం జిల్లా వృత్తి విద్యాధికారి వెంకటరమణ నాయక్ ఆకస్మిక తనిఖీ చేసి కళాశాలలోని పలు రికార్డులు రిజిస్టర్లను పరిశీలించారు అనంతరం తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు ప్రతి విద్యార్థికి టెక్స్ట్ బుక్కులు నోటు పుస్తకాలు అన్ని అందాయా లేదా అని విచారించారు అదేవిధంగా తరగతులు సక్రమంగా జరుగుతున్నాయా అధ్యాపకులు నిర్ణయిత సమయంలో సిలబస్ పూర్తి చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు అనంతరం కళాశాల అధ్యాపకులతో మాట్లాడుతూ విద్యార్థులకు కరికులం ప్రకారం నిర్ణయిత సమయానికి పాఠ్యాంశాలు పూర్తి చేయడంతో పాటు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ ఆ పేపర్లను దిద్ది వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు, కళాశాల ఉత్తీర్ణత శాతం పెంచడానికి చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు అలాగే మధ్యాహ్న భోజన నిర్వాహకులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యవంతంగా భోజనాన్ని అందజేయాలని నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడరాదని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి కవిత అధ్యాపకులు పాల్గొన్నారు

## స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని రద్దు చేయాలి-సిపిఐ డిమాండ్

**ప్రజలపై బారాలు వేస్తే ఉద్యమాలు తప్పవు-శ్రీనాథ్ చౌదరి**




**గార్లదిన్నె :**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి రాష్ట్ర వ్యాప్త నిరసన పిలుపులో భాగంగా గార్లదిన్నె మండల సబ్ స్టేషన్ నందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమ%శీ% చేపట్టడం జరిగినది ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా .మండల కార్యదర్శి MD .రాముడు గారు ముఖ్య అతిథులుగా AIYF జిల్లా నాయకులు శ్రీనాథ్ చౌదరి పాల్గొని మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రమాదకరమైన స్మార్ట్ మీటర్లను వెంటనే ఆపాలని ప్రజలను నడ్డి విరిచే విద్యుత్ బారాలను తగ్గించాలని శ్రీనాథ్ చౌదరి డిమాండ్ చేశారు. మోడీ ఆదేశాలకు లొంగి గత వైసిపి ప్రభుత్వం అదాని కంపెనీ నుండి సేకిల సంస్థ ద్వారా 7వేల మెగా వాట్లు 25 సంవత్సరాల పాటు సోలార్ విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకున్నారని గత ప్రభుత్వానికి రూ 1750 కోట్లు లంచాలు ఇచ్చి ఆ ఒప్పందం చేసుకున్నారని దానిపై ఆనాడు నేటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ గతంలో హైకోర్టులో కేసు వేశారని కానీ అదే ఒప్పందాన్ని నేడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కొనసాగిస్తుండడం దారుణం అన్నారు ఆనాడు లోకేష్ స్మార్ట్ మీటర్లు బద్దలు కొట్టమని చెప్పారని నేడు ప్రజలు స్మార్ట్ మీటర్లతో మీ ఇంటికి వస్తే బద్దలు కొట్టాలని శ్రీనాథ్ చౌదరి పిలుపునిచ్చారు పెట్టిన మీటర్లను ప్రజలు తొలగించాలని సర్దుబాటు చార్జీల విధానమే రద్దు చేయాలని అదనపు భారాలను తగ్గించాలని శ్రీనాథ్ చౌదరి కోరారు గతంలో చెత్త పన్నుపై ప్రజలందరూ పోరాటం చేయడంతో రద్దయిందని వ్యవసాయ పంప్ సెట్ మీటర్లకు కూడా ఆగాయని ఆయన గుర్తు చేశారు పశ్చిమబెంగాల్ తో సహా అనేక రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్లు ప్రజా ఉద్యమాలతో అడ్డుకున్నారని తెలియజేశారు, స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని రద్దు చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని మరో బషీరాబాద్ విద్యుత్ ఉద్యమ చరిత్రను తిరగరాస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తర్వాత డిమాండ్లతో కూడిన కూడిన వినతి పత్రాన్ని మండల ఏఈ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కణంపల్లి జగన్నాథ, AIYF మండల నాయకులు శర్మాస్ వలి,శంకర్, నల్లప్ప, సుబ్బరాయుడు, నారాయణస్వామి,ఓబన్న, తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం...

**కాంగ్రెస్ ప్రభుత్వంతో తెలంగాణలో మార్పు రాలే.. బతుకులు మారలే.**
**బిజెపి నేతలు నరహరి లక్ష్మారెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర...**







**తిమ్మాపూర్ :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని , గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యమని బిజెపి తిమ్మాపూర్ మండల ఇన్చార్జ్ నరహరి లక్ష్మారెడ్డి , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, జడ్పిటిసి ఎన్నికల కన్వీనర్ బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు.తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి, రేణిగుంట గ్రామంలో హర్ ఘర్ బిజెపి (ఇంటింటికి బిజెపి ) ప్రోగ్రామ్ శక్తి కేంద్ర ఇన్చార్జి గడ్డం అరుణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఇట్టి ప్రోగ్రాంకు ముఖ్య అతిథులుగా హాజరైన నరహరి లక్ష్మారెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర లు ఇంటింటికి పంపిణీ చేసే బిజెపి కరపత్రాన్ని ఆవిష్కరించి కొత్తపల్లి, రేణిగుంట లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం 11 ఏ ళ్లలో గ్రామాల ముఖచిత్రాన్ని మార్చిందన్నారు. గ్రామీణ రహదారులు, మురికి కాలువలు, స్మశాన వాటికలు, వీధి దీపాలు , ఇళ్లకు మంచినీటి సరఫరా,, మరుగుదొడ్ల నిర్మాణం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల జీవనోపాధి మెరుగుపరచడం కోసం మోడీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఉచిత బియ్యాన్ని పంపిణీ చేసి అందరి ఆకలి తీరుస్తుంది బిజెపి యే అన్నారు. అన్నదాతకు అండగా మోడీ ప్రభుత్వం నిలిచిందని, అన్నదాతపై ఎరువుల భారం తీరుస్తూ సబ్సిడీలను అందిస్తుందని, పండించిన ప్రతి గింజనుకుంటూ, గిట్టుబాటు ధర కల్పించిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అలాగే కట్టెల పొయ్యి నుండి మహిళలకు విముక్తి కల్పిస్తూ ఉజ్వల యోజనతో గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేస్తుంది మోడీ ప్రభుత్వమేనన్నారు. ముఖ్యంగా యువత భవిత కోసం బిజెపి బాటలు వేసిందని తెలిపారు. మోడీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ప్రధానంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు పేరుతో తెలంగాణ ప్రజలను దారుణంగా కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. తెలంగాణలో 10 ఏళ్ల బిఆర్ఎస్ అరాచక పాలనకు కొనసాగింపుగా కాంగ్రెస్ పాలన ఉందని ఘాటుగా విమర్శించారు. నెరవేర్చని హామీలు, గ్యారంటీలు, అవినీతి విధానాలు, అసమర్థ పాలన, అస్తవ్యస్త ఆర్థిక విధానాలు, పేదలు , అన్నగారిన వర్గాల పట్ల కాంగ్రెస్ సర్కార్ పాలనలో కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టుముక్కల తిరుపతి రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు గడ్డం అరుణ్, ఓ బి సి మోర్చా అధ్యక్షులు దురిశెట్టి రమేష్, ఉపాధ్యక్షులు తమ్మనవేని రాజుయాదవ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు కొయ్యడ.శ్రీనివాస్, మండల కార్యదర్శి పడాల శ్రీనివాస్ అన్నాడి రమణారెడ్డి బూత్ అధ్యక్షులు సుద్దాల సతీష్, కాల్వ శ్రీనివాస్, జంగా సునీల్ రెడ్డి మరియు కుంభం శ్రీనివాస్,గడ్డం లక్ష్మణ్, పిట్టల మహేష్, తదితరులు పాల్గొన్నారు

## బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా




**ఆదోని :**నిరుపేద రైతులకు కేటాయించిన ల్యాండ్ సీలింగ్, బంజర భూమి, ప్రభుత్వ భూముల సమస్యల పైన రైతులకు అండగా బహుజన సమాజ్ పార్టీ-కర్నూలు జిల్లా కమిటీ బహుజన సమాజ్ పార్టీ తరపున ఆదోని సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు రైతులు పక్షాన ధర్నా నిర్వహించిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ ల్యాండ్ సీలింగ్, బంజర్ భూమి, ప్రభుత్వ భూమి లను సాగు చేసుకునే పేద రైతులకు వెబ్ ల్యాండ్ లో ఆర్ ఓ ఆర్, అడంగల్, వర్జినల్స్ వచ్చే విధంగా వెబ్ ల్యాండ్ ను సరళ`తరం చేయాలి. పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పంటరుణాలు పంట నష్టపరిహారాలను సాగు చేస్తున్న రైతులందరికీ వర్తింపు చేయాలికర్నూలు జిల్లాలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ల్యాండ్ సీలింగ్, బంజర భూములు, ప్రభుత్వ భూములు నిరుపేద రైతులకు వ్యవసాయం చేసుకోవడానికి ప్రభుత్వం కల్పించినటువంటి ఒక గొప్ప అవకాశం,రైతులు వారికి వారే అభివృద్ధి చెందడానికి ఇచ్చినటువంటి ఇలాంటి అవకాశాన్ని ఇప్పుడున్నటువంటి ప్రభుత్వాలు వారి నుండి ఆ భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు ఈ విధానాన్ని బహుజన్ సమాజ్ పార్టీ తరుపున ఖండిస్తున్నాము అని ఆయన పిలుపు నిచ్చారు. కర్నూలు జిల్లా అధ్యక్షులు గుడిపి సామెల్ మాట్లాడుతూ నిరుపేద రైతులు వ్యవసాయం చేసుకుంటూ వారి కుటుంబాల అభివృద్ధి చేసుకోవడానికి ఉపయోగపడే ప్రభుత్వ భూములు వెబ్ ల్యాండ్ లో కనిపించకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతు న్నారు. బ్యాంకు రుణాలు పొందలేకపోతున్నారు. ప్రభుత్వ నుండి వచ్చే పంట నష్టపరిహారం పొందలేకపోతున్నారు కేంద్రం నుండి వచ్చే పీఎం కిసాన్ లాంటి ఎన్నో పథకాలు వారికి అందడం లేదు కాబట్టి తక్షణమే ఆన్లైన్లో వారి భూములు వారికి కనిపించే విధంగా వెబ్ లాండ్ ను సరళతరం చేయాలని బహుజన సమాజ్ పార్టీగా మేము డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో కర్నూలు జిల్లా కలెక్టరేట్ ముట్టడికి కూడా మేము వెనకాడమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోయ రవికుమార్ ,జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి హెచ్ రామ లింగయ్య ,జిల్లా సలహాదారులు కె.శాంతిరాజు, ఎమ్మిగనూరు అసెంబ్లీ ఇంచార్జి అంద్రి బంగారప్ప, ఆదోని అసెంబ్లీ ఇంచార్జి ఫయాజ్ భాష, ఆలూరు అసెంబ్లీ నాయకులు అశోక్, మంత్రా లయం అసెంబ్లీ నాయకులు జి బంగారప్ప మరియు వివిధ గ్రామాల రైతులు బహుజన సమాజ్ పార్టీ అన్ని నిజ వర్గాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## నాగిరెడ్డిగూడెం గ్రామము లో ఎక్సైజ్ నరములు కొరకు దాడులు



**నాగిరెడ్డి గూడెం :** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ,ఏలూరు శ్రీమతి. బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ మరియుఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు శ్రీ. కె.వి.ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ మరియుఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు శ్రీ. ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది కలిసి చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామము లో ఎక్సైజ్ నరములు కొరకు దాడులు నిర్వహించగా , దారవతు తిరుపతమ్మ వద్ద నుండి (4) లీటర్లు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనది.అలాగే టి.నర్సాపురం మండలం కృష్ణాపురం గ్రామం లో జరబల వెంకటేశ్వరావు కు సంబంధించిన (50) లీటర్ల పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి (200) గ్రాముల ఈస్ట్ ను స్వాధీన పరచుకొని అతని పై కేసు నమోదు చేయడమైనది.ఈ రోజు చింతలపూడి మండలం పాత నాగిరెడ్డిగూడెం గ్రామంలో పాత నాటు సారాయి కేసులో నిందితురాలిగా ఉన్న మాలవతు సీత అను మహిళ ను ,చింతలపూడి తహశీల్దార్ మండల ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదబి ఎన్ ఎస్ ఎస్చట్టం ప్రకారం హాజరు పరచగా, మేజిస్ట్రేట్ వారు బైండ్ ఓవర్ చేయడమైనదిఅలాగే ఈ రోజు కామవరపుకోట మండలం కామవరపుకోట గ్రామంలో పాత నాటు సారాయి కేసులలో నిందితురాలు గా ఉన్న కొరపాటి సువార్త అను మహిళ ను కామవరపుకోట తహశీల్దార్ మండల ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట 129 %దీమీూ% చట్టం ప్రకారం హాజరు పరచగా, మేజిస్ట్రేట్ వారు బైండ్ ఓవర్ చేయడమైనది.అలాగే ఈ రోజు టి .నర్సాపురం మండలం మధ్యన్నపువారిగూడెం గ్రామంలో పాత నాటు సారాయి కేసులలో నిందితులు గా ఉన్న గండికోట వేంకటేశ్వర రావు అను వ్యక్తి ను టి .నర్సాపురం తహశీల్దార్ మండల ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వార చట్టం ప్రకారం హాజరు బైండ్ ఓవర్ బాండ్ ఉల్ల%శీ%ఘన కు గాను రూ.5000/- జరిమానా విధించడమైనది.ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ.లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.పి.అశోక్ తెలిపినారు!

## కోసిగి మండలంలో సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలి





**ఆదోని :**కోసిగి మండలంలో విద్యారంగం సమస్యలు అలాగే సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలి అని అనంతరం వాల్మీకి సర్కిల్ దగ్గర DSF ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది...ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి DSF జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ వినోద్ మాట్లాడుతూ.... కోసిగి మండలంలో విద్యారంగ సమస్యల పరిష్కరించాలని అలాగే హాస్టల్లో నెలకొన్న సమస్యలు కూడా పరిష్కరించాలి అదనంగా కోసిగి ప్రాంతంలో అదనంగా హాస్టల్ ఏర్పాటు చేయాలి అలాగే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి.. వెనుకబడినటువంటి ఈ ప్రాంతంలో సీజనల్ హాస్టల్స్ గురుకుల పాఠశాలలు అలాగే కేజీబీవీ పాఠశాలలు ఏర్పాటు చేయాలని డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము... అలాగే విద్యార్థుల హక్కులను హరించే జీవోను తక్షణమే రద్దు చేయాలి. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం కాబట్టి తక్షణమే ఇచ్చినటువంటి సర్కులర్ ను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థులు రవి కిరణ్ అబ్రహం నరసింహులు విష్ణు తేజ్ పాల్గొనడం జరిగింది.

# గంభీర్ కళ్లలో నీళ్లు మ్యాచ్ అనంతరం గంభీర్ ఎంత ఎమోషనల్ అయ్యాడో చూడండి




టీమిండియా టీ-20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్ బాధ్యతలు స్వీకరించాడు. అప్పటికే ఛాంపియన్‌గా నిలిచిన టీమిండియాను గంభీర్ మరింత ఉన్నత స్థితికి తీసుకెళ్తాడని అందరూ భావించారు. అతడు కోరినవన్నీ ఇవ్వడానికి బీసీసీఐ అంగీకరించింది. అయితే ఆ తర్వాత టీమిండియా ఆట తీరు తీవ్ర విమర్శలపాలైంది. ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్ ఓటమిపాలైంది. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురైంది. శ్రీలంకతో వన్డే సిరీస్ కోల్పోయింది.టీమిండియా పేలవ ప్రదర్శన కారణంగా గంభీర్ పలు విమర్శలు ఎదుర్కొన్నాడు. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్ మొదలైంది .కుర్రాళ్లతో కూడిన టీమిండియా.. ఇంగ్లండ్‌లో పెద్దగా సాధించేది ఏమీ ఉండదని అందరూ అనుకున్నారు. అనుకున్నట్టుగానే తొలి టెస్ట్‌లో టీమిండియా పరాజయం పాలైంది. అయితే రెండో టెస్ట్ మ్యాచ్‌లో అనూహ్యంగా పుంజుకుని భారీ విజయం సాధించింది. ఇక, మూడో టెస్ట్‌లో చివరి వరకు పోరాడి 21 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఓటమి తప్పదనుకున్న నాలుగో టెస్ట్‌ను డ్రా చేసుకుంది. ఇక, ఐదో టెస్ట్ కూడా చేజారినట్టే అనుకున్న తరుణంలో థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది.ఓవల్‌లో ఐదో టెస్ట్ మ్యాచ్ విజయం అనంతరం హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చిన్న పిల్లాడిలా సంబరాలు చేసుకున్నాడు. కన్నీళ్లు పెట్టుకున్నాడు. సహచరులను హత్తుకుని ఎమోషనల్ అయ్యాడు. నిజానికి గంభీర్ ఎలాంటి భావోద్వేగాలనూ ప్రదర్శిం చాడు. అయితే ఈ సిరీస్ ఓడిపోతే భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతోందనే వార్తలు వస్తున్న నేపథ్యంలో గంభీర్ ఎమోషనల్ అయ్యాడు. ఆ వీడియో ప్రస్తుతంసోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

# ఆల్ టైమ్ రికార్డ్ ఒక్కరోజే 70 కోట్ల యూపీఐ లావాదేవీలు




డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) సరికొత్త మైలురాయిని చేరుకుంది. చరిత్రలో తొలిసారి ఈ నెల 2న ఒకే రోజులో ఏకంగా 70 కోట్ల లావాదేవీల మైలురాయిని అధిగమించి ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. గత రెండేళ్లలో రోజువారీ లావాదేవీల సంఖ్య రెట్టింపు అయ్యింది. 2023 ఆగస్టులో యూపీఐ రోజుకు దాదాపు 350 మిలియన్ల (35 కోట్ల) లావాదేవీలను నమోదు చేసింది. ఇక గతేడాది ఆగస్టులో దాదాపు 500 మిలియన్ల (50 కోట్ల) లావాదేవీలు జరిగాయి.కాగా, ఈ ఏడాది జూన్ నాటికి దేశంలో రోజువారీ యూపీఐ లావాదేవీల సగటు 61.3 కోట్లు దాటిపోయింది. వాటి విలువ రూ.80 వేల కోట్లు. కేవలం కొన్ని వారాల్లోనే ఈ సంఖ్య 70 కోట్లు దాటడం విశేషం. 2027 నాటికి రోజువారీ యూపీఐ లావాదేవీల సంఖ్య 100 కోట్లకు చేరుకుంటుందని నిపుణుల అంచనా. భవిష్యత్తులో రోజుకు 100 కోట్ల లావాదేవీలను చేరుకోవడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని యూపీఐ నిర్వాహక సంస్థ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) పేర్కొంది. సులభమైన వినియోగ విధానం, వ్యాపారుల నుంచి లభిస్తున్న ఆదరణే ఈ వృద్ధికి కారణమని ఎన్‌పీసీఐ తెలిపింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 49.1 కోట్ల మంది వినియోగదారులు, 6.5 కోట్ల మంది వ్యాపారులు యూపీఐని వాడుతున్నారు.రూ.80 వేల కోట్లకు పెరిగిన విలువ2016లో సాధారణంగా ప్రారంభమైన యూపీఐ చెల్లింపులు రోజువారీ యూపీఐ లావాదేవీలఇప్పుడు తారాస్థాయికి చేరాయి. 2017 జూన్‌లో యూపీఐ లావాదేవీల రోజువారీ సగటు 3.5 లక్షలుగా ఉండగా.. ఈ ఏడాది జూన్ నాటికి అది 1,75 0 రెట్లు పెరిగి 61.3 కోట్లకు చేరింది. ఇదే సమయంలో రోజువారీ యూపీఐ లావాదేవీల విలువ రూ.80 వేల కోట్లు దాటిపోయింది.

# సుయ్ సిరాజ్ ది హీరో సెలబ్రేషన్స్




ఇంగ్లండ్‌తో సిరీస్‌లో ఒక భారత పేసర్ 23 వికెట్లు తీయడం ఇది రెండోసారి. 021/22లో బుమ్రా (23) ఈ రికార్డు సాధించాడు.అద్భుత విజయం. సిరాజ్‌కు ప్రత్యేక అభినందనలు. అతడు, ప్రసిద్ధ్ కలిసి దేశానికి అద్భుతమైన విజయాన్ని అందించారు. జట్టు కోసం ఆడేప్పుడు సిరాజ్ వంద శాతం శ్రమిస్తాడు. అతడిపట్ల చాలా సంతోషంగా ఉంది’%-% విరాట్ కోహ్లీగత నెల 14న లార్డ్స్ వేదికగా భారత్, ఇంగ్లండ్ రెండో టెస్టు ఆఖరి రోజు ఆట ఆడుతున్నాయి. జడేజా అసాధారణ పోరాటంతో జట్టును గెలుపుదిశగా నడిపించాడు. మరో ఎండ్‌లో సిరాజ్ కూడా తనవంతు పాత్రను విజయవంతంగా నిర్వర్తించాడు. కానీ దురదృష్టవశాత్తూ భారత విజయానికి 22 పరుగుల దూరంలో బషీర్ బౌలింగ్‌లో సిరాజ్ బంతిని డిఫెండ్ చేసినా అది కాస్తా వికెట్లను తాకడంతో భారత్ ఓటమి వైపు నిలిచింది. ఆ సమయంలో ఈ హైదరాబాదీ కన్నీటిపర్యంతమయ్యాడు. కట్‌చేస్తే.. సరిగ్గా మూడు వారాల తర్వాత సిరీస్‌ను సమం చేసుకోవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో అదే సిరాజ్ బంతితో అద్భుతమే చేశాడు. ఆఖరి రోజు ఇంగ్లండ్ గెలుపునకు 35 పరుగులు అవసరమవగా ఆ జట్టు ఆశలపై నీళ్లు చల్లుతూ మూడు వికెట్లు (రెండో ఇన్నింగ్స్‌లో మొత్తం 5) పడగొట్టి ఓవల్‌లో భారత్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. లార్డ్స్ ఓటమి బాధను ఓవల్‌లో విజయంతో అధిగమించాడు. బుమ్రా లేకుంటే ప్రత్యర్థులకు చుక్కలే.సుమారు దశాబ్దకాలంగా భారత పేస్ బౌలింగ్‌కు బుమ్రా ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పన్లేదు. స్వదేశీ, విదేశీ పర్యటనల్లో అతడే సెంటర్ ఆఫ్ అట్రాక్షన్. బుమ్రా నీడలో సిరాజ్‌కు రావాల్సిన గుర్తింపు రాలేదనేది సగటు భారత క్రికెట్ అభిమాని ఆవేదన. కానీ బుమ్రా గైర్హాజరీలో సిరాజ్ చెలరేగే తీరు మాత్రం చూసి తీరాల్సిందే. ముఖ్యంగా ‘సేనా’ (సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆసీస్) దేశాల్లో సిరాజ్‌ను అడ్డుకోవడం ప్రత్యర్థి బ్యాటర్లకు శక్తికి మించిన పనే. ఆడేది ఆస్ట్రేలియాకు పట్టున్న మెల్‌బోర్న్, సిడ్నీ, పెర్త్ అయినా సఫారీల కంచుకోట కేప్‌టౌన్ అయినా.. క్రికెట్ పుట్టినిల్లు లార్డ్స్ అయినా సిరాజ్ దూకుడుకు దాసోహమవ్వాల్సిందే. మియా భాయ్ ఇప్పటిదాకా 41 టెస్టులాడగా అందులో బుమ్రాతో కలిసి ఆడినవి 23. ఈ క్రమంలో అతడి సగటు 33.82గా ఉంది. బుమ్రా లేకుంటే 16 టెస్టులాడిన ఈ డీఎస్పీ సగటు 25.59గా నమోదైంది. బుమ్రాతో ఆడిన మ్యాచ్‌లలో 74 వికెట్లు పడగొడ్తే అతడు లేకుండా 16 టెస్టుల్లోనే 49 వికెట్లు తీసి తానెంటో ప్రపంచానికి చాటి చెప్పాడు.

# టెస్లా సెకెండ్ షోరూం ప్రారంభానికి రంగం సిద్ధం




ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లాఅధికారికంగా భారత విపణిలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. గత నెల 15న ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఇప్పుడు రెండో షోరూం ప్రారంభించేందుకు టెస్లా సిద్ధమైంది. దేశ రాజధాని ఢిల్లీ లో తన సెకెండ్ షోరూంను తెరవబోతోంది. ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో గల ఏరోసిటీలో టెస్లా సెకెండ్ షోరూంను ఆగస్టు 11న ఓపెన్ చేయనుంది.ఇందుకోసం వరల్డ్‌మార్క్ కాంప్లెక్స్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ లీజుకు తీసుకున్నట్లు తెలిసింది. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను నెలకు రూ.25 లక్షలు అద్దె చెల్లించేలా కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ డీల్ కుదుర్చుకున్నట్లు తెలిసింది.మోడల్ కార్ల అమ్మకాలు..ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన ‘వై’ మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది టెస్లా.(రియర్-వీల్ డ్రైవ్), లాంగ్-రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్-రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి ‘ఆన్ రోడ్’ ధరల్ని పరిశీలిస్తే వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్-రేంజ్ వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది.ఈ వాహనాలు చైనాలోని టెస్లా షాంఘై గిగాఫ్యాక్టరీ నుంచి దిగుమతయ్యాయి. ఈ వై మోడల్ వేరియంట్ ధరలు అమెరికాలో 44,990 డాలర్లు (భారత కరెన్సీలో రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్ (రూ.31.57 లక్షలు), జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09 లక్షలు)గా ఉన్నాయి. వీటితో పోలిస్తే భారత్‌లోనే ఈ వై మోడల్ ధరలు అధికం కావడం గమనార్హం. దిగుమతి సుంకం, లాజిస్టిక్స్ ఖర్చులే ధర పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.

# భుజం పట్టీతోనే బరిలోకి



ఐదో టెస్టు తొలిరోజే బౌండరీ లైన్ దగ్గర గాయపడిన ఇంగ్లండ్ పేసర్ క్రిస్ వోక్స్ ఆఖరి రోజు భుజానికి పట్టీతోనే బరిలోకి దిగాడు. తొమ్మిదో వికెట్ పడిన వేళ ఆ జట్టు విజయానికి 17 రన్స్ అవసరమయ్యాయి. దీంతో వోక్స్‌ను ఆడించారు. గాయమైన ఎడమచేతిని స్వెట్టర్‌లో దాచుకుని మరో చేత్తో బ్యాట్ పట్టుకున్న అతడిని ప్రేక్షకులు చప్పట్లతో స్వాగతించారు. గతంలో కూడా కొందరు క్రికెటర్లు ఇలా బరిలోకి దిగారు. 2009లో సౌతాఫ్రికా కెప్టెన్ గ్రేమ్ స్మిత్ ఎడమ చేతికి పట్టీతోనే ఆడి 17 బంతులను ఎదుర్కొన్నాడు. విండీస్ గ్రేట్ మాల్కం మార్షల్ 1984లో ఎడమచేతి బొటనవేలు ఫ్రాక్చర్ అయినా.. కుడి చేత్తోనే బ్యాటింగ్ చేశాడు.

# ట్రంప్ బెదిరింపులు మళ్లీ నష్టాల బాట పట్టిన స్టాక్ మార్కెట్లు




సోమవారం లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు మంగళవారం మళ్లీ నష్టాల బాట పట్టాయి. భారత్‌పై మరింతగా సుంకాలను పెంచుతానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో మదుపర్లు అమ్మకాలకు దిగారు. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ ట్రంప్ బెదిరింపుల నేపథ్యంలో సూచీలు నష్టాల్లో కదలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల బాటలో ఉన్నాయి సోమవారం ముగింపు (81, 018)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం స్వల్ప నష్టాలతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింతగా నష్టాల్లోకి జారుకుంది. ప్రస్తుతం ఉదయం 10:40 గంటల సమయంలో సెన్సెక్స్ 410 పాయింట్ల నష్టంతో 80, 608 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 115 పాయింట్ల నష్టంతో 24, 607 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో నవుమా హెల్త్, కేన్స్ టెక్నాలజీస్, మాజగాన్ డాక్, ఏపీఎల్ అపోలో, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. హిందుస్థాన్ పెట్రో, మనప్పురం ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్, ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్, పీబీ ఫిన్‌టెక్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 280 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 205 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 87.82గా ఉంది

# నా రికార్డు కంటే గిల్ ఇంగ్లండ్ ప్రదర్శన అత్యుత్తమం గిల్‌కు గవాస్కర్ బహుమతి




టీమిండియా కెప్టెన్ అయిన తొలి సిరీస్‌లోనే శుభ్‌మన్ గిల్ అదరగొట్టాడు. బ్యాట్‌తో అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. తాజా ఇంగ్లండ్ సిరీస్‌లో పది ఇన్నింగ్స్‌ల్లో 754 పరుగులు చేశాడు . మరో 21 పరుగులు చేసి ఉంటే సునీల్ గవాస్కర్ (771) రికార్డును బద్దలుగొట్టేవాడు. ఆ రికార్డును గిల్ త్రుటిలో మిస్ అయ్యాడు. అయితే గిల్ ఆ రికార్డును బద్దలుకొట్టలేకపోయినప్పటికీ అప్పటి తన పెర్ఫార్మెన్స్‌తో పోల్చుకుంటే తాజా గిల్ ప్రదర్శనే అత్యుత్తమని గవాస్కర్ కొనియాడాడు.’ఒక సిరీస్‌లో 754 పరుగులు చేయడం అంటే సాధారణ విషయం కాదు. నా రికార్డును బద్దలుకొట్టలేకపోయి ఉండొచ్చు. కానీ, కెప్టెన్‌గా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటూ గిల్ చేసిన ఈ ప్రద ర్శన నా రికార్డు కంటే అత్యుత్త మం. కెప్టెన్‌గా తొలి సిరీస్‌లో నేను ఈ స్థాయిలో ఆడలేదు. ఆ రికార్డు నెలకొల్పినపుడు నేను చిన్న పిల్లాడిని. నా మీద ఎలాంటి ఒత్తిడీ లేదు. నేను ఫెయిల్ అయినా నన్నెవరూ ప్రశ్ని ంచలేరు. కానీ, ఇప్పుడు గిల్ పరిస్థి తి వేరు. ఎలా చూసుకున్నా నా రికార్డు కంటే గిల్ తాజా ప్రదర్శన చాలా గొప్పది’ అని గవాస్కర్ పేర్కొన్నాడు.

# మళ్లీ పెరిగిన బంగారం ధర.



బంగారం ధర మళ్లీ లక్ష రూపాయలను దాటేసి ఆల్‌టైమ్ గరిష్టానికి చేరువ అవుతోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడం బంగారం ధరల పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (ఆగస్టు 5న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 1, 01, 410కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 92, 960కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే బంగారం ధర స్వల్పంగా పెరిగింది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 01, 560కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 93, 110కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 01, 410కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 92, 960కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే స్థిరంగా ఉన్నాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

## శ్రీదేవిని ప్రాణంగా ప్రేమించిన రజనీకాంత్ ప్రపోజ్ చేయాలని అనుకున్న సమయంలో



సౌత్‌లో తిరుగులేని స్టార్‌డం సంపాదించిన రజనీకాంత్ , నార్త్ ఇండియాలోను తన సత్తా చాటిన శ్రీదేవి కలిసి వెండితెరపై చరిత్ర సృష్టించారు. వీరిద్దరూ కలిసి నటించిన సిని మాలు ఎన్నో ఉన్నా, వీరి అనుబంధం గురించి వినిపించే కథలు ఇంకా ప్రేక్షకులను ఆకట్టు కుంటూనే ఉన్నాయి. శ్రీదేవి బోనీ కపూర్‌ను పెళ్లి చేసుకోవడానికి ముందు మిథున్ చక్రవర్తితో ప్రేమలో ఉందన్న విషయం తెలిసిందే. అయితే, కొంతమందికి తెలియని అంశం ఏమి టంటే%ొ% శ్రీదేవి మొదటగా రజినీకాంత్‌కి చాలా దగ్గరగా ఉండేదట. ఈ విషయాన్ని లెజెండరీ దర్శకుడు కె. బాలచందర్ ఓ పాత ఇంటర్వ్యూలో వెల్లడించారు.శ్రీదేవి హీరో యిన్‌గా నటించిన 'మూంద్రు ముడిచు' చిత్ర ంతో తమిళ్‌లో రజినీకాంత్‌కు హీరో పాత్రలు రావడం మొదలైంది. ఆ తర్వాత వీరిద్దరూ కలిసి 22 సినిమాల్లో నటించారు. తమిళ్, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో ఈ ఇద్దరు కలిసి పని చేశారు. అయితే 16 చిత్రాల్లో శ్రీదేవి నేరుగా రజినీ సరసన హీరోయిన్‌గా నటించి ంది. తెలుగులో విజయ నిర్మల దర్శకత్వం వహించిన 'రామ్ రాబర్ట్ రహీం' చిత్రంలో కూడా ఇద్దరూ నటించారు. చివరిసారిగా బాలీ వుడ్‌లో వచ్చిన 'ఫరిష్టే' అనే సినిమాలో కలిసి కనిపించారు.కోలీవుడ్‌లో చక్కర్లు కొడుతున్న కథనాల ప్రకారం, శ్రీదేవిని రజినీకాంత్ ఎంతో ఇష్టపడేవాడట. ఒకసారి శ్రీదేవి గృహ ప్రవేశం సందర్భంగా, తన మనసులోని భావాలను చెప్పాలనుకున్నాడట రజినీకాంత్. శ్రీదేవికీ రజినీ అంటే ప్రత్యేక అభిమానం ఉండేదని అం టారు. అయితే రజినీకాంత్ ఇంట్లో అడు గుపెట్టిన క్షణానికే కరెంట్ పోవడం , ఇల్లంతా చీకటి కావడం చెడు శకునంగా భావించిన రజనీ, తన మనసులో మాటను బయట పెట్టకుండా అక్కడి నుండి నిశ్శబ్దంగా వెళ్లిపో యాడట. రజినీకాంత్‌కి శకునాల పట్ల విశ్వా సం నేరుగా రజినీ సరసన హీరోయిన్‌గా నటించి ఎక్కువగా ఉండేదట. అదే సమయంలో దైవ భక్తి కూడా చాలా ఎక్కువే. అయితే తను ఇంట్లోకి అడుగుపెట్టిన వెంటనే కరెంట్ పోవడంతోరజినీ, తన మనసులో మాటను బయట చెడు శకునంగా భావించి తన మనసులోని భావాలను బయటపెట్టకుండానే వెనక్కు తగ్గాడన్న మాట.ఇంకో కథనం ప్రకాం ం, శ్రీదేవి తల్లి కూడా రజనీ-శ్రీదేవి అనుబ ఆధాన్ని గమనించి, పెళ్లి విషయాన్ని ఆలో చించారట. గృహ ప్రవేశం రోజున రజినీని పిలిపించి, తమ అభిప్రాయాన్ని చెప్పాలని అను కున్నారు. కానీ అదే సమయంలో కరెంట్ పోవ డం, ఇల్లంతా చీకటి కావడం ఆమెకు నచ్చలేదట. సెంటిమెంట్లపై గాఢమైన నమ్మకం ఉన్న శ్రీదేవి తల్లి , దీన్ని అపశకునంగా భావించి, పెళ్లి ఆలోచనను మానేసినట్టు చెబు తారు. వాస్తవానికి, ఈ విషయం రజినీకాంత్ కానీ, శ్రీదేవి కానీ ఎప్పటికీ బహిరంగంగా వెల్ల డించలేదు. కానీ బాలచందర్ వంటి ప్రముఖ దర్శ కుడు ఈ విషయాన్ని రివీల్ చేయగా, చలనచిత్ర వర్గాల్లో కొందరు పలు సంద ర్భాలలో దీని గురించి ముచ్చటించుకున్నారు.

## వినోదాలు పంచే సౌదామిని




నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న చిత్రం 'గుర్రం పాపిరెడ్డి'. మురళీమనోహర్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం టీజర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటులు బ్రహ్మానందం, యోగిబాబుతో పాటు చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సినిమాలో తాను జడ్జి పాత్రలో నటించానని బ్రహ్మానందం తెలిపారు. డార్క్ కామెడీ కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించామని ఆద్యంతం హాస్యప్రధానంగా అలరించే చిత్రమిదని దర్శకుడు మురళీమనోహర్ పేర్కొన్నారు.ఈ సినిమా ద్వారా నేరుగా తెలుగు ప్రేక్షకుల ముందుకురావడం ఆనందగా ఉందని, బ్రహ్మానందం గారితో కలిసి నటించడం గొప్ప అనుభూతినిచ్చిందని యోగిబాబు అన్నారు. ఈ చిత్రంలో తాను సౌదామిని అనే పాత్రలో నటించానని, బ్రహ్మానందం, యోగిబాబు వంటి కామెడీ సూపర్‌స్టార్స్‌తో కలిసి నటించడం ఆనందంగా ఉందని కథానాయిక ఫరియా అబ్దుల్లా తెలిపింది. ఈ చిత్రానికి సంగీతం: కృష్ణసౌరభ్, నిర్మాతలు: వెను సద్ది, అమర్ బురా, జయకాంత్.

## ఆ స్టార్ హీరోతో మృణాల్ ప్రేమాయణం



మృణాల్ ఠాకూర్.. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చిన ఈ వయ్యారి భామ తక్కువ సినిమాలతోనే ప్రేక్షకులను కట్టిపడేసింది. తొలి చిత్రం సీతారామం సినిమాతో మృణాల్ ఒక్కసారిగా స్టార్ గా మారిపోయింది. ఈ సినిమాలో సీతామహాలక్ష్మీ పాత్రలో అద్భుతంగా నటించి మెప్పించింది. సీతారామం సినిమా మంచి విజయం అందుకున్న తర్వాత మృణాల్ కు క్రేజీ ఆఫర్స్ క్యూ కట్టాయి. సీతారామం సినిమా తర్వాత నానితో కలిసి హాయ్ నాన్న అంటూ మరో క్లాసిక్ హిట్ అందుకుంది. హాయ్ నాన్న సినిమా కూడా మంచి విజయం సాధించడంతో ఈ అమ్మడు టాలీవుడ్ లక్కీ హీరోయిన్ గా మారిపోయింది. కానీ ఆతర్వాత విజయ్ దేవరకొండతో కలిస్ చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజాస్టర్ గా నిలిచింది.దాంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ తగ్గాయి. చివరిగా కల్కి సినిమాలో చిన్న పాత్రలో మెరిసింది. ఇక ఇప్పుడు అడవి శేష్ తో కలిసి డెకాయిట్ అనే సినిమా చేస్తుంది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఇదిలా ఉంటే మృణాల్ ఓ స్టార్ హీరోతో ప్రేమలో పడిందని ఇప్పుడు రూమర్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఆ స్టార్ హీరో ఎవరో కాదు తమిళ్ స్టార్ హీరో ధనుష్. ఈ స్టార్ హీరో వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు.రూ. 75కోట్లు బడ్జెట్.. థియేటర్స్‌లో డబుల్ డిజాస్టర్.. కానీఅప్పట్లో టిక్ టాక్‌ను షేక్ చేసింది.. ఎక్కడ చూసినా ఈమెఇండస్ట్రీని ఊపేయడానికి రెడీ అవుతున్న మరో క్రేజీ హీరోయిన్ తెలుగు హీరోలతో సినిమా చేస్తా : లోకేష్ కనగరాజ్‌తాజాగా మృణాల్ బర్త్ డే పార్టీలో ధనుష్ కనిపించాడు. ధనుష్ మృణాల్ బర్త్ డే పార్టీలో కనిపించడంతో అందరూ షాక్ అయ్యారు. ఈ ఇద్దరి మధ్య సంథింగ్ సంథింగ్ అంటూ ఎఅయితే కొంతమంది మాత్రం త్వరలో ఈ ఇద్దరూ కలిసి నటించనున్నారని అంటున్నారు. ధనుష్ రాబోయే సినిమాలో మృణాల్ నటిస్తుంది కాబోలు అందుకే ఆమె బర్త్ డే పార్టీకి ధనుష్ వచ్చాడు అని అంటున్నారు. మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది.

## ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రొడ్యూసర్స్




30శాతం వేతనాలు పెంచాలని పట్టుబడుతోం ది ఫెడరేషన్. అయితే, తెగేదాకా లాగితే ఏమవుతుందో ప్రాక్టికల్‌గా చూపిస్తామంటున్నారు ప్రొడ్యూసర్స్. సాఫ్ట్‌వేర్ శాలరీలిస్తున్నా ఈ గొంతెమ్మ కోరికలేంటంటూ.. మ్యాటర్‌ని సీరియస్‌గా అర్హులైన వారు తీసుకున్నారు. ఎవరితో ఎలా పనిచే యించుకో'వాలో తమకు బాగా తెలుసని చెప్ప డమే కాదు చేతల్లో చూపిస్తున్నారు. తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ ఓ అడుగు ముందుకు వేసి అనుభవం, ప్రతిభ కలిగిన వారికి మంచి అవకాశాలు కల్పిసామంటూ.. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆహ్వా నిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. సినిమా టోగ్రాఫీ, ఎడిటింగ్, మేకప్, అర్ట్, పొడక్షన్ సహా అనేక విభాగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది. రేపోమాపో తమ డిమాండ్లకు నిర్మాతలు అంగీకరించి తమ దారికి రాక తప్పదని ఊహించని షాక్‌లాంటిది. మిగతా రాష్ట్రాల సిన్మా ఇండస్ట్రీలకంటే టాలీవు డ్‌లో వేతనాలిస్తున్నామని కార్మికశాఖ దృష్టికి తీసుకెళ్లారు టాలీవుడ్ ప్రొడ్యూసర్స్. అయితే మూడేళ్లకోసారి 30శాతం వేతనాలు పెంచు తామన్న హామీని నిలబెట్టుకోవాల్సిందేనంటోంది తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఫెడరేషన్. 30శాతం వేతనాల పెంపు తమకు భారమంటున్నారు నిర్మాతలు. కానీ 2022లో దిల్‌రాజు సమక్షం లోనే ఈ ఒప్పందం కుదిరిందంటున్నారు సినీ కార్మికులు. జూన్‌లోనే గడువు ముగిసిందని, నాలుగుసార్లు లేఖలు రాసినా ఎలాంటి స్పందనా లేదన్నారు. ముసలి భర్త.. మధ్యలో మరో వ్యక్తి తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ షూటింగ్స్ బంద్‌కి పిలుపునివ్వటంతో సెట్స్‌పై ఉన్న మూవీ షూటింగ్స్ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. షూట్ ఆగిపోవడంతో ఖర్చు లు మరింత పెరుగుతాయి. సంబంధిత నటుల కాల్షీట్లు వృధా అవుతా యి, సినిమా సామాగ్రితో పాటు తదితర పనులకు అద్దెలు కూడా అదనపు భారంగా మారుతాయి.

## రవితేజ థియేటర్‌లో సినిమా చూసి ఎగ్జైట్ అవుతున్న ప్రేక్షకులు





తెలంగాణలో మల్టీప్లెక్స్ విస్తరణలో ఏషియన్ సినిమాస్ పేరు ఎక్కువగా వినిపిస్తోంది. పీవీఆర్, ఐనాక్స్ వంటి జాతీయ స్థాయి బ్రాండ్స్‌కు పోటీగా ఏషియన్ సంస్థ వరుసగా భారీ మల్టీపెక్స్‌లను నిర్మిస్తూ ముందుకు సాగుతోంది. మహేష్ బాబుతో కలిసి నిర్మించిన ఏఎంబీ సినిమాస్, అల్లు అర్జున్‌తో ఏఏఏ మల్టీప్లెక్స్, విజయ్ దేవరకొండతో మహబూబ్ నగర్‌లో ఏవీడీ మల్టీప్లెక్స్‌లు నిర్మించిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మాస్ మహారాజా రవితేజతో కలిసి రూపొందించిన 'ఏఆర్‌టీ సినిమాస్' ఇటీవలే ప్రేక్షకులకు అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్-విజయవాడ హైవే మార్గంలోని వనస్థలిపురంలో నిర్మించిన ఓ మాల్‌లో ఈ మల్టీప్లెక్స్ ప్రారంభమైంది.హైదరాబాద్ ఈస్ట్ సైడ్‌లో ఇది తొలి మల్టీప్లెక్స్ కావడం గమనార్హం. ఈ ప్రాంతంలో మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉండటంతో ఇంతవరకూ పెద్ద స్క్రీన్ మల్టీప్లెక్స్‌లు నిర్మించలేదు. అయితే ఈ కొరతను ఏషియన్ రవితేజ కాంబో తీర్చింది. 'ఏఆర్‌టీ సినిమాస్'లోని ప్రధాన ఆకర్షణ 'ఎపిక్ స్క్రీన్'. క్యూబ్ సంస్థ అభివృద్ధి చేసిన ఈ టెక్నాలజీ, ఐమాక్స్ స్థాయి అనుభూతిని అందిస్తుందని సినీప్రేమికులు చెబుతున్నారు. ఇది తెలంగాణలో తొలి ఎపిక్ స్క్రీన్ కావడం విశేషం. భారీ విజువల్స్, అత్యాధునిక సౌండ్ సిస్టమ్, గ్రాండ్ థియేట్రికల్ అనుభూతి వంటివి ఈ థియేటర్లో సినిమా చూసిన ప్రతి ఒక్కకిరికి కలుగుతుందట. కొందరు నెటిజన్స్ అయితే సోషల్ మీడియాలో తమ ఎక్సైట్‌మెంట్‌ను పంచుకుంటున్నారు. 'ఇది కొత్త స్థాయి సినిమా అనుభవం' అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు సినీ కార్మికుల నిరసనపై ప్రసన్న కుమార్



తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో వర్కర్స్ ఫెడరేషన్‌కు చెందిన 24 కార్మిక సంఘాలు వేతనాల పెంపు కోసం సినిమా షూటింగ్‌లను నిలిపివేయాలంటూ బంద్‌కు పిలుపునిచ్చి.. నిరసన బాట పట్టాయని తెలిసిందే. ఈ మేరకు కార్మికులు హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో కమిషనర్ ఆఫీసుకు వెళ్లారు.కాగా సినీ కార్మికుల నిరసనపై ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. సినీ కార్మికులు 30 శాతం వేతనాలు పెంచాలని చెబుతున్నారు. కారు డ్రైవర్లకే నెలకు రూ.లక్షా 50 వేలు ఇస్తున్నాం. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇస్తున్నాం. పేద సినీ కార్మికులకు ఎప్పుడూ అండగా ఉంటాం. చిన్న నిర్మాతలు నలిగిపోతున్నారు. హీరోను చూసే ప్రేక్షకుడు సినిమాకు వస్తారని అన్నారు.ఫిల్మ్ చాంబర్‌తోనే మా అసోసియేషన్ ఉంటుంది. ఛాంబర్ ప్రతినిధులతో మంచు విష్ణు చర్చలు జరిపారు. ఐటీ ఉద్యోగుల కంటే ఎక్కువగా కార్మికుల జీతాలున్నాయి. ఫెడరేషన్‌వి ఏకపక్ష నిర్ణయాలని. కార్మికులు మాతో కలిసివస్తారని ఆశిస్తున్నామని ప్రసన్న కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.లేబర్ కమిషనర్ కిందకి వచ్చే 13 క్రాఫ్ట్లలోనూ 30 శాతం వేతనాల పెంపు చేయాలని ఫెడరేషన్ కోరుతోంది. ఈ నేపథ్యంలో అదనపు కమిషనర్ గంగాధర్ ఇప్పటికే నిర్మాతలతో ఒకసారి మాట్లాడారు. ఎంత మేరకు పెంచుతారనే దానిపై స్పష్టత రాలేదు. లేబర్ కమిషనర్ మరోసారి నిర్మాతలతో చర్చలు జరిపే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

## సనాతన ధర్మం సంకెళ్లను తెంచుకోవడానికి ఉన్న ఏకైక ఆయుధం విద్య : కమల్ హాసన్



సనాతన ధర్మంపై సంచలన వ్యాఖ్యలు చేశాడు నటుడు, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్. సనాతన ధర్మం సంకెళ్లను తెంచుకోవడానికి ఉన్న ఏకైక ఆయుధం చదువు మాత్రమేనని తెలిపాడు. నటుడు సూర్య స్థాపించిన అగరం ఫౌండేషన్ ఇటీవలే 15 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ ఫౌండేషన్ వలన ఇప్పటివరకు 5000 మందికి పైగా విద్యార్థులు తమ విద్యను పూర్తి చేసుకోగా.. 2000 మందికి పైగా విద్యార్థులు ప్రస్తుతం చదువుకుంటున్నారు. అయితే ఈ సంస్థ 15వ వార్షికోత్సవాన్ని చెన్నైలో జరుపగా.. ఈ వేడుకకి ముఖ్య అతిథిగా కమల్ హాసన్ వచ్చి మాట్లాడాడు. విద్యార్థులను ఉద్దేశించి కమల్ హాసన్ మాట్లాడుతూ.. మీరు ఏ ఆయుధాన్ని చేతిలోకి తీసుకోవద్దు. విద్యను మాత్రమే ఆయుధంగా చేసుకోండి. అది లేకుండా మనం ఎప్పటికీ గెలవలేం. మూరు?లను ఓడించడానికి ప్రయత్నించినప్పుడు జ్ఞానం మాత్రమే గెలుస్తుందని కమల్ చెప్పుకొచ్చాడు. వేడుకకి ముఖ్య అతిథిగా అలాగే సనాతన ధర్మం సంకెళ్లను తెంచుకోవడానికి ఉన్న ఏకైక ఆయుధం చదువు మాత్రమేనని తెలిపాడు. ఈ సందర్భంగా నీట్ పరీక్షపై కూడా కమల్ తీవ్ర విమర్శలు చేశాడు. నీట్ పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని, అందుకే తాము దానిని వ్యతిరేకిస్తున్నామని తెలిపారువేడుకకి ముఖ్య అతిథిగా వేడుకకి ముఖ్య అతిథిగాకమల్ హాసన్ చేసిన ఈ వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. గత ంలో తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ కూడా సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపిన విషయం తెలిసిందే. ఇప్పుడు కమల్ హాసన్ వ్యాఖ్యలు కూడా అదే తరహాలో రాజకీయంగా చర్చకు దారితీశాయి.

## ఎస్క్వైర్ ఇండియా మ్యాగజైన్ కవర్‌పై మెరిసిన ఎన్టీఆర్

తన నటనతో స్టార్ నటుడిగా గుర్తింపు తెచ్చుకుని ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న టాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ అరుదైన ఘనతను అందుకున్నాడు. ఇండియాకు చెందిన ఎస్క్వైర్ మ్యాగజైన్ కవర్‌పై ఎన్టీఆర్‌ను ప్రచురిం చారు నిర్వహాకులు. 'ఫ్రమ్ టీన్ ప్రాడిజీ టు పాన్-ఇండియా పవర్‌హౌస్' (టీనేజ్ సంచలనం నుంచి పాన్-ఇండియా శక్తిగా) మారిన స్టార్ నటుడంటూ రాసుకోచ్చింది. మెరున్ కలర్ షేర్వానీ ధరించిన ఎన్టీఆర్ కూర్చీలో కుర్చుని స్టైలిష్‌గా కనిపిస్తున్నాడు. ఇక ఈ ఫొటో షూట్ దుబాయ్‌లో జరిగినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది.అతడిలో చరిష్మా ఉంది. చాలా చురుకైన వ్యక్తి. ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో ఉన్న స్టార్ నటులలో అతడు కూడా ఒకరు. గొప్ప కుటుంబంలో పుట్టినప్పటికీ.. ఆ వారసత్వానికి కట్టుబడి ఉండాలని ఆయన ఎప్పుడూ కోరుకోలేదు. అతడే ఎన్టీఆర్. అతడి సినీ ప్రయాణాన్ని మా ఆగష్టు సంచికలో మేము సెలబ్రేట్ చేయబోతున్నాం. ఇది అతడి తొలి మ్యాగజైన్ కవర్ కూడా అంటూ ఎస్క్వైర్ రాసుకోచ్చింది.సినిమాల విషయానికి వస్తే.. ఎన్టీఆర్ ప్రస్తుతం వార్ 2 సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు. ఈ చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.





Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com